

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

31-8-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 213 పేజీలు: 12 వెల: 6.50


బిజెపిలో చేరిన మాజీ సిఎం చంపయ్ సోరెన్

5లో

మహిళాభద్రత చట్టాలు కఠినంగా అమలు: రాజ్‌నాథ్

# ప్రతి ఒక్కరు రెండు మొక్కలు

యేటా నాటితేనే ప్రకృతిసమతౌల్యం

డ్రోన్ల ద్వారా విత్తనాలు చల్లుతాం

రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటడమే లక్ష్యం

ఎకోపార్కులో మొక్కలు నాటి వనమహోత్సవం ప్రారంభించిన సిఎం చంద్రబాబు

మొక్కలు నాటిన డి.సిఎం పవన్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



శుక్రవారం మంగళగిరి ఎకో పార్కులో మొక్కలు నాటే కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** మొక్కలు ప్రకృతి సమతుల్యతకు ఎంతగానో సహకరిస్తాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.ప్రతి ఒక్కరు విధిగా ఏటా రెండు మొక్కలు నాటాలన్నారు.రాజధాని ప్రాంతంలోని ఎకో పార్కు ప్రాంతం పర్యాటకంగాను అభివృద్ధి చెందాలన్నారు.మంగళగిరి ఎయిమ్స్ వద్ద ఎకో పార్కు వనమహోత్సవాన్ని సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి ప్రారంభించారు. ఎకో పార్కులో మొక్కలునాటి వన మహోత్సవాన్ని ప్రారంభించా

>>2

బాలికల హాస్టల్ వాష్‌రూమ్‌లో సీక్రెట్ కెమెరాలు!

# విద్యార్థినుల ఆందోళన

తక్షణమే విచారణకు సిఎం చంద్రబాబు ఆదేశం

విద్యార్థినుల నుంచి సమాచారం సేకరించిన మంత్రి కొల్లు రవీంద్ర

నిందితులను కఠినంగా శిక్షించాలని మంత్రి ఆదేశం

న్యూడ్ వీడియోలు విక్రయిస్తున్న ఓ విద్యార్థిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

విచారణ నిష్పాక్షికంగా జరగాలని ఆదేశించిన మంత్రి లోకేష్



శుక్రవారం గుడ్లవల్లేరులోని ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థినిలు

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా గుడ్లవల్లేరులోని ఇంజనీరింగ్ కళాశాలలో సీక్రెట్ కెమెరాలు ఉన్నాయనే అంశం సంచలనంగా మారింది.గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలోని బాలికల హాస్టల్ వాష్‌రూమ్‌లో సీక్రెట్ కెమెరాలు పెట్టారని విద్యార్థినిలు ఆరోపిస్తున్నారు.వారు ఈ వ్యవహారంపై ప్రిన్సిపాల్,వార్డెన్‌కు సమాచారం అందించారు.అప్పటి నుంచి వారు ఆందోళన చేపట్టారు. శుక్రవారం ఉదయం వరకు కళాశాలల్లో ఆందోళన కొనసాగింది.ఆ తరువాత వారు కళాశాలలో నిరసనకు దిగారు.ఈ వ్యవహారం రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించింది.ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఈ విషయంపై స్పందించారు.హాస్టల్‌లో రహస్య కెమెరాలు ఉన్నాయనే విద్యార్థినీల ఆందోళనపై విచారణ జరపాలని ఆదేశించారు.తక్షణమే జిల్లా మంత్రి కొల్లు రవీంద్రతో పాటు జిల్లా కలెక్టర్,ఎస్పీలను ఘటనా స్థలానికి వెళ్ళాలని ఆదేశించారు.ఈ విషయంలో పారదర్శకత లోపిస్తే తీవ్రంగా స్పందించాల్సి వస్తుందని ఆయన అధికారులను హెచ్చరించారు. నిందితులను వదిలిపెట్టవద్దని ఆదేశించారు. ఈ ఘటనపై ప్రతి మూడుగంటలకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.విద్యార్థినీల ఆవేదన,ఆందోళనను గుర్తించాలన్నారు.ఈ విషయంలో నేరం రుజువైతే నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.ఈ నేపథ్యంలో కళాశాలకు చెందిన

>>2



కర్రి పద్మశ్రీ, బల్లి కళ్యాణ్ చక్రవర్తి

## వైఎస్సార్సీకి మరో ఇద్దరు ఎమ్మెల్సీలు రాజీనామా?

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీకి మరో ఇద్దరు శాసనమండలి సభ్యులు రాజీనామా చేయనున్నట్లు కీలక సమాచారం,వారు తమ రాజీనామా పత్రాలను మాజీ సీఎం జగన్‌కు పంపించేందుకు సన్నద్ధమవుతున్నారు. శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, బల్లి కల్యాణ్ చక్రవర్తి తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు సమాచారం.వీరితో పాటు వారి అనుచరులు రాజీనామా సిద్ధమయ్యారంటున్నారు.వారంతా ఈ సాయంత్రం,లేదా శనివారం ఏ పార్టీలో చేరేది వెల్లడిస్తారని సమాచారం.గురువారం వైకాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీలు మోపీదేవి వెంకటరమణ, బీదమస్తాన్‌రావులు తమ పదవులకు

>>2




పిల్లి సుభాష్, అయోధ్య రామిరెడ్డి

## పార్టీ మారే ప్రసక్తి లేదు..

ఎంపీలు పిల్లిసుభాష్, అయోధ్య రామిరెడ్డి

**విజయవాడ,,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** తాము వైకాంగ్రెస్ పార్టీని వదిలిపెడుతున్నట్లు వస్తున్న కథనాలు నిజంకాదని ఆ పార్టీకిచెందిన రాజ్యసభ సభ్యులు పిల్లి

>>2

## తల్లిదండ్రుల అండగా.. బడిబాట నిండుగా!



శుక్రవారం చంద్రంపాలెం జెడ్‌పి ఉన్నతపాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

విశాఖ చంద్రంపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మంత్రి లోకేష్ మాటా మంతీ

విద్యార్థుల పురోగతిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం పెంచుతాం

మరుగుదొడ్ల నిర్వహణలో లోపాలను గుర్తించిన మంత్రి, వెంటనే అధికారులకు ఆదేశం

**విశాఖపట్నం,ఆగస్టు 30,ప్రభాతవార్త:** బడిబాట కార్యక్రమంలో భాగంగా విశాఖలోని చంద్రంపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారాలోకేష్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.ముందుగా పాఠశాలకు విచ్చేసిన మంత్రికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛాలతోభారీగా స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలోని సరస్వతీదేవి విగ్రహానికి మంత్రి పూలమాల వేసారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. నెల్సన్ మండేలా గురించి తెలుసా? అని విద్యార్థులను మంత్రి ప్రశ్నించారు. చంద్రంపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతన్న వివిధసెక్షన్లను మంత్రి తనిఖీ చేసారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెల్సుకున్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద పాఠశాల అని, ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఐటివంటి ప్రముఖ విద్యాసంస్థల్లో సీట్లు పొందారని మంత్రివారిని ఉత్తేజపరిచారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించారు. ఓ విద్యార్థినిని టెక్స్ట్ బుక్ చూసి ఓ పేరా చదవమన్నారు. ఇంగ్లీషను చదవగలుగుతావా అని సదరు విద్యార్థినిని అడిగారు. దీంతో ఆ విద్యార్థి టెక్స్ట్‌బుక్‌లోని ఓ పేరా చదివి వినిపించింది. చదివి ఏం అర్థం చేసుకున్నావని, అర్థం చేసుకున్నది తెలుగులోనైనా చెప్పాలని మంత్రి సూచించారు. తెలుగులో చదివేందుకు తాను ఇబ్బందులు పడ్డ విషయాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. పేరా

>>2

## అన్ని జిల్లాలకు ప్రత్యేక అధికారులు

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లాల్లో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 26 జిల్లాలకు 26 మంది ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం నియమించింది. జిల్లాల వారిగా గమనిస్తే ఎన్టీఆర్‌కు జయలక్ష్మి, ఏలూరుకు శశిభూషణ్, అనంతపురానికి కాంతిలాల్‌దండే, విశాఖకు సౌరభ్‌గౌర్, పార్వతీపురం మన్యంకు కోన శశిధర్, పశ్చిమగోదావరికి బాబు.ఏ,సత్యసాయి జిల్లాకు యువరాజ్,చిత్తూరుకు ఎంఎం నాయక్,కర్నూలుకు హర్షవర్ధన్, నంద్యాలకు పోలా భాస్కర్, శ్రీకాకుళంకు ప్రవీణ్‌కుమార్, బాపట్లకు ఎంవీ శేషగిరిబాబు, అల్లూరికి కన్నబాబు, తిరుపతికి సత్యనారాయణ, విజయనగరానికి వినయ్‌చంద్, అన్నమయ్యకు సూర్యకుమారి, పల్నాడుకు రేఖారాణి, కాకినాడకు వీరపాండియన్, నెల్లూరుకు హరికిరణ్,అనకాపల్లికి చెరుకూరి శ్రీధర్, ప్రకాశంకు గంధం చంద్రుడు, కడపకు కేవీఎన్ చక్రధర్‌బాబు, తూర్పుగోదావరికి హరినారాయణ, కోనసీమ అంబేద్కర్‌కు లత్కర్ శ్రీకేష్ బాలాజీరావు, కృష్ణాకు విజయరామరాజు, గుంటూరు మల్లిఖార్జున నియమితులయ్యారు.



## సత్తా చాటిన సాదియా

ప్రపంచ జూనియర్ పవర్‌లిఫ్టింగ్‌లో ఎగిరిన తెలుగు బావుటా

**విజయవాడ.ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ సబ్ జూనియర్, జూనియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఏపీ అమ్మాయి షేక్ సాదియా అల్మాస్ తెలుగుకేతనాన్ని ఎగురవేసింది. మాల్టాలో జరుగుతున్న ఈ పోటీల్లో గురువారం జూనియర్ అమ్మాయిల 57కిలోల విభాగంలో ఆమె స్వర్ణాన్ని స్వంతం చేసుకుంది. గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన ఆమె స్క్వాట్(190 కిలోలు)లో పసిడి ప్రదర్శన చేసింది. బెంచ్‌ప్రెస్‌లో 97.5కిలోలెత్తింది. డెడ్‌లిఫ్ట్(175)లో రెండవ స్థానంలో నిలిచింది. ఓవరాల్‌గా 462.5 కిలోల బరువెత్తి బంగారు పతకం దక్కించుకుంది.ఛాంపియన్‌గా నిలిచిన సాదియా ప్రదర్శనపట్ల విద్య, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ సంతోషం వ్యక్తం చేశారు.

>>2

## విషం చిమ్మే మొక్కలు నాటకండి..

కోనో కార్పస్ ప్రమాదకరం..

వాటిని నిషేధించేందుకు చర్యలు

వనమహోత్సవం సందర్భంగా పవన్ సందేశం

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యావరణం. జనారోగ్యంపై తీవ్ర విషప్రభావం చూపిస్తున్న విదేశీ జాతుల మొక్కల పెంపకాన్ని మానేయాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.వనమహోత్సవాల సందర్భంగా ఆయన వీడియో ద్వారా ప్రజలకు సందేశాన్ని విడుదల చేసారు.రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వనమహోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన సూచించారు.దేశీయ మొక్కల పచ్చదనంతో రాష్ట్రం కళకళలాడాలన్నారు.అన్య జాతుల మొక్కలను పెంచడం మానేద్దామన్నారు.,దేశవాళీ జాతుల మొక్కలే పర్యావరణానికి నేస్తాలన్నారు.వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.అరబ్ దేశాలే కోనో కార్పస్ మొక్కలను వద్దనుకున్నాయి.పచ్చదనం కోసం ఆ జాతి మొక్కలను అక్కడ ఎక్కువగా పెంచారు. తరువాత వాటి వలన కలుగుతున్న అనర్థాలను, దుష్ప్రభావం అర్థం చేసుకొని ఈ మొక్కలను వద్దనుకుని నిషేదించాయి.దీని వల్ల జరిగే అనర్థాలు అధికంగా ఉన్నాయన్నారు.భూగర్భ జలసంపదను ఎక్కువగా వినియోగించుకోవడంతో పాటు చుట్టుపక్కల ఉన్నవారికి శ్వాస సంబంధ సమస్యలు వస్తాయి,కోనోకార్పస్ మొక్కను పశువులు తినవు,పక్షులు గూడు పెట్టుకోవు, చెట్లకు ఆశ్రయించే క్రిమికీటకాలు రావు,పక్షులే దూరంగా ఉండే ఈ మొక్కలను మనం పెంచుకోవడం సరికాదు. ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా ఈ మొక్కను నాటడం మానేయాలన్నారు.మన దేశంలోను తెలంగాణా, కర్ణాకట, గుజరాత్, అస్సాం ప్రభుత్వాలు సైతం కోనోకార్పస్‌పై నిషేదం విధించాయి.వాటిని మన దేశంలోను నిషేదించే దిశలో చర్యలు తీసుకుంటామన్నారు.అందరికి మేలు చేసే మొక్కలే మన నేస్తాలు అన్నారు.ప్రతి ఒక్కరు మొక్కలు పెంచడం బాధ్యతగా స్వీకరించాలన్నారు.విధిగా ప్రతి ఇంట్లో ఒక్క మొక్క ఉండాలన్నారు.వన మహోత్సవం రాష్ట్రమంతటా విజయవంతంగా జరుగుతుందన్నారు.

**పారదర్శక పాలనకు సాక్ష్యం జీఓఐఆర్ వెబ్‌సైట్**

పారదర్శక పాలనకు సాక్ష్యం జీఓఐఆర్ వెబ్‌సైట్‌ను పునరుద్ధరించామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రభుత్వంలో ఏం జరుగుతుందో, ఏ

>>2




## జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని

**నెల్లూరు అర్బన్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** జిల్లాలోని తీరప్రాంత మత్స్యకారుల చిరకాల కోరికను నెరవేరుస్తూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను వర్చువల్ విధానంలో మహారాష్ట్రలోని పాల్ఘర్ నుండి శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, కావలి శాసన సభ్యులు డివి కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కె. కార్తిక్ కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో 288.8 కోట్ల వ్యయంతో 76.89 ఎకరాల్లో నిర్మించిన ఫిషింగ్ హార్బర్‌ను భారత ప్రధాని

>>2



శుక్రవారం విజయవాడ సిపిని కలిసిన నటి కాదంబరి జత్వానీ

అప్పటి సిపి క్రాంతిరాణా, డిసిపి విశాల్ గున్నీ, అప్పటి ఇంటిలిజెన్స్ అధికారి సీతారామాంజనేయులుపై వెల్లువెత్తిన ఆరోపణలు

## నటి కాదంబరి కేసులో ఐపిఎస్‌ల చుట్టూ బిగుస్తున్న ఉచ్చు!

**విజయవాడ క్రైం,ఆగస్టు 30,ప్రభాతవార్త:** ముంబయి సినీ నటి కాదంబరి జత్వానీ కేసు విషయంలో ముగ్గురు ఐపిఎస్‌లకు ఉచ్చు బిగుస్తున్నట్లు సమాచారం.వీరిలో అప్పటి విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా,డిసిపి విశాల్‌గున్ని,అప్పటి ఇంటలిజెన్స్ అధికారి సీతారామాంజనేయులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముంబాయి సినీ నటి కాదంబరి జత్వానీని వైసిపి పెద్దల ఆదేశాల మేరకు తప్పుడు కేసు సృష్టించి అరెస్ట్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం దీనిపై సమగ్ర విచారణకు ఆదేశించింది. విచారణాధికారిగా విజయవాడ ఎసిపి స్రవంతిరాయ్‌ను నియమించిన విషయం

>>2



గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినులను విచారిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

# విద్యార్థినుల ఆందోళన

>> బీటెక్ విద్యార్థి న్యూడ్ వీడియోలు విక్రయిస్తున్నాడంటూ విద్యార్థినిలకు మద్దతుగా విద్యార్థులు ఆరోపించారు. అంతే కాకుండా ఆ విద్యార్థిపైకి దాడికి దిగారు. ఈ లోగా అక్కడి చేరుకున్న పోలీసులు వారిని అదుపు చేసారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఫైనల్ బిటెక్ విద్యార్థి విజయ్‌ని అదుపులోకి తీసుకున్నారు. అతడి ల్యాప్‌ట్యాప్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కెమెరా ఏర్పాటులో విజయ్‌కు మరో విద్యార్థిని సహకరిస్తోందంటే "ఎక్స్" వేదికగా విద్యార్థులు పోస్టులు పెట్టారు. వారం కితమే ఈ ఘటన వెలుగు చూసినా యాజమాన్యం పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు ఆదేశాలను అనుసరించి జిల్లా కలెక్టర్ డికే బాలాజీ, ఎస్పీ గంగాధర్‌రావు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంఎల్‌ఏ కాగిత కృష్ణప్రసాద్, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు వాస్తవ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలకు అండగా ఉంటామని వెల్లడించారు. ఈ ఘటనపై మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ స్పందించారు. విచారణాధికారులను నిష్పాక్షికంగా విచారణ జరపాలని ఆదేశించారు. డీజీపీ సిహెచ్ ద్వారకా తిరుమలరావు పోలీసుల అదుపులో వున్నవారిని క్షుణంగా విచారించాలని ఆదేశించారు. ఈ అంశంపై ఎక్స్ వేదికగా పోస్టింగ్‌లు వచ్చిన సందర్భంలో ఎందుకు కళాశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం స్పందించలేదనే విషయంపై ఆరా తీయాలన్నారు. ఈ ఘటనపై విచారణకు గుడివాడ క్రైమ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమణమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటయింది. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసామని కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు తెలిపారు. అయితే తమ పరిశీలనలో వాష్‌రూమ్‌లో రహస్య కెమెరాలు కన్పించలేదన్నారు. మూడు రోజులుగా విద్యార్థినీల ఈ విషయాన్ని వెల్లడి చేసిన క్రమంలో నిందితులు జాగ్రత్త పరచవచ్చునన్నారు. కొంతమంది అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తామన్నారు. ఇక ఈ కేసులో దోషులను వదిలేది లేదని, వారి చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు హామీతో విద్యార్థినీలు ఈ సాయంత్రం ఆందోళన విరమించారు.

**గుడ్లవల్లేరు ఘటనపై ఫాస్ట్ ట్రాక్ విచారణ**

**జరపాలి: వైఎస్ షర్మిల**

గుడ్లవల్లేరు విద్యార్థినీలను హాస్టల్లో రహస్య కెమెరాల పెట్టారన్న ఘటనపై ప్రభుత్వం స్పందించి వెంటనే ఫాస్ట్ ట్రాక్ విచారణ జరపాలని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల 'ఎక్' వేదికగా స్పందించారు. ఈ అంశంపై మూడు రోజులు ముందు నుంచే విద్యార్థినిలు యాజమాన్యానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం దారుణమన్నారు.

# పార్టీ మారే ప్రసక్తి లేదు..

>> సుభాష్ చంద్రబోస్, ఆళ్ళ ఆయోధ్య రామిరెడ్డి స్పష్టం చేసారు.

తాము ఎటువంటి పరిస్థితుల్లోనైనా తమ నేత జగన్‌తో ముందుకు అడుగులు వేస్తామన్నారు. చంద్రబాబు విష ప్రచారం, మరి కొన్ని కుట్రల వల్ల అధికారాన్ని తమ పార్టీ కోల్పోయిందన్నారు. రాజకీయాల్లో జయాపజయాలు సహజమన్నారు. రెండున్నర నెలల్లోనే చంద్రబాబు పాలనలో డొల్లతనం బయటపడిందన్నారు. ప్రజలు ఈ వాస్తవాన్ని గుర్తించారన్నారు. రఘునాథ్‌రెడ్డి, గొల్లబాబు రావులు తమతోనే ఉన్నారన్నారు. రాజకీయాల్లో తమందరికి వైఎస్సార్సీపీ రాజకీయ భవిష్యత్తును ఇచ్చిందన్నారు.

పార్టీకి వెన్నుపోటు పొడిచే అనైతికత తమకు లెదన్నారు.

రాష్ట్రంలో తమ పార్టీ బలీయంగా ఉన్న విషయం మరచిపోవద్దన్నారు.

# తల్లిదండ్రుల అండగా.. బడిబాట నిండుగా!

>> గ్రాఫ్‌లో ఏం అర్థమయ్యిందని తరగతిలోని విద్యార్థులను అడిగారు. సదరు పేరాలో ఉన్న సౌతాఫ్రికా అంటే ఏమిటని, నెల్సన్ మండేలా గురించి తెలుసా అని మంత్రి ప్రశ్నించారు. విద్యార్థులంతా సౌతాఫ్రికా అంటే దేశమని చెప్పారు. మనకు జాతిపత మహాత్మాగాంధీ ఎలానో నెల్లన్ మండేలా కూడా స్వాతంత్ర్య సమరయోధుడని మంత్రి వివరించారు. బ్యూటీ ఆఫ్ డెమోక్రసీ ఏమిటో తెలుసా అని ప్రశ్నించారు. విద్యార్థుల ప్రోగ్రేషన్‌లో తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి తల్లిదండ్రుల నుంచి కూడా ఫీడ్‌బ్యాక్ తీసుకుంటామన్నారు.

**విద్యార్థుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న మంత్రి:** పాఠశాలలో ఉన్న ఆటస్థలం సరిగా లేదనే విషయాన్ని మంత్రి గుర్తించారు. వర్షంకారణంగా నీరు నిలవడాన్ని గమనించారు. సదరు క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పాఠశాలలో మెరుగుపర్చాల్సిన సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెల్సుకున్నారు. పాఠశాలకు వచ్చేందుకు మెయిన్‌రోడ్డు దాటాల్సి వసో _ందని, ఫ్లైఓవర్ నిర్మించాలని ఓ విద్యార్థి అడిగారు. పరిశీలిస్తామని మంత్రి హామి ఇచ్చారు. కమ్యూనిటీ హాల్, పెద్ద లైబ్రరీ నిర్మించాలని మరో ఇద్దరు విద్యార్థులు అడిగారు. పాఠశాలలో సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ ఉన్నాయని, ఇంగ్లీషు ల్యాబ్ కావాలని విద్యార్థులు కోరారు సైన్స్ ల్యాబ్‌లో ఎక్విప్‌మెంట్స్ ఉన్నాయా, ప్రోగ్రామింగ్ ఎవరైనా నేర్చుకున్నారా, బైజూస్ కంటెంట్ ఎలాఉంది, టివిలు పనిచేసుతన్నాయా అని మంత్రి ఆరా తీశారు. ఉపాధ్యాయులు సరిగా పాఠాలు భోధిస్తున్నారా, స్కూల్ బ్యాగులు, పాఠ్యపుస్తకాలు, బూట్ల నాణ్యత ఏ విధంగా ఉందని అడిగి తెల్సుకున్నారు. బాగున్నాయని ముక్త కంఠంతో విద్యా ర్థులు సమాధానం ఇచ్చారు.

**మరుగుదొడ్ల నిర్వహణలో లోపాలను గుర్తించిన లోకేష్:** పాఠశాలలో బాలురు, బాలికలు వినియోగిస్తున్న మరుగుదొడ్లను మంత్రి స్వయంగా పరిశీలించారు. ఫ్లోర్ అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించారు. పాఠశాలలో తాగునీరు అందించడంతో పాటు మరుగుదొడ్లలోనీటి సరఫరా మెరుగుపర్చాలని, బాలిక మరుగుదొడ్లకు సరైన డోర్లు లేవనే విషయాన్ని విద్యార్థినిలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పారిశుధ్యకార్మికులను, ఆయాలను వివరాలు అడిగి తెల్సుకున్నారు. ఎంత మంది విద్యార్థులకు ఎన్ని మరుగుదొడ్లు ఉన్నాయని ఆరా తీశారు. బాుర మరుగుదొడ్లు సరిగా లేవన్నారు. సాధ్యమైనంత త్వరగా మరుగుదొడ్లకు మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు.

**పులిహోర కర్రీ గట్టిగా ఉంది:** మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులను మంత్రి నారాలోకేష్ వివరాలు అడిగి తెల్సుకున్నారు. పులిహోరాలో కర్రీ గట్టిగా ఉంటోందని, ఒక్కోసారి పులుపుగా వస్తోందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గుడ్లు కావాలా, రాగి జావ కావాల అని విద్యార్థులను సరదాగా అడిగారు. తరగతి గదిలో గోడలపై మెటీరియల్ ఎవరు తయారుచేశారని అడిగారు. తామే తయారుచేసామని విద్యార్థులు చెప్పగా వెరీగుడ్ అని కొనియాడారు. భవిష్యత్‌లో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా మంత్రి నారాలోకేష్ ఆకాంక్షించారు.

విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం పాఠశాల ఆవరణలోని ఎపిజె అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## వైఎస్సార్సీకి మరో ఇద్దరు ఎమ్మెల్సీలు రాజీనామా?

>> రాజీనామాలు ఇచ్చారు. వారి బాటలోనే ఆరుగురు వైకాంగ్రెస్ ఎంపీలు పార్టీకి పదవులకు రాజీనామా చేస్తున్నట్లు సమాచారం. వీరిలో కొందరు బిజెపి, టీడీపీపార్టీల్లో చేరే అవకాశం ఉందం టున్నారు. రాజ్యసభలో నిన్నటివరకు 12మందిఎంపీలు ఉండే వారు. ప్రస్తుతం ఆ సంఖ్యకు 10కి చేరింది. మరో ఆరుగురు వైకాంగ్రెస్‌ను వీడితే ఆ బలం నాలుగు పడిపోయే అవకాశం ఉంది.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

**విజయవాడ, ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో గురువారం ఏర్పడిన అల్పపీడనం శుక్రవారం నాటికి మరింత బలపడనుంది. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాల వైపు పయనిస్తూ రెండు రోజుల్లో వాయుగుండంగా మారే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్ర సంచాలకులు స్టెల్లా పేర్కొన్నారు. దీని ప్రభావంతో శుక్ర, శని వారాల్లో ఉత్తర కోస్తాలో భారీ నుండి అతి భలారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు, రాయలసీమలో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని అంచా వేస్తున్నారు. ఆదివారం వరకు సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని హెచ్చరికలు జారీ చేశారు. కోస్తా తీరం వెంబడి గంటకు 44 నుండి 55 కి.మీల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర సహాయం కోసం 1070, 112, 18004250101 నెంబర్లలో సంప్రదించాలన్నారు.



శుక్రవారం మొక్కల సంరక్షణపై ప్రతిజ్ఞ చేస్తున్న సీఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ తదతరులు

# ప్రతి ఒక్కరు రెండు మొక్కలు

>> రు. ఎకో పార్క్‌కు చేరుకున్న సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్వాగతం పలికారు. చెట్ల మధ్య డిప్యూటీ సీఎం, కేంద్ర మంత్రితో కలిసి సీఎం చంద్రబాబు నడిచారు. వారితో కలిసి చంద్రబాబు వేప, రావి చెట్లను నాటారు. చెట్లు, మొక్కల జాతులను అడిగి సీఎం, డిప్యూటీ సీఎంలు అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఎకో పార్కులో ఏర్పాటు చేసిన వివిధ పక్షిజాతుల ఫోటోలను తిలకించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మొక్కల పెంపకాన్ని బాధ్యతగా స్వీకరిస్తామని, హరిత వనాలను పరిరక్షిస్తామని ప్రతిన కార్యక్రమంగా జరిగింది. సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ వనమహోత్సవం ఎంతో మహత్తరమైన కార్యక్రమం అన్నారు. పచ్చదనం ఆవశ్యకతను విద్యార్థులంతా గ్రహించాలన్నారు. రాష్ట్రంలో పచ్చదనం 50 శాతానికి పెరగాలన్నారు. తనకు ఎంతో ఇష్టమైన కార్యక్రమం వనమహోత్సవం అన్నారు. ఒకప్పుడు ఇంకుడు గుంతలు తవ్వితే చాలా మంది ఎగతాళి చేసారన్నారు. భూగర్భజలాలు పెరగాలంటే ఇంకుడు గుంతలు చాలా అవసరమన్నారు. పవన్ కల్యాణ్ వద్ద అటవీ, నరేగా శాఖలు ఉన్నాయి. రెండు శాఖల సాయంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అటవీ ప్రాంతం క్రమంగా తగ్గుతుంది. మొక్కలు పెంపకాన్ని ప్రోత్సహించే విద్యార్థులకు అవార్డులు ఇస్తామన్నారు. పర్యావరణంలో పెను మార్పులు వస్తున్నాయి. భూతాపం, కాలుష్యం బాగా పెరుగుతున్నాయి. పర్యావరణ పరిరోణపై అందరు అవగాహన పెంచుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయంలో నదులు, చెరువులు, కొండలను ధ్వంసం చేసారు. బ్రహ్మంగారు నివసించిన రవ్వలకొండను కుడా తవ్వేశారు. గత ప్రభుత్వం వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేసింది. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంగా తీసుకెళ్తాం. మిషన్ హరితాంధ్రప్రదేశ్‌కు 2014లోనే శ్రీకారం చుట్టామన్నారు. డ్రోన్స్‌తో సీడ్ బాల్స్ వేసే కార్యక్రమాలు చేపడతామన్నారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో నగరవనాలు ఏర్పాటు చేస్తామన్నారు. జపాన్‌లోని మియావకీ విధానంలో పచ్చదనం పెంచుతామన్నారు. రాష్ట్రంలో 37 ఎకో కేంద్రాలను పెంచుతామన్నారు. గత ప్రభుత్వంలో రాక్షసత్వం పెచ్చుమీరి సాగిందన్నారు. బాధ్యతాయుతమైన ఐపిఎస్ అధికారులు, కేబినేట్‌హోదా కలిగిన వారు ఒక ముంబాయినటిని వేధించారన్నారు. అన్నింటికి మూల్యం చెల్లిస్తారన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ సహజ అందాలతో వచ్చే అనుభూతి ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. చెట్లు పెంచడాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని కోరారు, దాదాపు కోటి మొక్కలు నాటే ప్రయత్నాన్ని శాఖాపరంగా చేస్తున్నామన్నారు. ప్రస్తుతం 29శాతం ఉన్న పచ్చదనాన్ని50 శాతానికి తీసుకుని వెళ్ళే దిశగా కృషిచేస్తున్నామన్నారు. ఈ మహాయజ్ఞాన్ని సామాజిక బాధ్యతగా తీసుకుని, ప్రతి ఒక్కరు కలిసి రావాలన్నారు. గత ప్రభుత్వం ఇష్టారీతిన చెట్లు నరికేసిందన్నారు. చెట్టుని కూల్చటం తెలిక, పెంచడం కష్టమని ప్రతి ఒక్కరు గ్రహించాల ని కేంద్రమంత్రిపెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఏ తెనాలి శ్రావణ్ కుమార్, ఎమ్మెల్సీ ఏసురత్నం, అటవీశాఖ ప్రత్యేక కార్యదర్శి అనంతరాము, అటవీశాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శిచిరంజీవి చౌదరి. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**రాష్ట్రమంతటా ఘనంగా వనమహోత్సవాలు**

రాష్ట్రమంతా ఘనంగా వనమహోత్సవాలు జరిగాయి, ఆయా జిల్లాలో మంత్రులు కొలసుపార్థసారధి, సవిత, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, కింజరపు అచ్చెన్న నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, సంధ్యారాణి. రాంప్రసాద్. గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## విషం చిమ్మే మొక్కలు నాటకండి..

>> ఉత్తర్వులు వెలువడుతున్నాయో తెలుసుకోవడం ప్రజల హక్కు అన్నారు. ఎక్స్ సామాజిక వేదికగా ఆయన ఈ విషయం వెల్లడిస్తూ ప్రభుత్వ శాఖలు వెలువరించే ఉత్తర్వులను ప్రజలకు ఎప్పటికప్పుడు చూసుకోవచ్చునన్నారు. గత పాలకులు వాటిని రహస్యంగా ఉంచి ప్రజలకు సమాచారం లేకుండా చేసారు. మన ప్రభుత్వం ఈ నియంతృత్వ పాలనను తోసిపుచ్చింది.

## ఎగిరిన తెలుగు బావుటా

>> ప్రపంచ వేదికపై మంగళగిరి ఖ్యాతి నిలిపినఆమె మరిన్ని పతకాలు సాధించిలని ఎక్స్‌లో అభినందించారు. క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సాధియాను ప్రత్యేకంగా అభినం దించారు. ఆమెకు ప్రభుత్వపరంగా మరింత ప్రోత్సాహం ఇస్తామని ప్రకటించారు.

# వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని

>> జాతికి అంకితం చేశారన్నారు. అదే విధంగా ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం (పిఎంఎంఎస్‌వై) ద్వారా స్థానికంగా ఉన్న మత్స్యకారులు జాయిన్ లయబిలిటీ గ్రూప్‌గా ఏర్పడితే, కేవలం 10 శాతం లబ్ధిదారులు భరించేలా మిగిలిన మొత్తం బ్యాంకుల ద్వారా రుణాలు అందించే ఏర్పాటు చేసామని, ఇందులో 40 శాతం సబ్సీడీ ఉంటుందన్నారు. దీని ద్వారా మేకనైజ్డ్ బోట్లు కొనుగోలు చేయవచ్చన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని తీర ప్రాంతంలో ఉన్న తొమ్మిది మండలాల మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 36 మంది మత్స్యకారులు మాత్రమే తమ ఆసక్తిని వ్యక్తం చేశారన్నారు. గతంలో అనుభవం లేకపోవడంతో మత్స్యకారులు భయపడుతున్నారని, వారు అపోహలు వీడి ముందుకు వస్తే అందరికీ అందించడానికి సాధ్యమవుతుందన్నారు. అదే విధంగా బయటివారు ఫిషింగ్ చేయకుండా స్థానికంగా ఉన్నటువంటి మత్స్యకారులతోనే ఫిషింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కావలి శాసన సభ్యులు డివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతూ, నూతన శకానికి నాంది పలికిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులకు కావలి నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలన్నారు. మత్స్యకారులు వేటకు సుదూర ప్రాంతాలకు పోనవసరం లేకుండా వలసలు నివారిస్తూ, స్థానికంగానే చేపల వేట సాగించేందుకు ఇన్నాళ్లుగా పడుతున్న ఇబ్బందులు నేటితో ముగిశాయన్నారు. కావలి నియోజకవర్గానికి మణిహారం లాంటి జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ హార్బర్ నిర్మాణం ద్వారా సంవత్సరానికి 40 వేల టన్నుల మత్స్య సంపదను వెలికి తీయవచ్చునన్నారు. హార్బర్ ఆధారిత పరిశ్రమలు త్వరలోనే వస్తాయన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత్వంతో రామాయపట్నం పోర్టు నిర్మాణం, ప్రతిపాదిత విమానాశ్రయ నిర్మాణంతో కావలి నియోజకవర్గం త్వరలోనే పారిశ్రామిక వాడగా అవతరిస్తుందన్నారు. ఈ సందర్భంగా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వర రావు, జువ్వలదిన్నె సర్పంచ్ అంకమ్మ, బోగోలు జడ్పిటిసి సులోచనమ్మ, వందలాది మత్స్యకారులు పాల్గొన్నారు.

# ఐపిఎస్‌ల చుట్టూ బిగుస్తున్న ఉచ్చు!

>> విదితమే. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం విజయవాడకు చేరుకున్న సినీ నటి జత్వానీ అప్పటి పోలీసు అధికారులపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసారు. అప్పట్లో ప్రభుత్వ పెద్దల జోక్యంతో జత్వానీపై విజయవాడ పోలీసులు ఫోర్జరీ కేసును నమోదు చేశారు. ముంబయికి చెందిన ఒక వ్యాపారిపై జత్వానీ పెట్టిన కేసును ఉపసంహరించుకొనేలా చేసేందుకు విజయవాడలో పోలీసు అధికారులు ఒక తప్పుడు కేసును జత్వానీపై నమోదు చేసి, వెంటనే ముంబయి వెళ్ళి ఆమెతో పాటు ఆమె కుటుంబ సభ్యులను అరెస్ట్ చేయడంపై పలు అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో జత్వానీ తరపున న్యాయవాదిగా నర్రా శ్రీనివాసరావు తదితరులు వ్యవహరిస్తున్నట్లు సమాచారం. అప్పట్లోనే సదరు కేసులో పోలీసులు 7గురు సాక్షులను విచారించారు. వారిని మరల పిల్చి విచారించాలని ప్రస్తుతం పోలీసు ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు సమాచారం. జత్వానీతో పాటు ఆమె తల్లిదండ్రులు సుమారు 42 రోజుల పాటు ఫోర్జరీ కేసులో రిమాండులో ఉన్నారు.

**మాజీ ఐపిఎస్ అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులు మెడకు ఉచ్చు?**

సంచలనం సృష్టించిన జత్వానీ కేసులో అప్పటి ఇంటెలిజెన్స్ అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులు మెడకు కూడ ఉచ్చు బిగుస్తోంది. ఆయన చెబితేనే తాము జత్వానీని ఆమె కుటుంబ సభ్యులను వేధింపులకు గురి చేసామని క్రింది స్థాయి అధికారులు ఇచ్చిన సమాచారంతో ఉన్నతాధికారులు హతాశయులయ్యారు. అయితే ప్రభుత్వం ఈ విషయంపై సీరియస్‌గా ఉండటంతో సదరు సమాచారాన్ని ఆధారంగా తీసుకొని అధికారులు కేసును కూపీ లాగుతున్నారు. జత్వానీపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన అనంతరం ముంబాయి వెళ్ళిన పోలీసు అధికారులు ట్రాన్సిట్ వారెంట్ లేకుండానే ఆమెను, ఆమె కుటుంబ సభ్యులను నగరానికి తీసుకురావడంపై విచారణ అధికారులు లోతుగా విచారిస్తున్నారు. తెరవెనుక ఉన్న సూత్రధారులు, పాత్రధారులందరి గురించి ఉన్నతాధికారులు కూపీ లాగుతున్నారు.

**సిపిని కలిసిన జత్వానీ**

విజయవాడ సిపిని జత్వానీ శుక్రవారం కలిసారు. ప్రతేక దర్యాప్తు అధికారి అయిన ఎసిపి స్రవంతిరాయ్ జత్వానీ నుండి సిపి ఆదేశాల మేరకు స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. ఆ స్టేట్‌మెంటు ఆధారంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

## వారం - వర్జ్యం

తేది : 31-08-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి రా.3.41
పుష్యమి రా.7.39
వర్జ్యం తె.2.29-4.12,
దు.ఉ.6.00-7.40
శుభసమయం : ఉ.7.50-8.30,
సా.6.00-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** పట్టుదలతో ముందుకు సాగుతారు. నూతన వ్యాపారాలు ప్రారంభించి సకాలంలో పూర్తి చేస్తారు.

**వృషభం:** సంతానం అప్రయత్న కార్య సిద్ధి పొందుతారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మిథునం:** కొత్త పనులకు శ్రీకారం చుడతారు. ఆప్తులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు.

**సింహం:** సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. కాంట్రాక్టులు దక్కించుకొంటారు.

**తుల :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. వివాహ యత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**ధనుస్సు:** రుణాలు తీరి ఊరట చెందుతారు. నూతన అవకాశాలు పొందుతారు.

**మకరం:** సోదరుల నుండి ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఇంటా బయటా ప్రోత్సాహం.

**మీనం :** విద్యార్థులకు, నిరుద్యోగులకు అనుకోని అవకాశాలు లాభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోలి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 30/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 958366
2nd Prize Rs.7000/- 46826
3rd Prize Rs.3500/-
18787 24236 28904 46327 46641
50003 50126 53798 81472 93408
4th Prize Rs.200/-
0495 0784 1214 1240 1375
2956 4212 4879 6306 6522
5th Prize Rs.100/-
1873 3829 4224 5215 5369
5768 6446 7064 7285 8765
6th Prize Rs.50/-
0004 1595 2812 4933 6396 8484
0079 1643 2855 4988 6397 8537
0109 1666 2947 4989 6457 8595
0168 1765 3017 4993 6757 8659
0275 1811 3021 5005 6759 8693
0528 2027 3720 5244 6877 8796
0609 2121 3811 5248 7191 8966
0666 2293 3917 5280 7202 9215
0710 2342 4148 5727 7263 9349
0731 2428 4161 5745 7345 9432
0781 2456 4360 5748 7632 9545
1147 2542 4368 5875 7724 9692
1150 2575 4407 5981 8006 9761
1193 2602 4768 6011 8143 9869
1244 2647 4857 6022 8165 9912
1318 2660 4880 6235 8256
1545 2781 4924 6351 8361

SINGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 234751
2nd Prize Rs.7000/- 52273
3rd Prize Rs.3500/-
01120 09740 22101 31821 46488
51107 80167 85216 86519 87397
4th Prize Rs.200/-
1004 2021 2053 3044 4779
6049 8103 8908 9210 9921
5th Prize Rs.100/-
0413 2256 3765 4780 7042
7867 7909 8746 9390 9443
6th Prize Rs.50/-
0159 1864 3761 5564 7418 9131
0178 1897 3768 5686 7452 9148
0198 2071 3824 5825 7560 9226
0254 2080 3859 5869 7571 9288
0325 2174 4030 5922 7724 9395
0347 2575 4069 5932 7795 9445
0505 2714 4267 5992 7952 9455
0650 2757 4472 6313 8246 9482
0869 2871 4492 6413 8340 9509
0926 2929 4537 6483 8423 9614
0957 2989 4737 6491 8719 9771
1047 3308 4867 6514 8839 9801
1059 3376 5119 6614 8899 9893
1065 3405 5134 6740 8918 9923
1311 3465 5282 6830 8920 9955
1680 3494 5369 6852 8951
1849 3534 5464 7114 9010

ABBLE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 394847
2nd Prize Rs.7000/- 93260
3rd Prize Rs.3500/-
02168 08183 18258 30016 63000
67588 77069 83887 95529 98919
4th Prize Rs.200/-
3975 4295 5299 5513 6847
7113 8544 8622 9494 9754
5th Prize Rs.100/-
2439 2621 2897 3016 3097
3850 4742 5228 6574 9613
6th Prize Rs.50/-
0137 1427 3527 5847 7582 8841
0140 1560 3703 6084 7762 8847
0190 1573 3821 6155 8125 8875
0289 1751 4080 6758 8157 8961
0344 2032 4214 6868 8201 9017
0525 2148 4467 7010 8221 9141
0542 2275 4621 7080 8251 9179
0715 2288 4700 7127 8317 9305
0772 2299 4739 7216 8349 9328
0835 2700 4904 7257 8373 9343
0904 2852 5047 7363 8542 9502
0977 2859 5406 7467 8561 9508
1019 2879 5510 7473 8579 9659
1111 3041 5561 7528 8588 9704
1174 3162 5606 7548 8677 9923
1297 3171 5637 7552 8754
1404 3352 5740 7564 8778

NALLANERAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 997926
2nd Prize Rs.7000/- 33365
3rd Prize Rs.3500/-
05356 28317 43130 46206 51727
75907 79312 82679 83143 86394
4th Prize Rs.200/-
0972 2288 2577 2774 2905
3477 5416 8703 8787 9425
5th Prize Rs.100/-
1336 2691 6132 6790 7779
7881 8111 8866 9000 9188
6th Prize Rs.50/-
0026 2872 4119 5724 7502 8475
0273 2877 4175 5727 7512 8641
0284 2921 4265 6026 7571 8690
0686 2969 4312 6642 7635 8889
0749 3150 4361 6735 7721 8943
1518 3185 4394 6753 7829 9067
1744 3316 4503 6852 7865 9234
1834 3574 4671 6891 7987 9280
1848 3623 4725 6953 8039 9429
1867 3653 4871 6998 8057 9544
1881 3781 5199 7098 8154 9672
2071 3835 5333 7151 8192 9688
2115 3908 5415 7158 8217 9841
2201 3959 5431 7298 8249 9855
2432 3996 5478 7299 8323 9939
2497 4011 5561 7339 8426
2608 4042 5661 7460 8430

KUIL SERIES Dr No:9
1st Prize Rs.100000/- 161227
2nd Prize Rs.7000/- 43165
3rd Prize Rs.3500/-
18999 23460 37095 37526 65060
65479 66372 71447 90712 98965
4th Prize Rs.200/-
0001 0067 0379 2932 3732
4700 6028 7100 7880 8110
5th Prize Rs.100/-
0519 0922 3095 4651 4708
5263 6917 8227 8365 9193
6th Prize Rs.50/-
0051 1603 3308 4737 6308 8346
0132 1759 3409 4815 6605 8349
0259 1857 3745 4864 6687 8510
0426 1959 3774 4887 6697 8515
0459 2153 3932 4965 6884 8848
0494 2192 3966 5097 7301 8877
0572 2315 4054 5106 7450 9007
0606 2321 4084 5184 7452 9110
0621 2335 4225 5231 7562 9182
0752 2438 4240 5331 7761 9186
0754 2684 4299 5335 7765 9313
0848 2756 4303 5374 7837 9380
0927 2947 4320 5554 8007 9689
0979 3006 4321 5678 8021 9894
0992 3124 4327 5938 8124 9921
1078 3217 4471 6277 8325
1084 3303 4731 6283 8345

ROSA SERIES Dr No:9
1st Prize Rs.100000/- 553337
2nd Prize Rs.7000/- 23013
3rd Prize Rs.3500/-
05777 06592 08069 16413 17972
28235 47523 57353 67639 70976
4th Prize Rs.200/-
0840 1318 2725 4637 5900
6552 8361 9542 9749 9821
5th Prize Rs.100/-
1103 1329 1876 2288 3437
4000 5047 5146 5234 9123
6th Prize Rs.50/-
0101 1789 3178 4762 6369 8220
0211 1990 3224 4864 6398 8222
0227 2117 3468 4935 6475 8228
0235 2276 3542 4980 6485 8633
0247 2296 3632 5148 6581 8780
0434 2306 3660 5189 6674 8966
0475 2411 3749 5411 6708 9291
0544 2456 3785 5510 6863 9314
0741 2531 3791 5611 6978 9340
0752 2565 3908 5745 7206 9413
0909 2624 3934 5771 7279 9428
0912 2644 4133 5873 7501 9693
0985 2732 4208 5899 7628 9737
1325 2977 4285 6070 7824 9751
1529 3053 4453 6095 7923 9964
1651 3078 4490 6182 8107
1661 3161 4516 6207 8200

KUMARAN SERIES Dr No:9
1st Prize Rs.100000/- 133948
2nd Prize Rs.7000/- 70240
3rd Prize Rs.3500/-
01326 13138 27933 28357 34119
44137 64933 86833 89375 89730
4th Prize Rs.200/-
0995 1737 1803 2209 3957
4250 4346 5478 8539 9370
5th Prize Rs.100/-
0338 0994 2258 2287 3938
6386 7284 8403 9402 9726
6th Prize Rs.50/-
0210 2045 4246 5864 6957 8667
0230 2252 4311 6039 7049 8670
0423 2324 4408 6050 7159 8760
0630 2632 4420 6053 7258 8767
0659 2863 4495 6082 7394 8834
0693 2900 4734 6240 7585 8855
0725 3046 4799 6260 7725 8980
0790 3177 4913 6290 7778 9280
0836 3206 5035 6356 7833 9310
0886 3330 5155 6371 7944 9318
1063 3331 5214 6446 8031 9515
1069 3709 5225 6450 8201 9552
1237 3714 5274 6616 8282 9588
1239 3904 5379 6710 8367 9677
1344 4010 5674 6750 8377 9702
1596 4011 5825 6826 8562
1620 4020 5826 6870 8568

VISHNU SERIES Dr No:9
1st Prize Rs.100000/- 842655
2nd Prize Rs.7000/- 24744
3rd Prize Rs.3500/-
05314 10399 20395 26070 37374
38026 41650 97291 97799 98233
4th Prize Rs.200/-
0007 1376 2584 3674 3806
3957 5735 8930 9333 9426
5th Prize Rs.100/-
1070 2524 3288 3643 3842
3998 5325 6198 7122 7180
6th Prize Rs.50/-
0175 2065 3141 4667 6510 8102
0330 2134 3155 4981 6546 8172
0341 2217 3322 5137 6725 8174
0354 2273 3342 5185 6726 8319
0392 2575 3369 5244 6997 8745
0712 2601 3372 5432 7027 8881
0864 2613 3393 5433 7049 8887
0959 2750 3397 5715 7116 8983
1033 2772 3439 5882 7249 9038
1047 2773 3598 6004 7319 9261
1189 2783 3615 6170 7368 9304
1209 2865 3751 6173 7470 9353
1696 3007 4019 6253 7581 9514
1704 3030 4042 6301 7584 9776
1783 3058 4348 6394 7612 9988
1908 3059 4524 6397 7620
1967 3072 4592 6413 7781

DEAR SERIES Dr No:9
1st Prize Rs.100000/- 629611
2nd Prize Rs.7000/- 56363
3rd Prize Rs.3500/-
16871 28745 32303 33617 41513
44049 50311 73942 93482 99135
4th Prize Rs.200/-
0722 1153 1943 2638 2686
4673 6007 6736 6965 8621
5th Prize Rs.100/-
0126 2746 2818 3068 3415
4975 5385 7449 7852 9844
6th Prize Rs.50/-
0020 1924 3194 4788 6586 8177
0143 2044 3356 4834 6666 8252
0206 2142 3365 4836 6680 8444
0462 2167 3456 4863 6686 8619
0654 2235 3573 4909 6938 8799
0664 2405 3593 4956 7157 8943
0698 2441 3675 4990 7325 8967
0996 2509 3737 5092 7351 8994
1136 2673 3769 5245 7381 8996
1197 2740 4197 5398 7414 9079
1204 2758 4244 5439 7440 9450
1259 2820 4254 5442 7469 9499
1308 2829 4297 5560 7506 9526
1353 2946 4364 5615 7787 9699
1410 2950 4496 6253 7854 9801
1770 2983 4614 6521 7946
1889 3003 4625 6584 8008

THANGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 971546
2nd Prize Rs.7000/- 34336
3rd Prize Rs.3500/-
08462 08646 09025 20834 25228
27540 30180 45210 57163 80738
4th Prize Rs.200/-
0105 0146 0568 0656 2939
3157 5605 5641 6256 8552
5th Prize Rs.100/-
1426 1814 4493 4605 5231
5358 5853 5860 7918 8748
6th Prize Rs.50/-
0174 2007 3852 5044 6552 8708
0401 2071 3912 5198 6606 8710
0438 2196 3981 5244 7259 8904
0475 2222 3987 5251 7503 8957
0514 2406 3997 5266 7553 8973
0570 2551 4040 5342 7564 9054
0608 2656 4117 5375 7691 9174
0676 2710 4166 5417 7924 9186
0878 3023 4269 5601 7968 9314
1019 3066 4271 5834 7970 9422
1242 3103 4371 6033 8082 9579
1372 3289 4439 6133 8124 9790
1568 3447 4472 6192 8290 9800
1615 3477 4574 6426 8319 9845
1684 3706 4614 6431 8324 9848
1763 3724 4825 6454 8344
1764 3765 4853 6486 8419

SWARNALAXMI SERIES Dr No:9
1st Prize Rs.100000/- 952334
2nd Prize Rs.7000/- 63806
3rd Prize Rs.3500/-
17246 17649 17906 28300 39384
41545 63259 74688 85516 85713
4th Prize Rs.200/-
0247 0550 1932 4272 5156
5647 5965 6001 6208 9447
5th Prize Rs.100/-
1894 2937 3724 4247 4927
6757 7325 7522 8962 9230
6th Prize Rs.50/-
0022 1525 2955 4731 6392 8741
0036 1569 3071 4903 6597 8820
0089 1594 3196 5038 6647 8827
0314 1605 3403 5043 6760 9344
0359 1638 3564 5129 6923 9345
0372 1747 3616 5140 6930 9380
0529 1866 3640 5184 7147 9396
0694 1913 3696 5318 7282 9488
0722 1943 3964 5646 7332 9621
0841 1959 4082 5710 7444 9631
0982 1979 4108 5734 7525 9661
1004 2202 4213 5800 7666 9669
1047 2296 4298 6075 7825 9693
1158 2517 4378 6144 7894 9896
1361 2595 4446 6172 8328 9945
1400 2670 4511 6275 8534
1462 2807 4630 6312 8649

LION SERIES Dr No:9
1st Prize Rs.100000/- 351118
2nd Prize Rs.7000/- 84101
3rd Prize Rs.3500/-
16217 16843 27582 38284 49135
51734 62747 73679 84554 95770
4th Prize Rs.200/-
0696 1605 1716 4467 5214
6163 7111 7406 8463 9136
5th Prize Rs.100/-
0312 2130 2253 2474 4048
5005 5601 6830 7715 7926
6th Prize Rs.50/-
0165 1458 3380 5570 7255 8375
0354 1506 3521 5722 7311 8403
0390 1522 3637 5737 7358 8571
0444 1650 3871 6289 7409 8737
0517 1698 3967 6355 7418 8801
0622 1717 4029 6357 7436 8832
0644 1777 4164 6537 7519 8875
0805 1896 4213 6549 7529 8923
0884 2489 4414 6655 7572 9217
0923 2518 4482 6664 7585 9287
1117 2597 4665 6893 7788 9316
1123 2757 4739 6914 7993 9455
1164 2777 4761 7031 8045 9585
1376 2876 4873 7055 8074 9616
1395 3085 4901 7088 8143 9665
1406 3121 5276 7090 8322
1446 3227 5291 7191 8374



కాణిపాకం వరసిద్ధి వినాయకుని బ్రహ్మోత్సవాల పోస్టర్లును ఆవిష్కరిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

# కాణిపాకం వరసిద్ధి వినాయకుని బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:**కాణిపాకం వరసిద్ధి వినాయకుని బ్రహ్మోత్సవాల సందర్భంగా రూపొందించిన పోస్టర్లును శుక్రవారం సచివాలయంలోని తన బ్లాక్‌లో ఏపీ దేవాదాయశాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలను భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఉత్సవాలను స్వామివారి విశిష్టతకు అనుగుణంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. సెప్టెంబర్ 7 నుంచి 27వ తేది వరకు కాణిపాకం వరసిద్ధి వినాయకుని ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. దక్షిణాదికి చెందిన నాలుగు భాషల్లో ఉత్సవాల పోస్టర్లును రూపొందించారు. వీటినే మంత్రి ఆనం నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ కమీషనర్ సత్యనారాయణ, పూత్తలపట్టు ఎంఎల్‌ఏ మురళీమోహన్, అదనపు కమీషనర్

రాంచంద్రమోహన్, కాణిపాకం దేవాలయం కార్యనిర్వాహణాధికారి వాణి చిత్తూరు జిల్లాకు చెందిన వేదపండితులు, నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల బదలీల గడువును పొడిగించిన ప్రభుత్వం

విజయవాడ,ఆగస్టు 30,ప్రభాతవార్త ప్రతినిది:ఉద్యోగుల బదిలీలు చేపట్టేందుకు మరో 15 రోజుల పాటు గడువును పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సెప్టెంబరు 15 వరకు బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సెప్టెంబరు 16 నుండి బదిలీలపై మళ్ళీ నిషేధం అమల్లోకి వస్తుందని స్పష్టం చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

ఇప్పటికీ ప్రభుత్వ శాఖలు బదిలీల విధివిధానాలను రూపొందించుకోకపోవడంతో గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## పరిశ్రమలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి : సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిలో కీలకమైన విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్(వీసీఐసీ)లో ఏర్పాటవుతున్న వివిధ పరిశ్రమలకు అవసరమైన భూమి,మౌలిక సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఆయనఅధ్యక్షతన వీసిఐసీ 5వ స్టీరింగ్ కమిటీ సమావేశం సచివాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ 'కారిడార్‌లో రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేయాలని, పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. నెలవారీ ప్రణాళికతో ఎప్పటికప్పుడు సమీక్షించాలని, భౌతిక ఆర్థిక లక్ష్యాల ప్రగతి నివేదికలను సిద్ధం చేసి పంపాలని, ఈ ప్రాజెక్ట్ రుణాన్ని సమకూర్చిన ఆసియా అభివృద్ధి బ్యాంకుకు ఆ నివేదికలను పంపాల్సి ఉందన్నారు. అప్పుడే మిగిలిన నిధులు విడుదలవుతాయని ఆయన పేర్కొన్నారు. వీసీఐసీ ప్రాజెక్ట్ పురోగతిని పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.

## బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సాఫీగా గ్యాలరీల్లోకి ప్రవేశ నిష్క్రమణ మార్గాలు



**తిరుమల,ఆగస్ట్ 30ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తులు వాహనసేవల వీక్షణకు సాఫీగా గ్యాలరీల్లోకి చేరుకునేలా ద్వారాలు ఏర్పాటు ఉండాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. అక్టోబర్ 4నుండి 12వతేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు వాహనసేవల్లో పాల్గొనేలా భక్తులు మాఢవీధుల్లో లోపలకు, వెలుపలకు వెళ్ళేలా మార్గాలను పరిశీలించారు. గ్యాలరీల్లో వేచివుండే భక్తులకు భద్రత, తాగునీరు, అన్నప్రసాదాలు, అల్పాహారం అందించేలా చూడాలన్నారు. ఇందుకు అవసరమైన శ్రీవారిసేవకులను సిద్ధం చేసుకోవాలన్నారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, సౌకర్యాలపై శుక్రవారం మధ్యాహ్నం తిరుమలలోని ఆలయ మాఢవీధులను టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపు ఎస్పీ వెంకట్రావు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, టిటిడి సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 సత్యనారాయణ , విఎస్ఒ అల్లం సురేంద్ర, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి పరిశీలించారు. ఆలయముందు తూర్పుమాఢవీధిలో వాహన మండపం నుండి దక్షిణమాఢవీధిలోకి భక్తులు సులభంగా చేరుకునేలా మార్గాలను పరిశీలించారు. సూచనలు చేశారు. భక్తులకు టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ, పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## తిరుమలలో క్యాంటీన్ సబ్‌లీజ్‌పై విచారణను సెప్టెంబర్4కు వాయిదా వేసిన హైకోర్టు

**విజయవాడ,ఆగస్టు 30,ప్రభాతవార్త ప్రతినిది:** తిరుమలలో క్యాంటీన్ నిర్వహణకు ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ అనుమతి పొందింది. దానిని సబ్‌లీజుకిచ్చేందుకు నిర్ణయం తీసుకుని టెండర్స్ ఆహ్వానించింది. తిరుమలలో క్యాంటిన్ నిర్వహణనుఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థకు టీటీడీ అనుమతించిందని,, దానిని తిరిగి సబ్‌లీజుకు ఇవ్వబోతున్నారంటూ సికింద్రాబాద్‌కు చెందినసురవం ప్రతాప్‌రెడ్డి ఏపీ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. పిటీషనర్ తరపు న్యాయవాది పీఆర్‌కే అమరేంద్రకుమార్ వాదనలు వినిపించారు. మూడో పక్షానికి సబ్‌లీజ్ ఇచ్చేందుకు పర్యాటకాభివృద్ధి సంస్థ గత జులైలో ప్రకటన జారీ చేసిందని, సబ్‌లీజ్‌పై నిషేధం ఉందని హైకోర్టు దృష్టికి తెచ్చారు. దీన్ని పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం పూర్తి వివరాలు సమర్పించాలని ఈఓను ఆదేశించింది. టెండర్ పిలవడాన్ని హైకోర్టు ఆక్షేపించింది. సబ్‌లీజు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తూ, పూర్తి వివరాలు సమర్పించాలని టీటీడీ ఈవోను ఆదేశించింది. విచారణను సెప్టెంబరు 4కు వాయిదా వేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈ ఉత్తర్వులిచ్చింది.

## బ్రహ్మోత్సవాలకు చీఫ్ సెక్రటరీ నీరబ్‌కు ఆహ్వానం

**కాణిపాకం, ఆగస్టు 30 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను ఆహ్వానిస్తూ గురువారం రాత్రి దేవస్థానం తరపున ఆహ్వానపత్రాలను అందజేశారు. దేవస్థానంలో సెప్టెంబర్ 7 నుండి 27 వరకు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు 21 రోజుల పాటు జరుగనున్నాయి. అమరావతిలోని సచివాలయంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, దేవాదాయశాఖ కమీషనర్ సత్యనారాయణ, కాణిపాకం ఆలయ ఈఓ కె.వాణిలు స్థానిక టీడీపీ నాయకులతో కలసి చంద్రబాబును



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను బ్రహ్మోత్సవాలకు ఆహానిస్తూ ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీ, కమీషనర్ సత్యనారాయణ, ఈఓ వాణిలు

కలసి బ్రహ్మోత్సవాలకు సీఎస్‌ను ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రాలను అందజేశారు. అనంతరం దేవస్థానం తరపున అర్చకులు, వేపదండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటాన్ని, శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ మణినాయుడు, మాజీ సర్పంచ్ మధుసూధన్‌రావు, ఐరాల మండల టీడీపీ అధ్యక్షుడు గిరధర్‌బాబు, నాయకులు హేమాద్రినాయుడు, నరసింహులునాయుడు, హరిబాబునాయుడులతో పాటు ఆలయ అర్చకులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం మీదుగా తూర్పుకు పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 30 ప్రభాతవార్త** రానున్న పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రజలు సౌకర్యార్థం రైల్వే శాఖ తూర్పు ప్రఖ్యాత పట్టణాలైన విశాఖపట్నం-చెన్నై-విశాఖపట్నం మధ్య హుబ్లీ-షాలిమార్-హుబ్లీల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడపడంతోపాటు, మరిన్ని రైలు సర్వీసులను పొడిగించిటన్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి చెన్నై ఎగ్మోర్‌ల మధ్య తిరిగే నెంబర్ సెప్టెంబర్ 07 నుంచి నవంబర్ 30 వరకు ప్రతి శనివారాల్లో సాయంత్రం 7:00 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8:45 గంటలకు చెన్నై ఎగ్మోర్‌కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చెన్నై ఎగ్మోర్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08558 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 08 నుంచి డిసెంబర్ 01 వరకు ప్రతి ఆదివారం ఉదయం 10:30 గంటలకు చెన్నై ఎగ్మోర్ నుంచి బయల్దేరి, అదే రోజు రాత్రి 10:35 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, తుని, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు స్టేషన్లలో నిలుస్తాయి.

**హుసబ్లీ-షాలిమార్-హుబ్లీ ప్రత్యేక రైళ్లు :** హుబ్లీ నుంచి షాలిమార్ వెళ్లే ప్రత్యేక రైలు సెప్టెంబర్ 07 నుంచి నవంబర్ 09 వరకు ప్రతి శనివారాల్లో రాత్రి 9:35 గంటలకు హుబ్లీ నుంచి బయల్దేరి, బళ్లారి 02:10/15, విజయవాడ ఆదివారం మధ్యాహ్నం 12:25/35, భద్రక్ సోమవారం తెల్లవారుజామున 4:38/40, షాలిమార్‌కు అదే రోజు ఉదయం 10:00 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో షాలిమార్ నుంచి హుబ్లీ వెళ్లే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 09 నుంచి నవంబర్ 11 వరకు ప్రతి సోమవారం మధ్యాహ్నం 12:15 గంటలకు బయల్దేరి భద్రక్ సాయంత్రం 4:38/40, విజయవాడ మంగళవారం ఉదయం 7:45/55, బళ్లారి సాయంత్రం 6:45/50, హుబ్లీకు అదేరోజు రాత్రి 11:55 గంటలకు చేరుకుంటుంది.

**పలు రైళ్ల పొడిగింపు :** విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 08579 ప్రత్యేక రైలు సర్వీసును సెప్టెంబర్ 04 నుంచి నవంబర్ 27 వరకు, సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08580 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 05 నుంచి నవంబర్ 28 వరకు పొడిగించారు. విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 08583 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 02 నుంచి నవంబర్ 25 వరకు పొడిగించారు. తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08584 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 03 నుంచి నవంబర్ 26 వరకు పొడిగించామన్నారు. పొడిగించిన ఈ రైళ్లు మార్గ మధ్యంలో ప్రస్తుతం నిలుస్తున్న రైల్వే స్టేషన్‌లలో యధావిధిగా నిలుస్తాయని రైల్వే వర్గాలు తెలిపాయి.

# రైలు పట్టాలకు బలిచేసిన ప్రేమపాశం ప్రేయసిని రక్షించి ప్రియుడు ఆత్మహత్య

**పాలకొల్లు,నరసాపురం,ఆగష్టు 30 ప్రభాతవార్త.** పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు సమీపంలోని రైల్వే ట్రాక్‌పై ప్రేమజంట ఆత్మహత్య విషాదంగా ముగిసింది. ప్రేయసి, ప్రియుడు ఆత్మహత్య చేసుకుందామని నిర్ణయించుకున్నారు. అయితే మృత్యకౌగిటిలోకి వెళ్ళే క్షణంలో ప్రియుడు తన ప్రేమను మరోసారి నిరూపిచుకుని అనంతలోకాలకు చేరుకున్నాడు. రైలు మీదకు వచ్చే సమయంలో ప్రేయసిని పట్టాల పైనుండి బలంగా బయటకు గెంటాడు మరుక్షణం అతను విగతజీవుడయ్యాడు. ప్రేయసి మృత్యువుతో పోరాడుతోంది. సాధారణంగా ప్రేమించలేదనో తన ప్రేమను కనికరించి పెళ్లి చేసుకోలేదనో కక్షకట్టి కంఠాన్ని కోస్తున్న ఈరోజుల్లో మృగాలలో కూడా మగాడు వున్నాడని ప్రియుడు రాజేష్ చాటిచెప్పాడు. పాలకొల్లు రైల్వే ట్రాక్‌పై గత రాత్రి భీమవరం సమీపంలోని దుర్గాపురానికి చెందిన వెన్నెల రాజేష్, పాలకోడేరు మండలం



చికిత్సపొందుతున్న సత్యశ్రావణి

ఎస్. కొండేపాడుకు చెందిన శీతల సత్యశ్రావణి గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఇద్దరు భీమవరంలోని ప్రైవేట్ మాల్‌లో పనిచేస్తున్నారు. రాజేష్‌కు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం కానీ రాజేష్ శ్రావణిల మధ్య గాఢమైన ప్రేమ నెలకొనడం పెళ్లికి పరిస్థితి అనువుగా లేకపోవడం కుటుంబాల మధ్య సంఘర్షనకు దారితీస్తుందని మృత్యువును సమాధానంగా ఎంచుకున్నారు. ఇరువురు కలిసి ద్విచక్ర వాహనంపై పాలకొల్లు వచ్చి సమీపంలో రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యకు సిద్ధమయ్యారు కానీ కొద్దిసేపటికి ప్రియురాలు సత్యశ్రావణి స్పృహలోకి వచ్చి రక్తపు మడుగులో వున్న రాజేష్‌ను చూసి బావురమంది. శ్రావణీని చూసిన స్థానికులు అంబులెన్స్‌కు, పోలీసులకు సమాచారం అందించారు. ఆమె తలపై బలమైన గాయం తగలడంతో పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స జరిపి అనంతరం మెరగైన వైద్యంకోసం తణుకు పంపినట్లు ఆస్పత్రి సూపరింటెండ్ రవికుమార్ తెలిపారు. శ్రావణి చెవి నుండి రక్తం రావడంతో సిటీ స్కాన్ చేయివల్సిన అవసరం ఉందని తెలిపారు. పాలకొల్లు, భీమవరం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# విఘ్నేశ్వరుని పండగకు సిద్ధమౌతున్న శ్రీకాళహస్తి

**శ్రీకాళహస్తి, ఆగస్టు 30 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పట్టణం వినాయక చవితి సంబరాలకు సిద్ధమౌతుంది. సెప్టెంబర్ 7న జరిగే ఉత్సవాలకు దక్షిణ కైలాసం చక్కగా ముస్తాబౌతుంది. శ్రీకాళహస్తిలోని మూల మూలల్లోనూ, నాలుగుమాడావీధుల్లోనూ వినాయచవితి సంబరాలకు భారీ ఎత్తున వినాయక చవితి సంబరాలు నిర్వహించాలని నిర్వాహాకులు నిర్ణయించారు. శ్రీకాళహస్తి పట్టణంలో హైదరాబాదు తరహాలో వినాయక చవితి సంబరాలు భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించుటకు ఉత్సాహం చూపుతున్నారు. ఏర్పాట్లలో యువకులు చురుగ్గా చందాలు వసూలు చేసుకూంటూ ఏర్పాట్లలో తలమునలకయ్యారు. పరిచయాలున్న చోట్లల్లా వసూలు చేసుకుంటున్నారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో పండగలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అంతేకాక పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో దేవస్థానమే నెల నెలా ఒక్కొక్క ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ హిందూ పండగలకు సంబంధించి ఈ తరం వారికి అవగాహన కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత 25 సంవత్సరాలుగా వినాయకచవితి సంబరాల్ని హైదరాబాదును మరిపించే విధంగా నిర్వహిస్తున్నారు. ఇందులో ప్రధానంగా పట్టణ నడిబొడ్డులోని బేరివారి మండపం, పెండ్లి మండపం వద్ద ప్రత్యేక కమిటీలుగా ఏర్పడి యువకులు నాలుగుమాడావీధుల్లోని వ్యాపారస్తుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు. చవితి సంబరాలు 5 నుంచి 11 రోజులు నిర్వహించటం ఆనవాయితిగా మారింది. అంతేకాక పట్టణంలోని సుమారు వంద చోట్ల వినాయక విగ్రహాల్ని ఏర్పాటు చేసి మూడు, ఐదు, ఏడు రోజులు సంబరాలు జరిపి నిమజ్జనం చేయటం జరుగుతుంది. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా ప్రైవేటు వ్యక్తులు తాము వసూలు చేసిన మేరకు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అంతేకాక పట్టణంలో నెలకొన్న పరిస్థితి దృష్ట్యా గతంలో 'వినాయక చవితి సంబరాల నిర్వహణ' కమిటి ఏర్పాటు చేశారు. బేరి వారి మండపం వద్ద లోకకళ్యాణార్థం హోమాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ ఏడాది ఇక్కడ మట్టి వినాయక ప్రతిమను బెంగుళూరు నుంచి తెప్పిస్తున్నారు. ఇక పెండ్లిమండపం వద్ద ప్రత్యేకంగా వినాయకుని రూపాన్ని ఏర్పాటుకు రూపకల్పన చేస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోనూ, నియోజకవర్గంలో సుమారు 200చోట్ల వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి సంబరాలు నిర్వహిస్తారు. ఈ మేరకు వీధి వీధికి వినాయక చవితి నిర్వహణకు, వినాయకుని ప్రతిమను ప్రతిష్ఠించుటకు పందిళ్ళు సిద్ధమౌతున్నాయి. వినాయక చవితి సందర్భంగా నాలుగుమాడావీధుల్లో వెలసిన నవసంధి వినాయక ఆలయాలకు శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సారె అందించే సంప్రదాయం ఉంది. హిందువులకు మొదటి పండగ పిళ్ళారి పండుగ కాబట్టి యువకులు అనందోత్సాహాలతో నిర్వహించుటకు పరుగులు తీస్తున్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమలలో 12వేల మొక్కలు నాటడం లక్ష్యం

### - వనమహోత్సవంలో టిటిడి ఇఒ,అదనపు ఇఒ



**తిరుమల,ఆగస్ట్ 30ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలంఅడవుల్లోని సప్తగిరులపై 12వేల మొక్కలు నాటడం లక్ష్యంగా తీసుకున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. టిటిడి అటవీవిభాగం పరిధిలో 2వేలు, రిజర్వుఫారెస్ట్ ప్రాంతంలో 12వేల మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న "వనమహోత్సవం" కార్యక్రమంలో శుక్రవారం ఉదయం తిరుమలలోని హరి సదన్ వద్ద మానుసంపంగి స్థలవృక్షం మొక్కలు టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నాటారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ తిరుమలలో "సీడ్ బౌల్ కాన్సెప్ట్"ద్వారాఆదునిక సాంకేతికతను ఉపయోగించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని శాశ్వతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. టిటిడి ఆయుర్వేద కళాశాల, ఆస్పత్రి ఉన్నందున ఈ సంస్థలకు అవసరమైన ఔషధమొక్కలను ప్రత్యేకంగా తిరుమలలోని కాటేజీల సమీపంలో అభివృద్ధి చేస్తామన్నారు. తిరుమలలో టిటిడి అటవీశాఖ ఆద్వర్యంలో వందలాదిమానుసంపంగి, చందనం, సీతా అశోక మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిసిఎఫ్ శ్రీనివాసులు, డిప్యూటీ ఇఒలు భాస్కర్, ఆశాజ్యోతి, ఆరోగ్యఅదికారి డాక్టర్ మధుసూదన్ పాల్గొన్నారు.

## టిటిడికి 16 ద్విచక్రవాహనాలు విరాళం



**తిరుమల,ఆగస్ట్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి అవసరమైన రవాణాకు దాత 16 ద్విచక్రవాహనాలను విరాళంగా అందించారు. చెన్నైకి చెందిన టివిఎస్ మోటార్స్ ఎండి వేణుసుదర్శన్ శుక్రవారం 15 విద్యుత్ ద్విచక్రవాహనాలు, 1 సాధారణ వాహనం 22లక్షలు రూపాయలు విలువైనవి సంస్థ తరపున టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్యచౌదరికి అందజేశారు.

## అందరికీ మంచి జరగాలి : న్యాయమూర్తి జస్టిస్ రాకేశ్‌కుమార్

**తిరుమల, ఆగస్ట్ 30ప్రభాతవార ప్రతినిధి:** తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు న్యాయమూర్తి జస్టిస్ రాకేశ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి స్వామి వారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు అందజేశారు.



## శ్రీవారి దర్శనంతో మనసు ఆనందం - ప్రముఖులు ఆకాంక్ష





**తిరుమల,ఆగస్ట్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉంటుందని పలువురు ప్రముఖులు సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి జనార్దన్‌రెడ్డి, సుడిగాలి సుదీర్, మారుతినగర్ సుబ్రమణ్యం చిత్రం బృందం, మాజీ కేంద్రమంత్రి మునియప్ప తదితరులువేర్వేరుగా విఐపి బ్రేక్‌లో శ్రీవారి ఆలయంలోనికి చేరుకున్నారు.

మూల విరాట్టును దర్శించుకుని ఆశీస్సులందు కున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందు కున్నారు. ఆలయంలోపల స్వామివారి దర్శనం బాగా జరిగిందని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి


**తిరుమల,ఆగస్ట్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలంగాణా ఎంపి జి.నగేశ్ తెలిపారు. సకాలంలో వర్షాలుకురిసి రైతాంగం ఆనందంగా ఉండాలన్నారు. శుక్రవారం ఉదయం ఆయన ఐపి బ్రేక్‌లో శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## హామీలు అమలుచేయకపోవడం చంద్రబాబుకు అలవాటే

### మళ్లీ సిఎంగా జగన్ వస్తాడు, మాజీమంత్రి మేరుగ నాగార్జున

**తిరుమల,ఆగస్ట్ 30ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో ప్రజలు మళ్ళీ వైసిపిని గెలిపించి, ముఖ్య మంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని చేయాలని చూస్తున్నారని మాజీమంత్రి మేరుగనాగార్జున సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇచ్చిన మాట తప్పని నాయకుడు జగన్‌అని, ఇప్పటికే ఎన్‌డిఎ కూటమి టిడిపి ప్రభుత్వం



ప్రజలకు హామీలు నెరవేర్చ కుండా మాటతప్పారని ఆయన ఆరోపించారు. హామీలు అమలుచేయలేకపోవడం, మాట మార్చ డం చంద్రబాబుకు అలవాటేనని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజలు రెండునెలల పాలనలోనే విసిగిపోయారన్నారు. తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని దేవుడ్ని ప్రార్థించినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.14/VMC/CDB/2024-25, Dt.30-08-2024
Repairs, Roads, Water supply, UGD lines, sewer pumping main(Total 30 works)-Est. Amount.536.33 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.
S/d-
For COMMISSIONER

# వంశపారంపర్య ధర్మకర్తలతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



సచివాలయం,ఆగస్టు 30,ప్రభాతవార్త : దేవాలయాల ఖ్యాతిని ఇనుమడింపచేసేలా వంశపారంపర్య ధర్మకర్తల పనితీరు ఉండాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచించారు. శుక్రవారం అమరావతి లోని సచివాలయంలో మంత్రి రామనారాయణ రెడ్డి పలు ఆలయాల వంశపారంపర్య ధర్మకర్తలను కలిశారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయాల వైభవ పరిరక్షణకు వంశపారంపర్య ధర్మకర్తలు కృషిచేయాలని ఈ సందర్భంగా మంత్రి రామనారాయణరెడ్డి కోరారు.

ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఆయన వివరించారు. దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్. సత్యనారాయణ, అదనపు కమీషనర్ రామచంద్రమోహన్, పలువురు వంశపారంపర్య ధర్మకర్తలు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవార వ్రతం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 30, ప్రభాత'వార్త' :** శ్రావణమాసం 4వ శుక్రవారం సందర్భంగా దుర్గమ్మ ఆలయం భక్తులరద్దీతో కిటకిటలాడింది. దుర్గమ్మవారికి నిర్వహించే సుప్రభాతం, లక్షకుంకుమార్చన, శాంతికళ్యాణం, చండీహోమం, శ్రీచక్రనవణార్చన, ఖడ్గమాలార్చన తదితర పూజాదికాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**- అమ్మవారి అన్నప్రసాదం పరమాద్భుతం:** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న శాశ్వత అన్నదానంలో దేవస్థానం వారు వడ్డిస్తున్న భోజన పదార్థాలు బాగున్నాయంటూ భక్తజనం ఇఓ కెవెస్ రామారావుకు శుక్రవారం తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిర్వహించే నిత్యాన్నదానంలో భక్తులకు పెద్దఎత్తున అన్నదానం జరగటానికి వీలుగా, శ్రీ అమ్మవారి దర్శనానికి వచ్చిన ప్రతి భక్తుడు శ్రీ అమ్మవారి భోజన ప్రసాదాన్ని స్వీకరించేలా ఇఓ చర్యలు తీసుకున్నారు. ఇప్పటివరకు మహామండపం లోని 2వ అంతస్తులో మాత్రమే నిర్వహిస్తున్న అన్నదానంను మొదటి అంతస్తులో కూడా ఇఓ చొరవ తీసుకుని ఏర్పాటు చేయడంతో భక్తులకు క్యూలో నిలుచోవాల్సిన సమయం తగ్గిపోయి ఎక్కువమందికి త్వరత్వరగా భోజన ప్రసాదం అందిస్తున్నారు. దీంతో భక్తజనం ఆనందం చెందారు. ఇఓ ఈ సందర్భంగా అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులను స్వయంగా కలిసి పరిశీలించి వారితో ముచ్చటించారు. నాణ్యత, రుచి వివరాలపై భక్తులు స్పందిస్తూ చాలా బాగున్నాయంటూ కితాబునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నప్రసాదం ఏఇఓ పి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**- నిత్యాన్నదాన పథకానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే శాశ్వత అన్నదాన పథకానికి విజయవాడకు చెందిన చక్రాతి చెన్నకేశవరావు, సన్ఆఫ్ రామారావు, తమ కుటుంబసభ్యులతో కలిసి రు.1,01,116ల విరాళాన్ని శుక్రవారం అందించారు. గుంటూరుకు చెందిన దాసరి కస్తూరి, కుటుంబసభ్యులు రు.5లక్షల విరాళాన్ని దుర్గమ్మవారి శాశ్వత అన్నదాన పథకానికి అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మ ప్రసాదం,



వజ్రాల సత్తును కానుకగా అందించిన దాతలు.

వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

**- ప్రవచనామృతంతో అలరింపు:** దుర్గమ్మ ఆలయంలో ధర్మంపథంలో భాగంగా కళావేదికపై శుక్రవారం కొవ్వూరుకు చెందిన యనమండ్ర శ్రీనివాస శర్మ అందించిన ప్రవచనామృతం భక్తజనాన్ని అలరించింది. దేవి తత్త్వం ప్రధానాంశంగా శ్రీ అమ్మవారి అవతారాల విశేషం, దుర్గమ్మవారి వైభవం, భక్తజనాన్ని దుర్గమ్మ రక్షించిన తీరును వర్ణిస్తూ ఆద్యంతం అద్భుతరీతిలో వివరిస్తూ ప్రవచాన్ని అందించారు.

**- దుర్గమ్మకు బంగారు వజ్రాల సత్తు కానుక:** దుర్గమ్మ వారి అలంకారం కోసం వజ్రాలతో కూడిన బంగారు సత్తును విజయవాడకు చెందిన ప్రత్యూష గొట్టిపాటి, వారి కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం కానుకగా అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

# రాష్ట్రంలో పలువురికి నాన్‌కేడర్ ఎస్పీలు, ఎస్పీలుగా పదోన్నతులు

విజయవాడ, ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో పలువురికి నాన్‌కేడర్ ఎస్పీలుగా పదోన్నతులు లభించాయి. ఆ మేరకు హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేసారు. ఏఎస్పీలుగా ఉన్న ఏడుగురికి నాన్ కేడర్ ఎస్పీలుగా పదోన్నతులు లభించాయి. ఎం. కృష్ణమూర్తి నాయుడు. శోభామంజిరి, బి. ప్రసాదరావు, వర్మ, సోమశేఖర రావు, కేవీఆర్కే ప్రసాద్, రాజశేఖర్‌రావుకు పదోన్నతులు లబించాయి.

ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీగా ఎం, కృష్ణమూర్తి నాయుడికి పదోన్నతి లభించింది. ఆర్టీసీ ఎస్పీగా శోభామంజరి, విజిలెన్స్ ఎస్పీగా ప్రసాదరావు, మెరైన్ ఎస్పీగా వర్మ, కాకినాడ మూడో బెటాలియన్ కమాండెంట్‌గా సోమశేఖరరావు, ఏపీ ట్రాన్స్‌కో విశాఖ ఎస్పీగా కేవీఆర్కే ప్రసాద్, ఏసీబీ ఎస్పీగా రాజశేఖరరావు,

సీఐడీ ఎస్పీగా చక్రవర్తి పదోన్నతులు పొందారు. 32మంది డీఎస్పీలకు నాన్‌కేడర్ ఏఎస్పీలుగా పదోన్నతులు లభించాయి.

# చెట్లను పెంచి ఆయుష్షు వృద్ధి చేసుకోండి!

## జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర



వనమహోత్సం కార్యక్రమంలో మొక్కలు నాటుతున్న జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, బాలికల గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు.


**జగ్గయ్యపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త :** సమాజంలోని సకల జీవరాశికి అవసరమైన ఆక్సిజన్ సక్రమంగా అందాలంటే, కాలుష్యం బారినుండి కాపాడుకోవాలంటే చెట్లను పెంచి తద్వారా ఆయుష్షును వృద్ధి చేసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, కోదాడ రోడ్‌లోగల తిరంగ పార్కులోని 150 అడుగుల ఎత్తున ఎగురుతున్న జాతీయ జెండా ప్రాంగణాల్లో వనమహోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో చైర్మన్ రాఘవేంద్ర ముఖ్యఅతిధిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతికి మనం ఎంతగా సహకరిస్తే అది అంతగా మనకు ఉపకరిస్తుందన్నారు. మొక్కలు నాటటమే కాకుండా వాటిని నిత్యం సంరక్షిస్తూ అవి పెద్దవి అయ్యేవరకు బాధ్యత వహించాలని సూచించారు. కాగా కార్యక్రమంలో

మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత, వైఎస్ఆర్‌సిపి నేతలు కాశీ కిషోర్, చిరంజీవి, అటవీశాఖ అధికారులు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరి ఎటిఎంలో చోరీ

**చంద్రగిరి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** స్థానిక కొత్తపేట బస్టాండ్ వద్ద ఓ కాంప్లెక్స్‌లో గల ఎస్‌బిఐ ఏటిఎంలో గురువారం రాత్రి చోరీ జరిగింది. దీంతో ఎస్పీ సుబ్బరాయుడు ఇక్కడికి చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. చోరీ కేసును ఛేదించేందుకు ఎస్పీ రెండు టీమ్‌లను ఏర్పాటు చేశారు. ఎస్‌బిఐ అధికారుల ఫిర్యాదు మేరకు.. శుక్రవారం క్రైమ్ డిఎస్పీ రమణకుమార్, లా అండ్ ఆర్డర్ అడిషినల్ ఎస్పీ నాగభూషణరావు, సిఐ రామయ్య ఏటిఎం వద్దకు చేరుకుని పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తి సెక్యూరిటీ దుస్తులు ధరించి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. ఏటిఎం లాకర్‌ను పగులగొట్టి చోరీకి పాల్పడినట్లు భావిస్తున్నారు. క్లూస్ టీమ్ ఏటియం వద్ద వేలిముద్రల నమూనాలను సేకరించి వెళ్ళారు. రూ.39 లక్షలు దోచుకుపోయినట్లు తెలిసింది.

# 'రాగం-తానం,పల్లవి'ని ఆవిష్కరించిన సుద్దాల అశోక్ తేజ



**విజయవాడ, ఆగస్టు30, ప్రభాతవార్త ప్రతినిధి:** సామాజికంశాలను సృజిస్తూ చేసే ప్రతిరచన జనాన్ని కదిలిస్తూందని జాతీయ చలన చిత్ర అవార్డు గ్రహీత సుద్దాల అశోక్‌తేజ అన్నారు. స్థానిక ఐలాపురం సమావేశ ప్రాంగణంలో డాక్టర్ ఎం, ప్రభాకర్ చలన చిత్ర సాహితవేత్తల. రచయితల, సంగీత దర్శకుల జీవనంశాలపై రచించిన "రాగం-తానం, పల్లవి" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఎంతో లబ్దప్రతిష్టులను అక్షరాల్లో బందించి, మంచి వ్యాసాలు రాయడం అభినందనీయమన్నారు. మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ అధ్యక్షుడు కలిమికొండ సాంబశివరావు(కలిమిశ్రీ), జనసేన సాహిత్య విభాగం నాయకుడు మహేశ్వరరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యాసంస్థలపై నిర్లిప్తత, కాలేజీలపై పర్యవేక్షణ లోపం

## మాజీ సిఎం జగన్



**విజయవాడ, ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిపక్షాల బురదజల్లుడు వ్యవహారాలు, రెడ్‌బుక్ రాజ్యాంగం అమల్లో ప్రభుత్వం పెద్దలు, యంత్రాంగమంతా మునిగిపోయి పాలన గాలికొదిలేసారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి "ఎక్స్" వేదికగా ఆరోపించారు. ఈ కూటమి ప్రభుత్వం పాలనాపరమైన అలసత్వం కారణంగానే విద్యావ్యవస్థలన్ని దెబ్బ తిన్నాయన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలపై నిర్లిప్తత, కాలేజీలపై పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందన్నారు. గుడ్లవల్లేరులో ఆడపిల్లల హాస్టళ్లలో రహస్య కెమెరాలు పెట్టడం దారుణమన్నారు. విద్యార్థినిలు ఈ అంశాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకుని వెళ్ళినా, సామాజిక మాధ్యమాల్లో పోస్టింగులు పెట్టినా స్పందించకపోవడం అత్యంతదారుణమన్నారు. విద్యార్థినీలు ఆందోళన దిగినా చాలా ఆలస్యంగా స్పందించారన్నారు. ముఖ్యమంత్రి విద్యాశాఖా మంత్రి కావడంతో అసలు ఏమీ జరుగలేదన్నట్టుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. పిల్లలకు నాణ్యతతో, రోజు మెనూతో పెట్టే మధ్యాహ్నం భోజనం, గోరుముద్ద పథకాన్ని అత్యంత ఘోరమైన కార్యక్రమంగా మార్చేశారన్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటీతో పాటు, ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో కలుషితాహారం కారణంగా వందల మంది విద్యార్దులు అనారోగ్యం పాలవు తున్నారన్నారు. వీటిపై ప్రభుత్వ స్పందన అత్యంత దారుణంగా ఉందన్నారు.

# శుక్రవారం నమాజ్‌కు ఇచ్చే రెండు గంటలు బ్రేక్ రద్దు

## అసోం సిఎం హిమంతబిశ్వశర్మ

**దిస్పూర్, ఆగస్టు 30:** అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ మరో సంచలన నిర్ణయం ప్రకటించారు. రాష్ట్ర అసెంబ్లీలో ప్రతి శుక్రవారం రెండుగంటల పాటు ఇచ్చే నమాజ్ విరామం రద్దుచేస్తున్నట్లు శుక్రవారం అసెంబ్లీలో ప్రకటించారు. సభా కార్యక్రమాల ఉత్పాదకతను పెంచడంతోపాటు వలసకాలం నాటిపద్దతులను తొలగించేందుకు ఈనిర్ణయం ప్రకటించామని ఆయన అన్నారు.

కాలం చెల్లిన జుమ్మా విరామాన్ని రద్దుచేసేందుకు మద్దతు ఇచ్చిన అసెంబ్లీ స్పీకర్ ఇతర శాసనసభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీలో శుక్రవారం అనుసరించే రెండు గంటల విరామ సమయాన్ని 1937లో ముస్లిం లీగ్‌కు చెందిన సయ్యద్ సాదుల్లాప్రవేశపెట్టారు. కాగా ఇందుకు ముస్లిం వివాహాలు, విడాకులను తప్పనిసరిగా రిజిస్టర్‌చేయాలనే బిల్లును కూడా హిమంత్‌బిశ్వశర్మ ప్రభుత్వం ఆమోదించారు.

# శరవేగంగా సికిందరాబాద్ స్టేషన్ ఆధునీకరణ

## విమానాశ్రయంలా రైల్వేస్టేషన్ అభివృద్ధి

## 2025లోగా పునర్నిర్మాణం పూర్తి

## రూ. 700 కోట్లతో త్వరితగతిన పనులు

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 30, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పునరాభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. రైళ్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలుగకుండా దశలవారిగా రైల్వే స్టేషన్ ఆధునికరణ పనులు చేపడుతున్నారు. రాబోయే 40 యేళ్ల వరకు ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా మౌళిక సదు పాయాల కల్పనకు రైల్వే శాఖ అభివృద్ధి పనులను చకచకా చేపడుతున్నారు. గత ఏప్రిల్ 8న ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈ భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఎప్పటికప్పుడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రైల్వేశాఖ సహాయ మంత్రి రవణీత్ సింగ్, దక్షిణ మధ్యరైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్, ఇతర సీనియర్ రైల్వే అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారు. తక్కువ సమయంలో ఇప్పటికే 27 శాతం పనులను పూర్తిచేశారు. ఈ ప్రాజెక్టును 2025 చివరి నాటికి పూర్తి చేయా లని లక్ష్యంగా పెట్టుకున్నారు. వేగంగా నిర్ధారిత గడువులోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ స్టేషన్ సుమారు రూ.700 కోట్లతో పునరాభివృద్ధి చేయబడి ఆధునిక నిర్మాణం, ప్రపంచ స్థాయి ప్రయాణికుల సౌకర్యాలు అందించ నున్నారు. ఈ ప్రాజెక్ట విమానాశ్రయాలతో సమానంగా తీర్చిదిద్దుతామని ఇప్పటికే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, రవణీత్‌సింగ్ పేర్కొన్నారు.

**స్టేషన్‌లో 26 లిఫ్టులు ఆధునిక సౌకర్యాలు**

పునరాభివృద్ధి చేస్తున్న ఈ స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు, 2 ట్రావెలేటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం తూర్పు, పశ్చిమ మెట్రో స్టేషన్‌లతోలపాటు బస్‌స్టేషన్‌కు మల్టీమోడల్ కనెక్టివిటీ కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. విశాలమైన రూఫ్ ప్లాజా, ఫలహార శాలలు, వినోద సౌకార్యాలు, రిటైల్ దుకాణాలు ప్రధానంగా స్థానిక ఉత్పత్తులకు ప్రోత్సాహం కల్పిస్తామని అధికారులు వెల్లడించారు.

**ఐకానిక్ స్టేషన్ భవనం**

40 నుంచి 60 సంవత్సరాల మన్నికకు అనుగుణంగా డిజైన్ చేశారు. విశాల మైన రూఫ్ ప్లాజా, రెండు వైపులా భవనాలు, అన్ని ప్లాట్‌ఫాంలను అనుసంధానించే వినోధ సౌకర్యాల ఏర్పాటు. ప్రయాణికుల రద్దీ సాఫీగా సాగేందుకు తగిన పార్కింగ్ సౌకర్యాలు. విడివిడిగా ప్రయాణికుల రాకపోకలకు ద్వారాల ఏర్పాటు. దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలు. సీసీ టీవీల ఏర్పాటు. సౌరశక్తి, నీటీ సంరక్షణ, రీసైక్లింగ్ వంటి ఏర్పాట్లు చేస్తున్నారు.

# హైదరాబాద్ అభివృద్ధికి రూ. పదివేల కోట్లు

## నగర భద్రతలో ప్రైవేటు భాగస్వామ్యంపై డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క హర్షం




బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగిన నేషనల్ ఫిజికల్ సెక్యూరిటీ 2024 సమ్మిట్‌లో పాల్గొన్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క. చిత్రంలో కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** హైదరాబాద్ భద్రతలో ప్రైవేటు భాగస్వామ్యంపై డిప్యూటీసిఎం మల్లు భట్టివిక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధికి పదివేల కోట్ల రూపాయలను కేటాయించామని, ఇది గతంలో జరిగిన కేటా యింపులకన్నా అధికమని ఆయన అన్నారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ ఆడిటోరియంలో శుక్రవారం హైదరాబాద్‌సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ ఫిజికల్ సెక్యూరిటీ 2024 సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటైన యాంటి నార్కొటిక్ బ్యూరో, సైబర్ సెక్యూ రిటీ బ్యూరో విభాగాలు మరింత బలోపేతం అయ్యేందుకు ఎక్కువ నిధులు ఇచ్చామని తెలిపారు. ఈ రెండు విభాగాలు బలోపేతం అవడం వల్ల మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు వీలుంటుందని, ఇదే సమయంలో సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు అవకాశం వుంటుందని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో భద్రత విషయంలో ప్రైవేటు సెక్యూరిటీ సంస్థల పాత్ర ఆమోఘంగా ఉందని ఆయన కొనియాడారు. పోలీసుల వద్ద వున్న గణాంకాల ప్రకారం 15 వేల ఏజెన్సీల ద్వారా నాలుగు లక్షల మంది సెక్యూరిటీ గార్డులు రాష్ట్రవ్యాప్తంగా

ప్రభుత్వరంగ, ప్రైవేటు సంస్థల్లో గార్డులుగా పని చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్ పోలీసు విభాగం ఆధ్వర్యంలో వున్న హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ నగర భద్రతకు తీసుకుంటున్న చొరవను మంత్రి ప్రశంసించారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ అనేక అంశాలపై చేబట్టిన కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని ఆయన కొనియాడారు.

ఇక ప్రైవేటు సెక్యూరిటీ సంస్థలకు మంత్రి భట్టి విక్రమార్క కీలక సూచనలు చేశారు. నిరుద్యోగులను భర్తీ చేసుకుని వారికి కొంతమేర శిక్షణ ఇచ్చిన తరువాత ఉద్యోగాల్లో చేర్చుకుంటున్న తీరు బాగానే వుందని, అయితే వారికి ఒప్పందం మేరకు వేతనాలు ఇవ్వాలని కోరారు. భద్రత విషయంలో పోలీసు విభాగం ప్రైవేటు సెక్యూరిటీ సంస్థలు కలిసి పనిచేయాలని, రాష్ట్రం ఈ విషయంలో దేశంలోనే రోల్ మాడల్‌గా నిలవాలని ఆయన సూచించారు. హైదరాబాద్ నగరం మరింత వేగంగా అభివృద్ధి చెందుతోందని, రాబోయే రోజుల్లో అనేక రంగాల్లో కొత్త పరిశ్రమలు రానున్న నేపథ్యంలో భద్రత కీలకంగా మారనుందని మంత్రి అన్నారు. ఈ క్రమంలో పోలీసు విభాగం ప్రైవేటు సెక్యూరిటీ సంస్థలు కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రైవేటు సెక్యూరిటీ సంస్థలు కూడా టెక్నాలజిని అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు. కాగా సాయంత్రం జరిగిన ముగింపు వేడుకల్లో ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో అనేక ప్రభుత్వ రంగ, ప్రైవేటు సంస్థలకు ప్రైవేటు సెక్యూరిటీ సంస్థలు అందిస్తున్న భద్రతను కొనియాడారు. కార్యక్రమంలో సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డితోపాటు అదనపుకొత్వాల్ విక్రంసింగ్‌మాన్ హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శేఖర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ కల్నల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సహజ వనరుల పునరుద్ధరణ కోసమే హైడ్రా

## మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టీకరణ

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ప్రకృతి ప్రసాదించిన సహజ వనరులను రక్షించుకోకపోతే పర్యావరణ విధ్వంసానికి దారి తీస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు హెచ్చరించారు. నదులు, చెరువులు, వాగులు, అడవులు ప్రతీది మానవాళి మనుగడకు అవసరమైనదే అని ఆయన అన్నారు. శుక్రవారం బంజారాహిల్స్‌లో జరిగిన గృహ పర్యావరణ సంస్థ నిర్వహించిన సదస్సులో ఆయన ప్రసంగించారు.

మనం సాధించిన అభివృద్ధితో పాటు జీవావరుణానికి అపార నష్టం జరుగుతోందని ఇప్పటికే ప్రపంచ దేశాలన్ని గుర్తించాయన్నారు. వేగంగా జరుగుతున్న పర్యావరణ మార్పులను నియంత్రించేందుకు వ్యక్తిగత స్థాయిలో, ప్రభుత్వ పరంగా నియంత్రణ చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. చెరువులు, వర్షపు నీటి నాలాలు, నదులను కాపాడేందుకు సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం హైడ్రా విభాగాన్ని ఏర్పాటు చేసి దిద్దుబాటు చర్యలకు పూనుకుంటోందని వెల్లడించారు. నాలాలు, చెరువులు, ఆక్రమణలకు గురికావడం వల్ల వరద నీటి ముంపు సమస్య తలెత్తుతోందని తెలిపారు. నిర్లక్ష్యం చేస్తేఈ సమస్య మరింత తీవ్ర రూపం దాల్చి పరిస్థితి చేయిదాటి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఫ్యూచర్ సిటీ అత్యాధునిక టెక్నాలజీతో కార్బన్ రహిత నగరంగా రూపొందుతుందని వెల్లడించారు.

ఫ్యూచర్ సిటీఇ సహకారం అందించాల్సిందిగా మహీంద్ర యూనివర్సిటీని కోరామని గృహ సంస్థ కూడా చేతులు కలిపి పర్యావరణహిత నగరానికి దోహదపడాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఇదంతా కొత్త ఉద్యోగాల సృష్టికి, స్థిరమైన అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. నవోదయ విద్యాసమితీ సంస్థలు రూపొందించిన సస్టెయినబుల్ ఇనిషియేటీవ్స్ సంకలనాన్ని మంత్రి ఆవిష్కరించారు. బెంగుళూరు మెట్రో రైల్ ప్రాజెక్టు డైరక్టర్ రాధాకృష్ణ రెడ్డి మాట్లాడుతూ తమ అవసరాలకు తగిన స్థాయిలో పునరుత్పాదక ఇంధనాన్ని సోలార్ ఎనర్జీ రూపంలో తయారు చేసుకుంటున్నామన్నారు. గృహ సంస్థ ప్రతినిధులు సంజయ్ సేథ్, షబానా బస్సీలు ఈ సందర్భంగా ప్రసంగించారు.

# జమ్మూకాశ్మీర్ ఓటర్లు వేర్పాటువాదమా? అభివృద్ధా?

## రెండింటిలో ఏదో ఒకటి ఎంచుకోవాలి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కశ్మీర్ ఒకప్పుడు ఏర్పాటు వాదం, ఉగ్రవాదానికి కేంద్రంగా ఉండేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జమ్మూలో విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ జమ్ముకశ్మీర్‌ను భవిష్యత్తులో అంధకారంలోకి నెట్టేందుకు కుట్ర జరుగుతుందన్నారు.

దీని వెనుక ఎవరు ఉన్నారో అందరికి తెలుసునన్నారు. వారి కుట్రలను బిజెపి ఓడిస్తుందన్నారు. యువత ప్రయోజనాల కోసం మా పార్టీ పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఎన్‌సి ఉపాధ్యక్షులు ఒమర్ అబ్దుల్లా మధ్య పొత్తులో తీవ్రవాదం ఏర్పాటు వాదాన్ని పునరుద్దరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

సమాజంలోని వివిధ వర్గాల ప్రజలతో సంప్రదింపులు జరిపి జమ్ముకశ్మీర్ కోసం బిజెపి మేనిఫెస్టోను సిద్ధం చేస్తుందన్నారు.

సమాజంలోని ప్రతి వర్గానికి సాధికాతర కల్పించాలని బిజెపి భావిస్తుందన్నారు. మేనిఫెస్టోలో మహిళలు, రైతులు, పేదలు అణగారిన వర్గాలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నది

మా ప్రాధాన్యత అన్నారు.

వలస వచ్చిన కశ్మీర్ పండిట్లహక్కులను పునరుద్దరించడం కూడా పార్టీ ఏజెండాలో అగ్రస్థానంలో ఉందన్నారు.

ఈ ఎన్నికలు పాకిస్తాన్ డిజైన్‌లు, పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా జనిగిన మిషన్ అన్నారు.

ఆర్టికల్ 370ని రద్దు చేసిన తరువాత మొదటి అసెంబ్లీ ఎన్నికలు అన్నారు.

31-8Pg5.qxd:31-8Pg5.qxd 1/1/02 5:45 AM Page 1



# మహిళా భద్రత చట్టాలు కఠినంగా అమలు చేయాలి

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** పశ్చిమబెంగాల్ హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో దేశంలో మహిళల భద్రత కోసం ఇంకా ఎంతో చేయాల్సి ఉందని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం తీవ్ర యోచన చేస్తోందని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు. అత్యాచారం వంటి నేరాలకు మరణశిక్ష విధించేలా చట్టాలను సవరించాం. ఆ చట్టాలను కఠినంగా అమలుచేయాలి. దేశంలో మహిళలపై జరుగుతోన్న అఘాయిత్యాలు, నేరాలు చూస్తుంటే ఇంకా చేయాల్సింది ఎంతో ఉందనిపిస్తోంది. మహిళలపై జరుగుతోన్న నేరాలపై కేంద్ర ప్రభుత్వం కఠిన వైఖరిని అవలంభిస్తోంది. ఆ దిశగా కొన్ని రాష్ట్రాలు చిత్తశుద్ధితో వ్యవహరించడంలేదు. ఇటీవల కోల్‌కతాలో జరిగిన ఘటన అమానవీయమైనది అని మంత్రి పోస్టు పెట్టారు. అలాగే తిరువనంతపురంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన రాజ్‌నాథ్ మహిళల భద్రత అంశాన్ని ప్రస్తావించారు. అభివృద్ధిలో స్త్రీల భాగస్వామ్యం తమ ప్రభుత్వంహయాంలో భారీగా పెరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా భేటీ బచావో, భేటీ పడావో కార్యక్రమం గురించి ప్రస్తావించారు. తమ ప్రభుత్వం తీసుకున్న చొరవ వల్ల హర్యానా వంటి రాష్ట్రాల్లో లింగనిష్పత్తిలో మెరుగుదల కనిపించిందని చెప్పారు. స్వాతంత్ర్యం తర్వాత ఈ దేశ అభివృద్ధిలో మహిళలకు తగిన ప్రాధాన్యం లభించలేదు. కానీ ఇప్పుడు ఈ పరిస్థితిలో అనూహ్య మార్పు వస్తోంది. దేశ భద్రతా బలగాల్లో మహిళల పాత్ర పెరుగుతుండటమే అందుకు నిదర్శనం అన్నారు. కొన్ని రోజుల క్రితం బెంగాల్‌లోని ఆర్జీకర్ ఆసుపత్రిలో రాత్రి సమయంలో విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురాలిపై అఘాయిత్యం జరిగింది. ఆ మరుసటి రోజు ఉదయం ఆసుపత్రి సెమినార్ హాలులో అర్ధనగ్నస్థితిలో శవమై కనిపించారు. ఈ కేసులో పోలీసు వాలంటీర్ అయిన నిందితుడు సంజయ్‌రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం ఈ కేసును కోల్‌కతా హైకోర్టు సిబిఐకి బదిలీ చేసింది. దీనిపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని విపక్షాలు, పలు సంఘాలు డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో బెంగాల్ ప్రభుత్వం అత్యాచారాల నిరోధకానికి కొత్త బిల్లు తీసుకురాబోతోంది. కఠిన నిబంధనలతో రూపొందిస్తున్న ఈ బిల్లు ప్రకారం దోషులుగా తేలిన వ్యక్తులకు మరణదండన విధించే అవకాశం ఉంటుందని శాసనసభ వ్యవహారాల మంత్రి సోవన్‌దేబ్‌ఛటోపాధ్యాయ్ వెల్లడించారు. బిల్లును సభలో సమగ్రంగా చర్చించి ఆమోదించడం కోసం సెప్టెంబర్ 2నుంచి అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నట్లు స్పీకర్ బిమన్ బెనర్జీ తెలిపారు.

# కమలాహారిస్ ప్రచారానికి తండ్రి డొనాల్డ్ హారిస్ దూరం?



**వాషింగ్టన్, ఆగస్టు 30:** అమెరికా అధ్యక్ష పదవికి పోటీ పడుతున్న కమలాహారిస్ తరచూ తన తల్లిదండ్రుల గురించి సమావేశాల్లో చెబుతుంటుంది. తనను భయపడకుండా ముందుకువెళ్లమని తండ్రి చెప్పేవాడని ఇటీవల షికాగో డిఎన్‌సి ప్రసంగంలో కూడా పేర్కొంది. ట్రంప్ వంటి వారు తరచూ మార్క్సిస్టు తండ్రి నుంచే కమలా కమ్యూనిజం వంటబట్టించుకొందని విమర్శిస్తుం టారు. వాస్తవానికి శ్వేతసౌధంలో కమలా ఆఫీస్‌కు కేవలం మైలు దూరంలోనే నివాసం ఉం టున్న ఆమె తండ్రి ఒక్కసారి కూడా కుమార్తెను చూడటానికి రాలేదు. తండ్రీ-కుమార్తెల మధ్య దూరం మాటల్లేనంతగా పెరిగిపోయినట్లు తెలుస్తోంది.

**జమైకా నుంచి వచ్చి..** కమలా తండ్రి డొనాల్డ్ జె.హారిస్ 1938లో జమైకాలోని బ్రౌన్స్ టౌన్‌లో జన్మించారు. ఇక్కడే ప్రముఖ గాయకుడు బాబ్ మార్లే కూడా పుట్టాడు. ఆ తర్వాత డొనాల్డ్ హారిస్ లండన్‌కు వెళ్లి విద్యాభ్యాసం చేశారు. తిరిగి కాలిఫోర్నియాకు వచ్చి పిహెచ్‌డి పూర్తి చేశారు. 1962లో బెర్క్‌లీలో తొలిసారి శ్యామలా గోపాలన్‌ను కలిశారు. ఆమె భారత్ నుంచి అక్కడికి వచ్చి కేన్సర్‌పై పరిశోధనలు చేస్తోంది. వారి మధ్య ప్రేమ చిగురించి పెళ్లి చేసుకొన్నారు. వీరికి పుట్టిన తొలి కుమార్తె కమలా, రెండో కుమార్తె మాయా. కమలాకు ఏడేళ్ల వయసులోనే తల్లి శ్యామల, తండ్రి హారిస్‌ల మధ్య తీవ్ర విభేదాలు వచ్చాయి. దీంతో వారు విడిపోయారు. కమలా తల్లి వద్దే కెనడా, ఇల్లినాయిస్‌లో పెరిగారు. ఆతర్వాత కాలిఫోర్నియాకు వలస వెళ్లారు. ఆ తర్వాత నుంచి ఇరువురి మధ్య పెద్దగా సంబంధాలు లేకుండా పోయాయి.

**మైలు దూరంలోనే ఉన్నా మాటలు లేవు..** 1972లో స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో డొనాల్డ్ హారిస్ ఆర్థికశాస్త్ర ప్రొఫెసర్‌గా పనిచేశారు. అప్పట్లో ఆయనకు మార్క్సిస్టు ఎకానమిస్ట్‌గా పేరొచ్చింది. ఈ తర్వాత కొన్నాళ్లు విస్కన్సిన్ విశ్వవిద్యాలయంలో కూడా పని చేశారు. టీచింగ్ నుంచి ఆయన 1998లో పదవీ విరమణ చేశారు. తన కుమార్తె కమలా హారిస్ దేశ ఉపాధ్యక్షురాలైనా ఆయన నుంచి పెద్దగా స్పందన లేదు. ఎక్కడా కుమార్తె ప్రస్తావనను ఆయన తీసుకురారు. 2009లో కమలా తల్లి శ్యామలా పెద్దపేగు కేన్సర్‌లో మరణించారు. ఆ తర్వాత కమలాకు మిగిలింది తండ్రి డొనాల్డ్ ఒక్కరే. ఆయన నివాసం కూడా శ్వేతసౌధంలోని ఐసన్ హోవర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీస్‌కు కేవలం మైలు దూరంలో ఉంటుంది. ఏనాడు ఆయన తన కుమార్తెను కలిసేందుకు ఆ కార్యాలయానికి వచ్చినట్లు రికార్డులు లేవు. చివరికి ఆమె 2020లో ప్రమాణస్వీకారం చేసినప్పుడు కూడా డొనాల్డ్ హాజరుకాలేదు.

# బిజెపిలో చేరిన జార్ఖండ్ మాజీ సీఎం చంపయిసోరెన్



**రాంచి, ఆగస్టు 30:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి జెఎంఎం మాజీ సీనియర్‌నేత చంపయి సోరెన్ ఎట్టకేలకు పార్టీని వీడి కాషాయ కండువా కప్పుకున్నారు. కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, జార్ఖండ్ బిజెపి అధ్యక్షుడు బాబూలాల్ మరాండి సమక్షంలో ఆయన బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. గత బుధవారం నాడే జెఎంఎంకి రాజీనామా చేసారు. అధ్యక్షతరహా పనితీరు, రాజకీయాలు కారణంగా తప్పనిసరై ఎన్నో ఏళ్లుగా సేవలందించిన జెఎంఎంను విడిచిపెటానని తెలిపారు. ఎమ్మెల్యే పదవికి రాష్ట్రమంత్రి వర్గానికి కూడా ఆయన రాజీనామా చేసారు. జెఎంఎం సుప్రీం శిబుసోరెన్‌కు చంపయి సోరెన్ ఒకలేఖ సైతం రాస్తూ జెఎంఎంను విడిచిపెట్టాల్సి వస్తుందని కలలో కూడా భావించలేదని, జెఎంఎంను తన కుటుంబ పార్టీగా భావించానని గత కొద్ది రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలతో పార్టీని వీడాల్సి వచ్చిందని తెలిపారు. సిద్ధాంతాలకు జెంఎంఎం తిలోదకాలు ఇచ్చిందని చెప్పడానికి విచారం వ్యక్తంచేస్తున్నట్లు తెలిపారు. పార్టీలో ఎవరికీ తమ ఆవేదన చెప్పుకునేందుకు ఒక వేదిక లేదన్నారు. ఆరోగ్యసమస్యల కారణంగా చురుకైన రాజకీయాలకు శిబుసోరెన్ దూరంగా ఉన్నప్పటికీ మీరే నాకు మార్గదర్శకంగా కొనసాగుతారని ఆలేఖలో చంపయి సోరెన్ చెప్పారు. హేమంత్‌సోరెన్ రాజీనామా నేపథ్యంలో గత ఫిబ్రవరి రెండున చంపయి సోరెన్ జార్ఖండ్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. ఐదునెలల తర్వాత బెయిల్‌పై హేమంత్ విడుదలకావడంతో చంపయి సోరెన్ రాజీనామా చేసి తిరిగి హేమంత్‌కు సిఎం పగ్గాలు అప్పగించారు. ఈ అనూహ్య పరిణామం చంపయి సోరెన్‌ను తీవ్ర అసంతృప్తికి గురిచేయగా ఎట్టకేలకు ఆయన జెఎంఎంను వీడి బిజెపిలో చేరారు.



మాజీ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ జయంతి సందర్భంగా పార్లమెంటు సెంట్రల్‌హాలులోని ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

# అధ్యక్షుడిగా గెలిస్తే ఉచిత ఐవిఎఫ్ చికిత్స



## డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన

**మిషిగన్, ఆగస్టు 30:** రెండోసారి అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. తాను గెలిస్తే మహిళలకు ఉచిత ఐవిఎఫ్ చికిత్సను అందించాలనుకుంటున్నట్లు తెలిపారు. దీన్ని ఎలా అమలు చేయనున్నారు? నిధులను ఎలా సమకూరుస్తారనే వివరాలను మాత్రం వెల్లడించలేదు. 'ట్రంప్ పాలనలో ఐవిఎఫ్ చికిత్సకు సంబంధించిన అన్ని ఖర్చులను ప్రభుత్వమే చెల్లిస్తుంది. లేదా మీ బీమా కంపెనీ తప్పనిసరిగా చెల్లించాల్సి ఉంటుంది' అని మిషిగన్‌లో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో ప్రకటించారు. ఐవిఎఫ్ చికిత్స అత్యంత ఖర్చుతో కూడుకొన్నది. అమెరికాలో ఒక దఫాకు పదివేల డాలర్ల వరకు ఖర్చవుతుందని అంచనా. ఈ చికిత్స ఫలవంతమయ్యే అవకాశాలు తక్కువగా ఉన్నందున బహుళ దఫాల్లో తీసుకోవాల్సి రావొచ్చు. 1973లో రో వర్సెస్ వేడ్ కేసులో అనివార్య పరిస్థితుల్లో గర్భవిచ్ఛిత్తి చేయించుకునే హక్కు మహిళలకు ఉందని అమెరికా సుప్రీం కోర్టు తీర్పు వెలువరించింది. అదే అత్యున్నత న్యాయస్థానం ఆ తీర్పును కొట్టివేస్తూ గత యేడాది మరో తీర్పు చెప్పింది. ఈ నేపథ్యంలో గర్భవిచ్ఛిత్తి విధానంపై ట్రంప్ కొంతకాలంగా భిన్నస్వరాలు వినిపించాయి. చివరకు ఈ అంశాన్ని రాష్ట్రాలకు వదిలేయాలని ప్రతిపాదించారు. దీంతో ఈ విషయమై ట్రంప్‌ను ఉద్దేశించి డెమోక్రాట్లు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ తరుణంలో తాజా ప్రకటన రావడం గమనార్హం. సంతానలేమితో బాధపడుతున్న ఎంతోమందిని కృత్రిమ గర్భధారణ పద్ధతులు ఆదుకుంటున్నాయి. సంతాన భాగ్యాన్ని ప్రసాదిస్తున్నాయి. వీటిల్లో ఎక్కువగా వాడకంలో ఉన్నది ఐవిఎఫ్ పద్ధతే. ప్రయోగశాలలో అండాన్ని, శుక్రకణాలను ఫలదీకరణ చెందించి, అభివృద్ధి చెందిన పిండాన్ని మహిళల గర్భసంచిలో ప్రవేశపెట్టడం దీనిలోని కీలకాంశం. దీంట్లో వెంటనే గర్భం వస్తుందని, సంతానం కలుగుతుందని చాలామంది భావిస్తుంటారు. నిజానికి అందరికీ తొలిసారే సంతానం కలగకపోవచ్చు. రెండు, మూడు సార్లూ ప్రయత్నించాల్సి రావొచ్చు. కొందరికి సఫలం కాకపోవచ్చు కూడా. అందుకే ఈ చికిత్స చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం.

# నైట్‌షిఫ్ట్‌లంటేనే భయపడుతున్న మహిళా వైద్యులు: ఆన్‌లైన్ సర్వేలో వెల్లడి



**కోల్‌కత్తా, ఆగస్టు 30:** వైద్యవిద్యార్థిని హత్యాచారం ఘటనతో యావత్ దేశం ఉలిక్కిపడింద.ఇ విధుల్లో ఉన్న సమయంలోనే ఆమపై అత్యంత పాశవికదాడి జరగడం వైద్యుల్లోనూ తీవ్ర అలజడిరేపింది. ఈ క్రమంలో రాత్రిసమయాల్లో విధులు నిర్వర్తించేందుకు కొందరు వైద్యులు భయపడుతున్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడయింది. ముఖ్యంగా మహిళా డాక్టర్లు ఇందుకు వెనకడుగు వేస్తున్నారని తేలింది. ఆత్మరక్షణ కోసం విధులకు వచ్చేటపుడు ఆయుధాలను వెంట తెచ్చుకోవాలని భావిస్తున్నట్లు మరికొందరు లేడీ డాక్టర్లు చెప్పడం గమనార్హం. కోల్‌కత్తాలోని ఆర్జీకర్ ఆసుపత్రిలో ఇటీవలి సంఘటన నేపథ్యంలో వైద్యుల భద్రతపై సమస్యలు అంచనా వేసేందుకు భారతీయ వైద్యులమండలి ఆన్‌లైన్‌సర్వేచేసింది. 22 రాష్ట్రాలకు చెందిన 3885 మంది ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు పాల్గొన్నారు. వీరిలో 85శాతం మంది 35 ఏళ్లలోపువారే. 61శాతం మంది ఇంటర్న్‌లు లేదా పిజివైద్య విద్యార్థులే. సర్వేలో వారు వెల్లడించిన విషయాలను పరిశీలిస్తే 24.1శాతం మంది నైట్ డ్యూటీలో సురక్షితంగా భావించడంలేదని మరో 11.4శాతంమంది అత్యంత ఆందోళన వ్యక్తంచేసినట్లు తేలింది. ఇలా భయపడుతున్నవారిలో అత్యధికులు మహిళా వైద్యులు, వైద్యవిద్యార్థినులే ఉన్నారు. నైట్‌షిఫ్టుల్లో డ్యూటీరూమ్‌లేదని సర్వేలోపాల్గొన్న 45శాతంమంది పేర్కొన్నారు. డ్యూటీ రూమ్‌లు ఉన్నవారు మాత్రం అత్యంత సురక్షితంగా ఉన్నట్లు చెప్పారు. డ్యూటీరూమ్‌లు ఉన్నచోట అవి సరిపోవడంలేదని గోప్యత లేకపోవడం తాళాలు లేకపోవడంతో ప్రత్యామ్నాయ ప్రదేశాలను ఎంచుకోవాల్సి వస్తోందని చాలామంది చెప్పారు. మూడింట ఒకవంతు డ్యూటీ రూమ్‌లలో అటాచ్డ్ బాత్‌రూమ్‌లు లేవని తేలింది. వాటికోసం చాలాదూరం వెళ్లాల్సివస్తోందని చెప్పారు. 53శాతం డ్యూటీరూమ్‌లు, వార్డులు, అత్యవసర చికిత్సా విభాగాలకు చాలా దూరంలో ఉన్నాయని తేలింది. శిక్షణ పొందిన భద్రతా సిబ్బంది, సిసికెమేరాలు, అవసరమైన చోట విద్యుత్ దీపాలు, సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్టు అమలు రోగి బంధువుల సంఖ్యను నియంత్రించడం సైరన్ వ్యవస్థల ఏర్పాటు, కనీస వసతులతో డ్యూటీరూమ్‌లు ఏర్పాటు వంటివి సర్వేలో సూచించినట్లు ఐఎంఎ వెల్లడించింది.

# మమతకు పిల్లలుంటే ఆ బాధ తెలిసేది..

## కోల్‌కతా వైద్యురాలి తల్లి ఆవేదన



**కోల్‌కతా, ఆగస్టు 30:** వైద్య విద్యార్థినిపై హత్యాచారానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున విద్యార్థులు ఆందోళన చేపడుతున్నారు. 12 గంటల పాటు పశ్చిమబెంగాల్ బంద్‌కు బిజెపి ఇచ్చిన పిలుపు పలు చోట్ల ఉద్రిక్తతలకు దారి తీసింది. కాగా ఈ విషయంపై మృతురాలి తల్లి స్పందించారు. ఈ నిరసనలకు వ్యతిరేకంగా బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యలను ఆమె ఖండించారు. మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు నాకు నచ్చలేదు. నా కూతురిపై జరిగిన అఘాయిత్యానికి వ్యతిరేకంగా వాళ్లంతా న్యాయం కోసం పోరాడుతున్నారు. నిందితులకు శిక్ష పడేవరకు విద్యార్థులు విశ్రమించరు. ఈ విషయంలో ప్రపంచం మొత్తం నా కూతురికి అండగా నిలుస్తోంది. కన్నబిడ్డను కోల్పోయిన బాధలో ఉన్న మమ్మల్ని మమత చేసిన వ్యాఖ్యలు మరింత బాధించాయి. ఆమెకు పిల్లలు లేరు. అందుకే వారిని కోల్పోతే ఆ బాధ ఎలా ఉంటుందో తెలియదు అని పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఛాత్ర పరిషత్ ఆవిర్భావ దినోత్సవంలో సిఎం మమతా బెనర్జీ ప్రసంగించారు. అత్యాచార నిందితులకు మరణశిక్ష విధించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు శనివారం నుంచి రాష్ట్రస్థాయిలో తృణమూల్ పార్టీ ఉద్యమం చేపడుతుందని ప్రకటించారు. ఆందోళన చేపట్టిన జూనియర్ వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని ఆమె కోరారు. మమత ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అందులో పేర్కొన్నారు. వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని, విదేశాలకు వెళ్లి చదువుకోవడానికి పాస్‌పోర్ట్, వీసా కూడా లభించదని వ్యాఖ్యానించారు. బెంగాల్‌లో అశాంతి చెలరేగితే అస్సాం, ఈశాన్యం, ఉత్తర ప్రదేశ్, బీహార్, ఝార్ఖండ్, ఒడిశా, ఢిల్లీలపైనా దాని ప్రతికూల ప్రభావం ఉంటుందని ఆమె హెచ్చరించారు. కాగా ఈ కేసులో హత్యాచారం జరిగిన అనంతరం ఆర్జీకర్ ఆసుపత్రి వర్గాలు బాధితురాలి తల్లిదండ్రులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు చేసినట్లుగా మూడు ఆడియో కాల్స్ తాజాగా బహిర్గతమయ్యాయి. ఉద్దేశపూర్వకంగానే మృతురాలి తల్లిదండ్రులకు తప్పుడు సమాచారం ఇచ్చారనే వాదనలు వ్యక్తమవుతున్నాయి.



# ఢిల్లీ అల్లర్లపై కేసు విచారణ షురూ..

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** దేశరాజధాని ఢిల్లీలో 1984లో జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్లకు సంబంధించి హత్యలకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్‌నేత జగదీశ్‌టైట్లర్‌పై హత్య, ఇతర నేరాలపై అభియోగాలు నమోదు చేయాలని ఢిల్లీ సిబిఐ ప్రత్యేకన్యాయస్థానం సిబిఐని ఆదేశించింది. ఈ మేరకు సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి రాకేశ్ సియాల్ ఆదేశాలు జారీ చేసారు. ఆయనపై విచారణచేపట్టేందుకు సరిపడా సాక్ష్యాధారాలు ఉన్నాయన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హత్యానంతరం సిక్కు వ్యతిరేక అల్లర్లకు సంబంధించి గతంలో ఒక ప్రత్యక్ష సాక్షి వాంగ్మూలం ఇచ్చారు. 1984 నవంబరు ఒకటిన టైట్లర్ తెలుపు అంబాసిడర్ కారులోనుంచి దిగి అల్లరిమూకలను రెచ్చగొట్టినట్లు తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. మన తల్లిని చంపేసిన వారిని చంపేయండి అంటూ అక్కడున్నవారిని ప్రేరేపించారని ఆ సాక్షి వెల్లడించారు.

# ఎన్సీపీ అంటేనే మాకెంతో వికారం..

## అజిత్‌పవార్ వర్గంపై శివసేన షిండేనేత విసుర్లు



**ముంబయి, ఆగస్టు 30:** మహారాష్ట్రలో మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో మహారాష్ట్ర అధికార కూటమిలో లుకలుకలు బయలుదేరాయి. అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీపై ఏక్‌నాథ్‌శిండే నేతృత్వంలోని శివసేన నేత అభ్యంతరకర వ్యాఖ్యలు చేసారు. వారి పక్కన ఉన్నపుడు వికారంగా అనిపిస్తుందని శివసేన నేత తానాజీ సావంత్‌చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. నేను శివసైనికుడినని, మాకు కాంగ్రెస్ ఎన్సీపీతో ఎప్పుడూ పొసగదని వారితో ఉంటే అలర్జీగా ఉంటుందని ప్రస్తుతం మేం ఎన్సీపీతో పొత్తులో ఉన్నాం కానీ వారితో సామీప్యత వికారం కలిగిస్తుందని, మా ఇద్దరి సిద్ధాంతాలు వేరని, సంకీర్ణ ధర్మాన్ని పాటించేందుకే మేం మౌనంగా ఉన్నామని వ్యాఖ్యలుచేసారు. అయితే ఇలా వివాదాస్పదంగా వ్యవహరించడం సావంత్‌కు కొత్తేమీ కాదు. ఒక ఇన్‌స్పెక్టర్‌ను బదిలీచేయాలని పోలీసు శాఖ ఉన్నతాధికారిపై ఆయన ఒత్తిడిచేసినట్లుగా ఉన్న విడియో ఒకటిగతంలో వైరల్ అయింది. దాంతో అప్పుడు ఆయనపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇపుడు ఆయన చేసిన వ్యాఖ్యలపైనా ఎన్సీపీ నేతలు మండిపడుతున్నారు. అయితే వాటిమధ్య పొసగడంలేదని పలు సార్లు వార్తలు వెలువడ్డాయి. అదే సమయంలో ఎన్నికలు జరుగుతున్నవేళ ఛత్రపతి శివాజీ విగ్రహం కూలిన ఘటన ప్రభుత్వంపై ఒత్తిడితెస్తోంది. దీనికి ముం దు విగ్రహం కూలడంపై డిప్యూటి సీఎం అజిత్ పవార్ మౌనంగా నిరసన వ్యక్తం చేసారు.

# వెనెజులాలో అనేక ప్రాంతాలకు విద్యుత్‌బ్రేక్



**కారకస్, ఆగస్టు 30:** వెనెజులాదేశంలో అనేక ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. రాజధాని కారకస్‌తోపాటు అనేక రాష్ట్రాల్లో శుక్రవారం తెల్లవారుజాము నుంచి కరెంటు సమస్య మొదలయింది. ఉదయం 4.50 నుంచి దేశంలో అనేక చోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని ఇది విధ్వంసకారుల చర్యేనని అధ్యక్షుడు నికోలస్ మాద్యురో తెలిపారు. వెనెజులాలోని అన్ని రాష్ట్రాల్లో ఈసమస్య కనిపించిందని సమాచారమంత్రి పెడ్రీ నానెజ్ అన్నారు. అధ్యక్షుడిని లక్ష్యంగాచేసుకుని ప్రత్యర్థులుచేసిన కుట్రగా భావిస్తున్నామన్నారు. దీనిని అధిగమించేందుకు కేంద్రం మొత్తం క్రియాశీలకంగా పనిచేస్తోందన్నారు. విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామన్న ఆయన దేశ ప్రజల శాంతి సామరస్యాన్ని ఎవ్వరూ దెబ్బతీయలేరన్నారు. 2019 నుంచి రాజకీయ అస్థిరతను ఎదుర్కొంటున్న వెనెజులాలో విద్యుత్ అంతరాయాలు నిత్యకృత్యంగా మారాయి. అయితే ఇది ప్రత్యర్థుల పనేనని ప్రభుత్వం చెపుతున్నప్పటికీ నిపుణులు మాత్రం విద్యుత్ పంపిణీతో పాటు వ్యవస్థతోపాటు జలవిద్యుత్‌మౌలిక సదుపాయాల నిర్వహణ లోపాల కారణంగానే ఇవిచోటు చేసుకుంటున్నట్లు చెపుతున్నారు.

# విగ్రహం కూలిన ఘటనపై ప్రధాని మోడీ క్షమాపణలు



**ముంబయి, ఆగస్టు 30:** మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం కూలిన ఘటనపై విపక్షాలు తీవ్రనిరసనలు వ్యక్తంచేస్తున్న క్రమంలో ప్రధానిమోడీ స్పందించారు. తాను ఇక్కడికు వచ్చిన వెంటనే విగ్రహం కూలడంపై శివాజీకి క్షమాపణలు చెప్పాను. ఈ ఘటన వల్ల బాధకు గురైనవారికి నా క్షమాపణలు తెలియజేస్తున్నాను అని వెల్లడించారు. ఛత్రపతిశివాజీ మహారాజ్‌ను తమ దైవంగా భావించేవారు ఈఘటనతో తీవ్ర వేదనకు గురయ్యారు. నా తలవంచి వారికి క్షమాపణలు చెపుతున్నా.మనకు ఈ దైవంకంటే గొప్పది ఏమీలేదన్నారు. మహారాష్ట్రలోని పాల్ఘర్‌లోపర్యటించిన సందర్భంగా ఆయన ఈ విధంగా స్పందించారు. ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం కొద్దిరోజుల క్రితం కుప్పకూలిపోయింది. 35 అడుగుల ఎత్తున్న ఈ విగ్రహాన్ని గత ఏడాది డిసెంబరు నాలుగున నౌకాదళ దినోత్సవంద సందర్భంగా ప్రధానిమోడీ ఆవిష్కరించారు. రాష్ట్రంలో కురిసిన వర్షాల కారణంగానే విగ్రహం కూలినట్లు భావిస్తున్నామని అసలు కారణాన్ని నిపుణులు త్వరలోనే వెల్లడిస్తారని అధికారులు తెలిపారు. కాగా తొమ్మిది నెలలు పూర్తికాకుండానే విగ్రహం కూలిపోవడం పట్ల ప్రతిపక్షాలు మండిపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రచారం మీద ఉన్న దృష్టి నాణ్యత మీదలేదని దుయ్యబట్టాయి. కాగా విగ్రహం నిర్మాణానికి చేపట్టిన కన్సల్టెన్సీ పైనా, కాంట్రాక్టర్‌పైనా ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నట్లు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కాగా ఈ విగ్రహం కూలిన ఘటనలో నిర్మాణ సలహాదారును అరెస్టు చేసారు. క్రైమ్‌బ్రాంచ్ స్థానిక పోలీసులు సంయుక్తంగాచేపట్టిన గాలిం పుచర్యల్లో కొల్హాపూర్‌కు చెందిన సలహాదారు చేతన్‌పాటిల్‌ను శుక్రవారం తెల్లవారుఝామున అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే మాల్వాన్ పోలీస్‌స్టేషన్‌లో ఆతనిపై కేసునమోదు చేసామన్నారు. అయితే విగ్రహం నిర్మాణపరంగా ప్లాట్‌ఫారమ్‌పై పనిచేయడం మాత్రమే తనకు అప్పగించారని, థానేకు చెందిన ఒక కంపెనీ విగ్రహం పనులు చేసిందని చేతన్‌పాటిల్ తెలిపారు.

# అనుమతి ఆరు.. ఏర్పాటు చేసింది 35 అడుగుల విగ్రహం!



**ముంబయి, ఆగస్టు 30:** మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లాలో శివాజీ విగ్రహం కూలడం వెనుక వైఫల్యాలు మెల్లగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ విగ్రహాన్ని ప్రధాని మోడీ ఆవిష్కరించడంతో ప్రస్తుతం ప్రతిపక్షాలు దీనిపై విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టాయి. తాజాగా అసలు ఇక్కడ 35 అడుగుల శివాజీ విగ్రహానికి అనుమతులు ఇవ్వలేదని మహారాష్ట్ర డైరెక్టరేట్ ఆఫ్ ఆర్ట్ సంస్థ సంచాలకులు రాజీవ్ మిశ్రా వెల్లడించారు. తమకు తమకు కేవలం 6 అడుగుల మట్టి విగ్రహం డిజైన్ చూపించారని పేర్కొన్నారు. అసలు విగ్రహం 35 అడుగుల ఎత్తుంటుందని తమకు వెల్లడించలేదని పేర్కొన్నారు. ఆ విగ్రహంలో స్టీల్ ప్లేట్లు వాడుతున్న విషయం కూడా చెప్పలేదన్నారు. సింధ్‌దుర్గ్ జిల్లాలో ఈ విగ్రహం ఏర్పాటుకు రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ నుంచి భారత నౌకాదళానికి రూ.2.44 కోట్లు నిధులను బదిలీ చేశారు. దీనికోసం నేవీ ఒక శిల్పి, కన్సల్టెంట్‌ను నియమించింది. డిజైన్‌కు తుదిరూపు ఇచ్చాక వారి అనుమతుల కోసం డైరెక్టరేట్ ఆఫ్ ఆర్ట్‌కు పంపించారు. ఆ తర్వాత దాని ఎత్తును చాలా రెట్లు పెంచేశారు. నిర్మాణం కూడా నాసిరకంగా చేపట్టారు. ఇటీవల పిడబ్ల్యుడి ఈ విగ్రహం నట్లు, బోల్టులకు తప్పు పట్టిందని నేవీకి లేఖ రాసింది. అసలు తమకు ఈ విగ్రహం నాణ్యత, స్థిరత్వాన్ని తనిఖీ చేసే అవకాశమే లేకపోయింది. ఈ విగ్రహానికి నేవీ, అది నియమించిన శిల్పి, కన్సల్టెంట్‌లదే బాధ్యతని పిడబ్ల్యుడి అధికారులు తేల్చి చెబుతున్నారు. డైరెక్టరేట్ ఆఫ్ ఆర్ట్ సంస్థ సంచాలకులు రాజీవ్ మిశ్రా మాట్లాడుతూ ఇప్పటికైనా కళాకారులు అనుమతుల కోసం మట్టి మోడల్‌ను కాకుండా అసలు మోడల్‌ను పంపించాలని కోరారు. గతేడాది నేవీ డే సందర్భంగా రాజ్‌కోట్‌లో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రారంభించారు. ఈ విగ్రహం కూలినఘటనలో నిర్మాణ సలహాదారును అరెస్టు చేశారు. క్రైం బ్రాంచ్, స్థానిక పోలీసులు సంయుక్తంగా చేపట్టిన గాలింపు చర్యల్లో భాగంగా కొల్హాపూర్‌కు చెందిన సలహాదారు చేతన్ పాటిను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని మాల్వాన్ పోలీసు కస్టడీకి తరలించారు.

## ఏపీలో స్కూళ్లను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

విశాఖపట్నం ఆగస్టు 30, ప్రభాతవార్త

భీమిలి లోని కస్తూరిబా గంధీ బాలికా విద్యాలయాన్ని మంత్రి నారాలోకేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. 10వ తరగతి క్లాస్ రూమ్‌ను సందర్శించి అక్కడ పాఠ్యాంశాల బోధన, సౌకర్యాలపై విద్యార్థినులను ఆరాతీశారు. వెలుపల చెప్పులు వదిలి మంత్రి క్లాస్ రూమ్స్‌ను సందర్శించారు. క్లాస్ టీచర్లను గౌరవిస్తూ తమ పక్కనే కూర్చొని వివరాలు చెప్పాలని కోరారు. పరీక్షలు ఏ లాంగ్వేజిలో సులభతరంగా ఉన్నాయని అడిగారు. తెలుగులో మాట్లాడటం సులభంగా ఉంటుంది. పరీక్షలు ఇంగ్లీషులోనే రాస్తున్నామని తెలిపారు. ఎలక్ట్రానిక్ బ్లాక్ బోర్డు ఉపయోగకరంగా ఉందా అని ఆరా తీసారు. వెనుకబడిన విద్యార్థుల కోసం పాఠశాలలో ఏర్పాటుచేసిన రెమిడియల్ క్లాస్ రూమ్‌ను మంత్రి సందర్శించారు. మీ డ్రీమ్స్ ఏమిటి..? జీవితంలో ఎటువంటి లక్ష్యాన్ని చేరుకోవాలని అనుకుంటున్నారని ప్రశ్నించిన మంత్రి ఒక లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకుంటే సాధించేవరకు వదలకూడదని అన్నారు. ఈస్కూల్ నుంచి ఇద్దరు విద్యార్థినులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా సర్వశిక్ష అభియాన్ ఏపిసి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇక్కడకు సమీపంలోని పద్మనాభం కెజిబివి స్కూలులో స్టూడెంట్ టీచర్ మెటీరియల్ స్టోరీ టెల్లర్ మైండ్ గేమ్స్ తయారు చేసి రాష్ట్ర వ్యాప్తంగా 352 స్కూళ్లకు పంపుతున్నామని చెప్పారు. ఇప్పటివరకు పాఠ్యాంశాలకు సంబంధించి 2వేల వీడియోలు తయారు చేశామని తెలిపారు. తర్వాత ఇన్నోవేషన్ క్లాస్ రూమ్‌ను మంత్రి సందర్శించారు. అక్కడ భారత రక్షణ పరికరాల విశిష్టత ఏమిటని విద్యార్థినులను ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. ఇక్కడ మంచి లైబ్రరీ ఏర్పాటు చేశారంటూ సంతృప్తి వ్యక్తం చేశారు రెడ్డీ ల్యాబ్స్ వారు అందజేసిన కెమికల్స్‌ను పరిశీలించారు. అవి ఏ మేరకు ఉపయోగకరంగా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.లోకల్ ఫర్ వోకల్ పేరుతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మంత్రి సందర్శించారు. స్థానిక ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేయడమే తమ లక్ష్యమని విద్యార్థినులు తెలిపారు. కెజిబివిలో భోధనా పద్ధతులు సౌకర్యాలను ప్రిన్సిపాల్ గంగ మంత్రికి వివరించారు. విద్యార్థినులతో కలసి మంత్రి ఫోటో దిగారు మంత్రి దృష్టికి విద్యార్థినుల సమస్యలు చివరిగా స్కూల్ డార్మటరీని మంరది సందర్శించారు. అక్కడ సౌకర్యాలపై విద్యార్థినులను ఆరాతీశారు. టాయ్‌లెట్స్‌ను పరిశీలించి, విద్యార్థినలు సమస్యలు బెబుతూ తమకు ల్యాబ్ కెమికల్‌స కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్లేగ్రౌండు చిన్నదిగా ఉందని, పెద్ద ప్లేగ్రౌండ్ సౌకరా్యం కల్పించాలన్నారు. స్కూలు కు వచ్చే అప్రోచ్ రోడ్డు సరిగా లేదు రహదారి సౌకర్యం కల్పించాలి డార్మెటరీలో బెడ్స్ లేక ఇబ్బంది పడుతున్నాం హెల్త్ కిట్ అందించాలి క్రికెట్ వాలీబాల్ కబడ్డీ, ఖోఖో ఆట్యా పాట్యాలో రాష్ట్ర జాతీయస్థాయి పోటీలకు వెళ్తున్నాం సౌకర్యాలు కల్పిస్తే మరింత ప్రతిభ కనబరుస్తాం ఇకపై ఇంర్ స్కూల్ స్పోర్ట్స్ కాంపిటీషన్స్, స్పోర్ట్స్ మీట్ సైన్స్ ఫేర్ నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థినులకు అవసరమైన క్రీడా పరికరాల కిట్స్ కూడా అందజేస్తామని తెలిపారు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.

### విద్యాకమిటీలు క్రియాశీలకంగా వ్యవహరించాలి

ప్రభుత్వ స్కూళ్లోలో విద్యాప్రమాణాల మెరుగుదల సౌకర్యాల కల్పన లో విద్యా కమిటీలు క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. భీమిలి కెజిబివి స్కూలు విద్యాకమిటీ సభ్యులతో మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రంలో స్కూళ్లను దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యం విద్యాకమిటీలు ఏర్పాటు చేసింది పెత్తనం చేయడానికి కాదు ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యత పెంచాలి, అన్ని సమస్యలు ఒకేరోజు పరిష్కారం కావు పాఠశాలల్లో టాయ్ లెట్స్ నిర్వహణ బాధ్యత మీదేనని చెప్పారు. ప్రత్యేకమైన యాప్ ద్వారా కమిటీల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం ఇందుకోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌ను కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## 60 లక్షల మొక్కలు నాటారా...

అనకాపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త

రాష్ట్రంలో 60లక్షలు మొక్కలు నాటారా..? ఎక్కడమ్మా నాటారు..? అటవీశాఖ అధికారులు గుడ్డిగా ఫైల్ తీసుకువచ్చి చూపితే ఉన్నాతాధికారులు సంతకం పెట్టేయ్ కూడదు ఆ ఫైల్‌ను ఆడిట్ చేయంచండి అటవీశాఖ మాయాజాలం బయటపడుతుందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. వనమహోత్సవం 2024 కార్యక్రమం సందర్భంగా స్థానిక డాక్టర్ ఎన్టీరామారావు మార్కెట్ యార్డ్ నందు మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ రాష్ట్ర వ్యాప్తంగా 60లక్షలు మొక్కలు నాటినట్లు అధికారులు చెబుతున్నారని దీనికి భిన్నమైన పరిస్థితులుంటూన్నాయన్నారు. గతంలో తాను అటవీ మంత్రిగా ఉన్న సమయంలో రెడ్ క్రాస్ గ్రీన్ క్రాప్ ఎన్సీసీ వంటి విద్యార్థి విభాగాలతో ప్రత్యేకంగా ఒకే రోజు లక్షల మొక్కలు నాటేలా చర్యలు తీసుకునేవారమన్నారు. ప్రస్తుతం వాటన్నింటినీ పటిష్టం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో నాలుగ లక్షల మంది డ్వాక్రా మహిళలను మొక్కలు పెంపకంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. రోడ్లు వెడల్పు చేసినప్పుడు చెట్లు నరికితే వాటిని తిరిగి పెంచేందుకు ప్రత్యేకంగా రోడ్డు పని బడ్జెట్ లోనే నిధుల కేటాయింపు జరిగేలా అనకాపల్లి జిల్లా నుంచి శ్రీకారం చుట్టాలని కోరారు. వన మహోత్సవంలో భాగంగా మెడిసిన్ ప్లాంట్‌తో పాటు వెదురు వనాలు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏడాదికి పది శాతం మొక్కలు పెంచేలా చర్యలు తీసుకుంటే ఐదేళ్లలో ఏపీ పచ్చగా మారుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అనకాపల్లి ఎమ్మెల్యే కోణతాల రామకృష్ణ యాలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ్‌కుమార్ చెట్లు పెంచడం వల్ల కలిగే ఉపయోగాలు ప్రయోజనాలు గురించి వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణన్ జిల్లా అటవి శాఖ అధికారి జగన్నాథ్ సింగ్ అటవీ శాఖ అధికారులు జిల్లా అధికారులు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిషింగ్ హార్బర్‌కు శంకుస్థాపన చేసిన ప్రధాని మోదీ

అనకాపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త

మహారాష్ట్రంలో పల్గర్ జిల్లా నుంచి భారత ప్రధానమంత్రి నరేంద్రమోడా రూ.1200కోట్ల విలువ కలిగిన వివిధ ప్రాజెక్టులను వర్చువల్ విధానంలో శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. అందులో భ్యాగంగా అనకాపల్లి పూడిమడకలో రూ.387 కోట్లతో నిర్మించి తలపెట్టిన ఫిష్పింగ్ హార్బర్‌కు శంకుస్థాపన చేశారు ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణన్ మాట్లాడుతూ ఏపి అనకాపల్లి జిల్లాలో పూడిమడక ఫిషింగ్ హార్బర్‌కు దేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ విధానంలో ప్రారంభించడం ఎంతో శుభపరిణామం అన్నారు. ఒక మంచి ప్రాజెక్టు మన జిల్లాకు మంజూరు అయిందని రాబోయే 1 1/2 సంవత్సరంలో వినియోగంలోకి తీసుకురావడం వ్యక్తిగతంగా ఎంతో సంతోషాయకం అన్నారు. ఈ వర్చ్యువల్ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి మత్స్యశాఖ కమిషనర్ టి డోలా శంకర్, వివిధ మత్స్యకార సంఘాల సభ్యులు ప్రతినిధులు జిల్ల అధికారులు పాల్గొన్నారు.

## సింప్లిసిటీ..దటీజ్ లోకేష్

విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

రాజకీయాలలో చిన్న పదవి ఉంటే చాలా బాబూ దర్పం వెలగబెడుతున్న రోజులివి కానీ తాను పెద్ద హోదాలో ఉండి కూడా సింప్లిసిటీలతో రాష్ట్ర విద్య ఐటీ ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ మూడు రోజుల పర్యటన నిమిత్తం విశాఖ వచ్చారు. ఆయన సింప్లిసిటీ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది పార్టీ కారా్యలయంలోనే భజనం, కాలకృత్యాలు బస్‌లో పడకచూసి రాజకీయ నాయకులు లోకేష్ ను ఆదర్శంగా తీసుకోవాలని కామెంట్స్ వెల్లువెత్తుతున్నాయి అలాగే పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కూడా హైలెట్‌గా నిలిచిందనే చెప్పా లి ఆర్జీదారుల నుంచి సమస్యలు ఒపిగ్గా విని భరోసా ఇచ్చేవారు. ఒకవైపు ప్రజల నుంచి సమస్యలు మరోవైపు పార్టీ నాయకులు కార్యకర్తలు తాకిడి ఉన్నప్పటికీ ముఖాన చిరునవ్వు చెరగలేదు ఇంత స్థితప్రజ్ఞత ఆయన ఎలా సాదించారోనని ప్రజలు నుంచి ప్రశంసలు అందుకున్నారు. తను బస చేయదలుచుకుంటే 7నక్షత్రాల హోటల్ లో బస చేయవచ్చు కాని ఒక సామాన్యుడిగా వ్యవహరించడం వెనుక పార్టీ శ్రేణులకు చెప్పాల్సిన సందేశం చేతల్లో చూపారు ఎక్కడా ప్రభుత్వ ధనం వినియోగించకుండా సోంత నిధులు ఖర్చు చేయడం పట్ల అన్ని వర్గాల నుంచి ప్రశంసలు వినిపిస్తున్నాయి. ఇటీవల రాష్ట్రంలో కొందరు అధికార పార్టీ ఎమ్మెల్యేలు వారి కుటుంబ సభ్యులు చూపిన బాబూ దర్పంకు ఇది చక్కని లెసన్‌గానే పరిగణంచవచ్చు లోకేష్ ను ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా తీసు కుంటే కూటమి ప్రభుత్వం ప్రజల హృదయాలను గెలుచుకుంటుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.

## ఏపీలో భారీ నుంచి అతిభారీ వర్షాలు

విశాఖపట్నం ఆగస్టు 30, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో శుక్ర,శనివారాలలో రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు ప్రకటించారు. అనకాపల్లి , కాకినాడ జిల్లాలో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ సంచాలకులు రోణంకి కూర్మనాద్ చెప్పారు. శ్రీకాకుళం ,విజయనగరం , మన్యం , అల్లూరి, విశాఖ అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మరి కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ సూచించారు.

### వాయుగుండంగా బలపడే అవకాశం...

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ,పశ్చిమ వాయవ్యదిశగా కదులుతూ మరింతగా బలపడే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర ,దక్షిణ ఒడిశా తీరాల వైపు కదులుతూ ఆదివారం నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. దీని ప్రభావంతో శుక్రవారం ,శనివారం అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు, మిగిలిన చోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ఆదివారం కూడా అక్కడక్కడ భారీ వర్షాలు ,మిగిలిన చోట్ల మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని అన్నారు. కోస్తాతీరం వెంబడి గంటకు 45-55 కిమీ వేగంతో ఈదురుగాలులు వియసు న్నాయని శనివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లోద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ ప్రకటించింది.

## రాష్ట్రంలో తొలిసారిగా వినాయక చతుర్థి ఉత్సవాలు

విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలిసారిగా జరగబోతున్న వినాయక చతుర్థి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వంచేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేసుకునే గణేష్ మండపాల నిర్వాహకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అనుమతుల కోసం ప్రత్యేక వెబ్ సైట్ రూపొందించాము హెచ్‌టిటిఎస్://గణేష్‌ఉత్సవ్.నెట్ ద్వారా వినాయక మండపాల ఏర్పాటుకు అవసరమైన అనుమతులన్నీ సింగిల్ విండో విధానంలో ఇచ్చేలా ఏర్పాట్లు చేశాం రాష్ట్రవ్యాప్తంగా గణేష్ ఉత్సవాల నిర్వాహకులు ఈ వెబ్ సైట్‌ను ఉపయోగించు కోవాల్సిందిగా కోరుతున్నాను అని ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు.

## పర్యాటక రంగానికి ఊపిరిపోస్తాం..

విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

చితికిపోయిన పర్యాటక రంగానికి ఊపిరి పోస్తామని పర్యాటకాభివృద్ధి కసం వివిధ సంఘాల ప్రతినిధులు అధికారులతో కలిసి సమీక్షిస్తామని ఏపీ హెచ్‌ఆర్‌డీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు.వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన మంత్రి లోకేష్‌ను ఏపీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.విజయ్‌మోహన్ తదితరులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. విశాఖ ఎంపీ శ్రీభరత్ వీరిని మంత్రి లోకేష్‌కు పరిచయం చేశారు. ఇంట్రాక్షన్ విత్ నారా లోకేష్ పేరిట నిర్వహించిన కార్యక్రమంలో లోకేష్‌తో విజయ్‌మోహన్ పలు అంశాలుపై క్షుణంగా చర్చించారు. పర్యాటక రంగ పరిస్థితి మద్యం పాలసీ షాక్ పాలసీ టూరిజం పాలసీ ఓపెన్ స్కై ఎయిర్‌పోర్టు తదితర అంశాలపై క్షుణంగా చర్చించారు వీటన్నింటి పైనా ప్రభుత్వం చర్చిస్తుందని తాను కూడా పర్యాటక మంత్రి కందుల దుర్గేష్‌తో పూర్తిస్థాయిలో చర్చిస్తానని లోకేష్ హామీ ఇచ్చినట్లు విజయ్‌మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు.

## పార్వతీపురం మన్యంలో బ్యాంక్ ఆఫ్ బరోడా మరో బ్రాంచ్

విశాఖపట్నం ఆగస్టు 30, ప్రభాతవార్త

బ్యాంక్ ఆఫ్ బరోడా, విశాఖ రీజియన్ పరిధిలో శుక్రవారం పార్వతీపురం మన్యంలోని పాచిపెంట వద్ద నూతన శాఖను ప్రారంబించింది. బ్యాంక్ విశాఖపట్నం రీజనల్ హెడ్ పి.ఎం.పదాన్ మాట్లాడుతూ విశాఖ రీజియన్ పరిధిలో ఇది 43వ బ్రాంచ్‌అని బ్యాంక్ దినదినాభి వృద్ధి చెందుతుందని తెలిపారు. బ్యాంక్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ సతీషా సాలుంకే బ్రాంచ్ మేనేజర్ కె.భాను ప్రతాప్ పాల్గొన్నారు.

# ఉన్మాది చేతిలో కుమార్తెను కోల్పోయాను.. న్యాయం చేయండి

## మంత్రి నారా లోకేష్‌కు వినతుల వెల్లువ









విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

ప్రజా కూటమి విజయం తర్వాత తొలిసారిగా విశాఖలో పర్యటిస్తున్న విద్య,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారాలోకేష్ తన రెండో రోజు పర్యటనలో భాగంగా ఉదయం జిల్లా పార్టీ కార్యాలయంలో వివిధ నియోజకవర్గాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కలుసుకున్నారు. సమస్యల పరిష్కార వేదికైన 'ప్రజాదర్బార్' నిర్వహించి ప్రజల నుంచి నేరుగా విజ్ఞప్తులు స్వీకరించారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి వారితో కలిసి ఫోటోల దిగారు ఆయా సమస్యను సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి వారికి హామి ఇచ్చారు. ఇళ్ళ స్థలాలు ఆక్రమించి వైసిపి నేతలు వేధిస్తున్నారని, ప్రేమించా లంటు వెంటపడి, ఉన్మాది చేతిలో కుమా ర్తెను కోల్పోయిన తమ కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని అనకాపల్లి జిల్లా కొప్పగుండుపాలెంకు చెందిన బద్ది వెంకటరమణ విజ్ఞప్తి చేసారు. అమెరికాలో విద్యనభ్యసిస్తున్న తమ కుమారిడిని అక్కడి పోలీసులు అరెస్ట్ చేసారని, ఏం జరిగిందో ఇంతవరకు సమాచారం లేదని విశాఖకు చెందిన ఎ.అప్పలకొండ మంత్రి నారాలోకేష్‌ను కలిసి కన్నీటి పర్యంతమయ్యారు. ఎలాగైనా తమ కుమారుడిని అమెరికా నుంచి దేశానికి తీసుకువచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేసారు. వారసత్వంగా సంక్రమించిన భూమిని కబ్జాచేయడంతో పాటు చంపుతామని బెదిరిస్తు న్నారని, తమ భూమిని కబ్జారాయుల్లు నుంచి విడిపిం చడంతోపాటు ప్రాణరక్షణ కల్పించాలని అనకాపల్లి జిల్లా బంగా రయ్యపేటకు చెందిన మాతిరెడ్డి రాజునాయుడు విజ్ఞప్తి చేసారు. ఆంధ్రా యూని వర్శిటి నాటకరంగ విభాగంలో అతిథి అధ్యాపకునిగా నియమించాలని గజపతినగరం నియోజకవర్గం కొత్తపాలెంకు చెందిన వి.త్రినాద రావు విజ్ఞప్తి చేసారు. కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ చదివిన తనకు ఉద్యోగం కల్పించాలని విశాఖకు చెందిన సనపల మనోజ్ కోరారు.

బంగారుభూమి ఎస్ఎంఎల్ దెవలపర్ల నుంచి ఇళ్ళ స్థలాలు కొనుగోలు చేయగా.. వైసిపి నేతలు ఆక్రమించి వేధిస్తున్నారని, తగిన్యాయం చేయాలని విజయనగరం జిల్లా గులి విందడకు చెందిన బాధితులు మంత్రి నారాలోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేసారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యార్థుల ప్రమాణాలు మించి 9,10 తరగతి సిబిఎస్‌ఇ హిందీ పాఠ్యపుస్తకాలు ఉండటంతో విద్యార్థులు భయపడుతున్నారని, పాత టెక్స్ట్‌బుక్స్‌ను కొనసాగించాలని నర్సీపట్నంకు చెందిన హిందీభాష ప్రచారసమితి రపతినిధులు కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం జిఒ. నెం.61ను అమలు చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని యధా విధిగా కొనసాగించాలి దళిత హక్కుల సంక్షేమ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తిచేసారు. ఉత్తరాంధ్ర జిల్లాల విశ్వ విద్యాలయాలకు ఉత్తరాంధ్ర బిసి ఆచార్యులనే వైస్‌చాన్సలర్లగా నియమించాలని ఉత్తరాంధ్ర విద్యార్థిసేన ప్రతినిధులు కోరారు.

# విద్యార్థుల ప్రోగ్రెషన్‌లో తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేస్తాం






విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

బడిబాట కార్యక్రమంలో భాగంగా విశాఖలోని చంద్రంపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారాలోకేష్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.ముందుగా పాఠశాలకు విచ్చేసిన మంత్రికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛాలతోభారీగా స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలోని సరస్వతీదేవి విగ్రహానిఇ మంత్రి పూలమాల వేసారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

-నెల్సన్ మండేలా గురించి తెలుసా? అని విద్యార్థులను మంత్రి ప్రశ్నించారు.

చంద్రంపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతన్న వివిధసెక్షన్లను మంత్రి తనిఖీ చేసారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెల్సుకున్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద పాఠశాల అని, ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఐటి వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో సీట్లు పొందారని మంత్రి వారిని ఉత్తేజపరిచారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించారు. ఓ విద్యార్థినిని టెక్స్ట్ బుక్ చూసి ఓ పేరా చదవమన్నారు. ఇంగ్లీషును చదవగలుగుతావా అని సదరు విద్యార్థినిని అడిగారు. దీంతో ఆ విద్యార్థి టెక్స్ట్‌బుక్‌లోని ఓ పేరా చదివి వినిపించింది. చదివి ఏం అర్థం చేసుకున్నావని, అర్థం చేసుకున్నది తెలగులోనైనా చెప్పాలని మంత్రి సూచించారు. తెలుగులో చదివేందుకు తాను ఇబ్బందులు పడ్డ విషయాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. పేరాగ్రాఫ్‌లో ఏం అర్థమయ్యిందని తరగతిలోని విద్యార్థులను అడిగారు. సదరు పేరాలో ఉన్న సౌతాఫ్రికా అంటే ఏమిటని, నెల్సన్ మండేలా గురించి తెలుసా అని మంత్రి ప్రశ్నించారు. విద్యార్థులంతా సౌతాఫ్రికా అంటే దేశమని చెప్పారు. మనకు జాతిపత మహాత్మాగాంధీ ఎలానో నెల్లన్ మండేలా కూడా స్వాతంత్ర్య సమరయోధుడని మంత్రి వివరించారు. బ్యూటీఆఫ్ డెమోక్రసీ ఏమిటో తెలుసా అని ప్రశ్నించారు. విద్యార్థుల ప్రోగ్రేషన్‌లో తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి తల్లిదండ్రుల నుంచి కూడా ఫీడ్‌బ్యాక్ తీసుకుంటామన్నారు.

### విద్యార్థుల సమస్యలను స్వయంగా అడిగి తెల్సుకున్న మంత్రి

పాఠశాలలో ఉన్న ఆటస్థలం సరిగా లేదనే విషయాన్ని మంత్రి గుర్తించారు. వర్షంకారణంగా నీరు నిలవడాన్ని గమనించారు. సదరు క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పాఠశాలలో మెరుగుపర్చాల్సిన సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెల్సుకున్నారు. పాఠశాలకు వచ్చేందుకు మెయిన్‌రోడ్డు దాటాల్సి వస్తోందని,ఫ్లైఓవర్ నిర్మించాలని ఓ విద్యార్థి అడిగారు. పరిశీలిస్తామని మంత్రి హామి ఇచ్చారు. కమ్యూనిటీ హాల్, పెద్ద లైబ్రరీ నిర్మించాలని మరో ఇద్దరు విద్యార్థులు అడిగారు. పాఠశాలలో సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ ఉన్నాయని, ఇంగ్లీషు ల్యాబ్ కావాలని విద్యార్థులు కోరారు సైన్స్ ల్యాబ్‌లో ఎక్విప్‌మెంట్స్ ఉన్నాయా, ప్రోగ్రామింగ్ ఎవరైనా నేర్చుకున్నారా,బైజూస్ కంటెంట్ ఎలా ఉంది, టివిలు పనిచేసుతన్నాయా అని మంత్రి ఆరా తీశారు. ఉపాధ్యాయులు సరిగా పాఠాలు భోధిస్తున్నారా, స్కూల్ బ్యాగులు, పాఠ్యపుస్తకాలు, బూట్ల నాణ్యత ఏ విధంగా ఉందని అడిగి తెల్సుకున్నారు. బాగున్నాయని ముక్తకంఠంతో విదా్యర్థులు సమాధానం ఇచ్చారు.

### మరుగుదొడ్ల నిర్వహణలో లోపాలను గుర్తించిన మంత్రి నారాలోకేష్

పాఠశాలలో బాలురు, బాలికలు వినియోగిస్తున్న మరుగుదొడ్లను మంత్రి స్వయంగా పరిశీలించారు. ఫ్లోర్ అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించారు. పాఠశాలలో తాగునీరు అందించడంతో పాటు మరుగుదొడ్లలోనీటి సరఫరా మెరుగుపర్చాలని, బాలిక మరుగుదొడ్లకు సరైన డోర్లు లేవనే విషయాన్ని విద్యార్థినిలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పారిశుధ్యకార్మికులను, ఆయాలను వివరాలు అడిగి తెల్సుకున్నారు. ఎంత మంది విద్యార్థులకు ఎన్ని మరుగుదొడ్లు ఉన్నాయని ఆరాతీశారు. బాుర మరుగుదొడ్లు సరిగా లేవన్నారు. సాధ్యమైనంత త్వరగా మరుగుదొడ్లకు మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు.

### -పులిహోర కర్రీ గట్టిగా ఉంది.

మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులను మంత్రి నారాలోకేష్ వివరాలు అడిగి తెల్సుకున్నారు. పులిహోరాలో కర్రీ గట్టిగా ఉంటోందని, ఒక్కోసారి పులుపుగా వస్తోందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గుడ్లు కావాలా, రాగి జావ కావాల అని విద్యార్థులను సరదాగా అడిగారు. తరగతి గదిలో గోడలపై మెటీరియల్ ఎవరు తయారుచేశారని అడిగారు. తామే తయారుచేసామని విద్యార్థులు చెప్పగా వెరీగుడ్ అని కొనియాడారు. భవిష్యత్‌లో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా మంత్రి నారాలోకేష్ ఆకాంక్షించారు. విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.అనంతరం పాఠశాల ఆవరణలోని ఎపిజె అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## పచ్చదనంతో పర్యావరణ సమతుల్యత

విశాఖపట్నం ఆగస్టు 30, ప్రభాతవార్త



మొక్కలునాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి నారా లోకేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం అటవీశాఖ ఆధ్వర్యంలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా ఆయన మధురవాడలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మైదానంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మొక్కలు నాటి ఆ ంధ్రప్రదేశ్ ను హరితాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం సంకల్పించినట్లు చెప్పారు. దీనికోసం శ్రీకారం చుట్టే విధంగా విశాఖపట్నం నగరంలో నేడు వనం-మనం కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. ప్రతీ ఒక్కరూ తమ ఇంటి ముందు పార్కులో తమ పరిధిలో, వీధిలో, ఇంటి ముందు, పార్కులో మొక్కలను పెంచవచ్చని తెలిపారు. పచ్చదనం పర్యావరణ సమతుల్యత లభిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ,అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గెలుపులో అందరి భాగస్వామ్యం

విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

ప్రజా ప్రభుత్వం విజయం సాధించడంలో అందరి భాగస్వామ్యం ఉందని విద్య ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ పట్టణానికి చెందిన కార్పొరేటర్లుతో జిల్లా పార్టీ కార్యాలయంలో మంత్రి సమావేశమయ్యారు ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ విజయానికి అందరం కలిసి పోరాడాం కార్పొరేటర్లు ఓర్పు సహనంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సహజంగా కార్యకర్తలను విస్మరిస్తారు. అలా జరగకుండా చూడాలన్నారు. కార్యకర్తలను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా ప్రజా ప్రతినిధులు కార్పొరేటర్లు పనిచేయాలన్నారు. విశాఖ అమరావతి రాయల సీమలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయన్న మంత్రి ఇసుక విషయంలో నెలకొన్న సమస్యలను పరిస్కరిస్తామన్నారు. కార్పొరేటర్లుతో సమావేశం అనంతరం మంత్రి నారా లోకేష్ పార్టీ అనుబంధ విభాగాల సభ్యులతో సమావేశమయ్యారు.

## లోకేష్ పర్యటనలో జోష్..

విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

రాష్ట్ర విద్య ఐటీ ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ మూడు రోజుల పర్యటన విజయవంతంగా ముగిసింది. లోకేష్ మాటల్లో విశాఖ ను ఐటీ క్యాపిటల్‌గా చేయాలనే ధృఢ సంకల్ప కనిపించింది. విశాఖలో జరిగిన ఏపీఐటీ అసోసియేషన్ ప్రతినిదుల సమావేశంలో పలు విషయాలను స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20లక్షలు ఉద్యోగుల కల్పన ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని దేశంలో ప్రముఖ కంపెనీలను పరిశ్రమలు పెట్టడానికి ఆహ్వానిస్తామని తెలిపారు. ఐఎస్‌బీ తరహాలో విశాఖలో ప్రపంచ స్థాయి ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేసి విశాఖ ను ఐటీ హబ్ గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. రాబోయే ఐదేళ్లలో విశాఖ ను ఒద బిలియన్ డాలర్ల తో ఎకానమీ నగరంగా తీర్చిదిద్దితే సిటీ రూపురేఖలు మారిపోతాయి రాష్ట్రానికి కొత్తగా వచ్చే ఐటీ కంపెనీలలో 90శాతం విశాఖలో ఏర్పాటు చేస్తానని ప్రకటించడంతో నిరుద్యోగ యువత హర్షం వ్యక్తం చేస్తుంది. హైదరాబాద్ నగరాన్ని చంద్రబాబు ఎలా అభివృద్ధి చేసారో అందరికీ తెలిసిందే అని అన్నారు. అటువంటి బృహత్తర కార్యక్రమానికి లోకేష్ శ్రీకారం చుట్టి విశాఖ నగరాన్ని ఎంచుకోవడం ఉత్తరాంధ్ర యువత ఆనందం వ్యక్తం చేస్తుంది. ఊపందుకుంది ఎక్కడా నుంచో విశాఖ కు వచ్చి ఎడా పెడా భూములు కొనగోలు చేసారు. దీనిని అవకాశంగా మలుచుకుని భూములను రెట్టింపు ధరకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మివేసారు రాజధాని నిర్మాణానికి హైకోర్టు బ్రేకులు వేయడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మివేసారు. భూములు అమ్ముకున్న వారే తప్ప కొనుగోలు చేసేవారు. కనిపించలేదు ఈ నేపథ్యంలో విశాఖ ను ఐటీ హబ్‌గా మారుస్తామని యూనివర్సిటీ రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకుని తిరిగి పూర్వవైభవం వస్తుందని రియల్ వ్యాపారులు గంపెడాశతో ఉన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Prameela Behera, W/o Pradeep Kumar Behera previously called Rajashree Behera, Resident of 71-31-1720/1, KKL, Visakhapatnam-5, Now changed my name from Rajashree Behera to Prameela Behera. Hence forth I will be called as Prameela Behera for all purpose.

(Ro.No.21758)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



## అదనపు ఎస్పీగా
# కింజరాపు ప్రభాకర్‌కు పదోన్నతి
### - సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏడీసిపిగా బాధ్యతల స్వీకరణ

విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

అదనపు ఎస్.పిగా పదోన్నతి పొంది సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏడీసీపిగా కింజరావు ప్రభాకర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. 91 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన ప్రభాకర్ గతంలో నగర పోలీసు శాఖ నందు పలు కీలక విభాగాలలో పలు హోదాలలో విధులు నిర్వర్తించి అధికారుల మన్ననలు పొందారు.

## లోకేష్ పర్యటనతో...
# జోష్

- ఐటీ క్యాపిటల్‌గా విశాఖ నగరం
- హర్షం వ్యక్తం చేస్తున్న యువత
- ఊపందుకున్న రియల్ బూమ్


వార్తలు లోపలి పేజీల్లో

## గెలుపులో అందరి భాగస్వామ్యం

- విశాఖ కార్పొరేటర్ల సమావేశంలో మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యలు

## సింప్లిసిటీ... దటీజ్ లోకేష్



- అధికారిక పర్యటన అయినప్పటికీ సొంత నిధులు
- సావధానంగా ప్రజా సమస్యలు విని భరోసా

## వినాయక చవితి నిర్వాహణకు ప్రత్యేక వెబ్‌సైట్

- కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలిసారి ప్రజలు నిర్వహిస్తున్నారు
- మంత్రి నారా లోకేష్

## మాకు .. న్యాయం చేయండి

- అమెరికాలో అరెస్టు అయిన
- తమ కుమారుడిని దేశానికి తీసుకురండి
- అనకాపల్లి జిల్లా కొప్పగుండుపాలెంకి చెందిన ఓ వ్యక్తి విజ్ఞప్తి
- ప్రజాదర్బార్‌లో మంత్రి లోకేష్‌కు వినతుల వెల్లువ

## స్కూళ్లను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- భీమిలి కస్తూర్బా గాంధీ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి లోకేష్
- స్కూల్ సౌకర్యాలపై ఆరా
- స్కూల్ కమిటీలు భాగస్వామ్యం వహించాలి

## చంద్రంపాలెం జడ్పీ హైస్కూల్ సందర్శన

- సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న మంత్రి నారా లోకేష్



## పర్యాటక రంగానికి ఊపిరి పోస్తాం




## పూడిమడక ఫిషింగ్ హార్బర్‌కు
# ప్రధాని శంకుస్థాపన


6లో

- మహారాష్ట్రలోని పల్గర్ జిల్లా నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించిన మోదీ
- నిర్మాణ వ్యయం రూ. 1200 కోట్లు

# 60 లక్షలు మొక్కలు నాటారా?

- ఇది అటవీశాఖ మాయాజాలం
- సోషల్ ఆడిట్ చేయించండి.. అవినీతి బయటపడుతుంది
- రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు


6లో

### జామిగూడ వసతి గృహంలో
## 79 మంది విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్
### 54 మందిని అరకు ఏరియా అసుపత్రికి తరలింపు

అరకులోయ, ఆగస్టు 30 ప్రభాతవార్త

డుంబ్రిగూడ మండలం కొర్రాయి పంచాయితీ జాముగూడ మండలం గిరిజన సంక్షేమ బాలిక ఆశ్రమ పాఠశాల వసతి ఋహంలో శుక్రవారం సాయంత్రం ఫుడ్ పాయిజన్ అయ్యింది. ఈ సంఘటనలో 79 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వసతి గృహంలో 79 మంది విద్యార్థినులు ఉండగా 54 మందిని అరకు ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం ఎప్పటిలాగేభోజనాలకు వెల్లిన విద్యార్థినులు కొద్దిసేపటి తర్వాత అస్వస్థతకు గురి కావడంతో పరిస్థితిని గమనించిన సిబ్బంది వారిని హుటా హుటిన చికిత్స నిమిత్తం అరకు ఏరియా ఆసుపత్రికి తరలించారు. వసతి గృహంలో సాయంత్రం భోజనంలో కోడిగుడ్డు, సాంబారు రసం పెట్టగా వాటిని తిన్న విద్యార్థినులు అస్వస్థతకుగురైనట్లు తెలుస్తోంది. కాగా అస్వస్థతకు గురైన విద్యార్థినులకు అరకు ఏరియా అసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతున్న విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ఆసుపత్రి వైద్యాధికారి డా.ఆదిత్య తెలిపారు. ఇదిలా ఉండగా నిర్వాహకుని నిర్లక్ష్యమే కారణమని స్థానికులు చెప్పుకుంటున్నారు.

**అస్వస్థతకు గురైన విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆదేశాలు..**

అల్లూరి జిల్లా డుంబ్రిగూడ మండలం రిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారంతో విద్యార్థినులు ఆస్వస్థతలకు గురిఅయిన ఘటనపై ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులు జిల్లా అధికారులతో మాట్లాడారు. అనారోగ్యంతో అరకులోయ రియా సుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై జిల్లా అధికారుతో మాట్లాడారు. వారిని అప్రమత్తం చేశారు. వద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.


6లో

## బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖ ప్రారంభం

- విశాఖ రీజియన్ పరిధి పాచిపెంటలో ఏర్పాటు



## సీఎంను కలిసిన కర్రి సాయికృష్ణ

విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం ఆయన చంద్రబాబునాయుడుతో వివిధ అంశాలపై చర్చించారు. అలాగే నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలియజేశారు. ఈయనతోపాటు తదితరులు ఉన్నారు.

## పల్లా సునీల్ కుమార్‌కు నీట్‌లో ఆల్ ఇండియా ర్యాంక్...

### సునీల్ కుమార్ ను అభినందించిన యాదవ కుల శ్రేష్టులు కుండలి సాయి...



పాయకరావుపేట :ఆగస్టు 30 ప్రభాతవార్త

కష్టపడి కాదు ఇష్టపడి చదివాడు వైద్య వృత్తి ద్వారా అందరికీ సేవలు అందించాలన్న ఆ యువకుడి మనో సంకల్పానికి భగవంతుని ఆశీస్సులు కూడా తోడవడంతో ఆల్ ఇండియా లోనే ర్యాంక్ సాధించడంతో పీజీ కోర్స్ చదివేందుకు అతను కోరుకున్న టాపర్ కాలేజీలోనే సీటు పొందే అవకాశం దక్కించుకున్నారు. వివరాల్లోకి వెళ్తే అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం



పాయకరావుపేట మండలం నామవరం గ్రామానికి చెందిన పల్లా భుజంగరావు కుమారి దంపతుల కుమారుడు పల్లా సునీల్ కుమార్ ప్రస్తుత ఏడాది 2024లో నీట్ లో ఆల్ ఇండియా ర్యాంకు3000 సాధించారు. రాజమండ్రిలో జిఎస్ఎల్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ ప్రస్తుతం సునీల్ పూర్తి చేసుకున్నారు. అనంతరం పీజీకి ఎంట్రన్స్ పరీక్ష రాసిన సునీల్ కుమార్ కు ఆల్ ఇండియా లోనే 3000టాపర్ ర్యాంకు సాధించారు. ఇంతటి అత్యుత్తమ ర్యాంకు సాధించిన సునీల్ కుమార్ తాను కోరుకున్న టాపర్ కాలేజీలలో ఏకాలేజీలో కైనా చేరేందుకు పూర్తి అర్హత పొందారు. తన తల్లిదండ్రులు పల్లా భుజంగరావు ,కుమారి సంపూర్ణ ప్రోత్సాహంతోనే తాను నీటిలో ఆల్ ఇండియా ర్యాంకు సాధించడం జరిగిందన్నారు. వైద్య వృత్తి అంటే తనకు ఎంతగానో ఇష్టమని జనరల్ సర్జన్ గా కోర్స్ తీసుకుని న్యూరో సర్జన్ గా సేవలందించాలన్న తన ఆకాంక్ష తెలియజేశారు. పీజీ ఎంట్రన్స్ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన పల్లాసునీల్ కుమార్ ను యాదవ కుల శ్రేష్టులు కుండలిసాయి అభినందించారు. యాదవ కులంలో పుట్టిన సునీల్ ఆ కులానికి వన్నె తెచ్చారని ఆల్ ఇండియా లోనే టాప్ ర్యాంక్ సాధించిన తన మిత్రుడు పల్లా భుజంగరావు (బుజ్జి ) తనయుడు సునీల్ కు ఆత్మీయ కులస్తులు అందరి తరపున అభినందనలు తెలియజేస్తున్నట్లు యాదవ కుల శ్రేష్టులు కుండలి సాయి ఈసందర్భంగా తెలియజేశారు. పీజీ ఎంట్రన్స్ పరీక్ష లో ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన తన కొడుకు సాధించిన విజయం పట్ల తండ్రి భుజంగరావు సునీల్ కుమార్ ను హృదయానికి హత్తుకొని తన్మయత్వం చెందారు. ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన సునీల్ కుమార్ కు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ,జనసేన పార్టీ నాయకులు తోట నగేష్, నామవరం మాజీ గ్రామ సర్పంచ్ పల్లా బాబురావు, గొల్లప్రోలు మండలం చిన్న జగ్గంపేట సర్పంచ్ ఒమ్మి కాసులు తదితరులు అభినందనలు తెలియజేశారు. ఇదిలా ఉండగా పల్లా భుజంగరావు కుమారి దంపతుల చిన్న కుమారుడు భార్గవస్వామి కర్ణాటకలో నిట్ సూరత్ కల్ లో బీటెక్ పూర్తి చేశారు. ఇద్దరు కుమారులను విద్యావంతులుగా తీర్చిదిద్ది అత్యున్నతమైన స్థాయికి చేర్చే విషయంలో విశిష్టమైన పాత్ర పోషించిన తల్లిదండ్రులు పల్లా భుజంగరావు కుమారి దంపతులు సమాజంలో ఆదర్శప్రాయంగా నిలిచారు.

## గొల్లగూడెంలో యుద్ధప్రాతిపదికన దోమల మందు పిచికారి



వి.ఆర్.పురం, ఆగస్టు, 30, ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లి (గొల్లగూడెం) గ్రామంలో శుక్రవారం యుద్ధప్రాతిపదికన దోమల మందు పిచికారి చేశారు. ఎంపిపి కారం లక్ష్మి, స్థానిక సర్పంచ్ పూనెం సరోజినీలు దగ్గరుండి పనులను పరిశీలించారు. ఈ సంధర్భంగా ఎంపిపి లక్ష్మి మాట్లాడారు. పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, సిపిఎం మండల నాయకులు పంకు సత్తిబాబు, పొడియం శ్రీరామమూర్తి, కమ్మచిచ్చు సత్యనారాయణ, నాళ్ళారపు ప్రకాష్ రావు, చల్లా హజరత్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత కావాలి



ఆనందపురం, ఆగస్టు, 30, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ అందరి ధ్యేయం కావాలని తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి నాయుడు చెప్పారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా వనం– మనం కార్యక్రమం కింద శుక్రవారం గ్రామంలో విరివిగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ బి.ఆర్.బి నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి భావితరాల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవరాజు, ఎన్ ఆర్ జి ఎస్ టిఏ అల్లాడ తిరుమలరావు, నాయకులు తాత్రాజు అప్పారావు, మజ్జి వెంకట్రావు, మజ్జి రమేష్ నాయుడు పాల్గొన్నారు.

## చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలి



ఆనందపురం, ఆగస్టు, 30, ప్రభాతవార్త

పంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను అధికారులు సక్రమంగా నిర్వహించి పంచాయతీల ఆదాయాలను పెంచాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం.శ్రీనివాసరావు సూచించారు. ఆయన శుక్రవారం మండలంలోని వేములవలస, గంభీరం పంచాయతీలలో ఏర్పాటుచేసిన చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను సందర్శించారు. ఆయన వెంట ఈవోపీఆర్డి కెల్ల రామారావు, వేములవలస, గంభీరం పంచాయితీల కార్యదర్శులు రామకృష్ణ నాయుడు, చలపతిరావు ఉన్నారు.

## ఒక్క రోజులోనే పింఛన్ అందరికీ అందాలి : ఎండిఓ శ్రీనివాసరావు



నక్కపల్లి, ఆగస్టు, 30, ప్రభాతవార్త

మండలంలోని రాష్ట్రంలో ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగా పింఛన్లు పంపిణీ కార్యక్రమం మొదలు పెడుతున్న నేపథ్యంలో ఒక్కరోజులోనే అందరికీ పింఛన్ చేరేలాగా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని ఎండిఓ వి. శ్రీనివాసరావు ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ మండల పరిషత్ సమావేశ మందిరం లో శుక్రవారం కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్స్ తో సమావేశం నిర్వహించి చర్చించారు, శనివారం ఉదయం 5 గంటల నుండి లబ్ధిదారులు కు ఇళ్ళవద్దకు వెళ్లి పంపిణీ చేయాలని ఎంపీడీఓ ఆదేశించారు, అన్ని గ్రామం లలో 100%పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమం నందు నర్సీపట్నం డి ఎల్ పి ఓ మూర్తి ,ఈవో పి ఆర్ డి సత్యనారాయణ, ఏవో దెందుకూరు సీతారామరాజు, మూర్తి పాల్గొన్నారు.

## నేషనల్ ఆన్‌లైన్ యోగా పోటీల్లో మూడో స్థానం

### ఉపమాక గ్రామానికి చెందిన సోదరులు భరద్వాజ్, రుత్విక్ ప్రతిభ



నక్కపల్లి, ఆగస్టు, 30, ప్రభాతవార్త

ఈనెల 23 నుండి 25 వరకూ ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కర్ణాటక బీకేఎస్ అయ్యంగార్ 82వ మెమోరియల్ నిర్వహించిన జాతీయ స్థాయి ఆన్ లైన్ యోగా ఛాంపియన్‌షిప్ పోటీల్లో నక్కపల్లి మండలం ఉపమాక గ్రామానికి చెందిన సోదరులు తృతీయ స్థానంలో నిలిచారు. 20 నుండి 25 ఏళ్ల విభాగంలో దవరసింగి భరద్వాజ్, 12 నుండి 15 ఏళ్ల విభాగంలో దవరసింగి ఆదిత్య రుత్విక్ తృతీయ స్థానం సాధించినట్లు గురువారం నిర్వాహకులు పుల్లేటి సతీశ్ స్థానిక విలేకర్లకు చెప్పారు. గత ఏడాది కూడా ఆదిత్య రుత్విక్ జాతీయ స్థాయి యోగా ఛాంపియన్ షిప్ ఆన్‌లైన్ పోటీల్లో రెండోస్థానం సాధించారు. ఈ మేరకు ఈ సోదరులిద్దరిని ఉపమాక గ్రామానికి చెందిన పలువురు అభినందించారు. ఆదిత్య రుత్విక్ నర్సీపట్నం ఎం జేపీ గురుకులంలో 9వ తరగతి చదువుతుండగా, భరద్వాజ్ రాజమహేంద్రవరం వీజీఎస్ కళాశాలలో బీ.ఫార్మసీ మూడో సంవత్సరం చదువుతున్నారు.

## 1 నుండి బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



రాజవొమ్మంగి ఆగస్టు, 30, ప్రభాతవార్త

ఒకటో తేదీ నుండి మండలంలో గల అన్ని గ్రామాల్లో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించాలని బీజేపీ అరకు పార్లమెంట్ పార్టీ కన్వీనర్ బి.వి.భారతి పార్టీ శ్రేణులను కోరారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలం నెల్లిమెట్ల గ్రామంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు తాము సూరిబాబు అధ్యక్షతన బిజెపి పార్టీ ముఖ్యనేతలతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా బిజెపి ప్రెసిడెంట్ డి.వి.డి. ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ద్వారా చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి వివరించాలన్నారు.ఈకార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు, అరకు పార్లమెంట్ కన్వీనర్ బి.వి భారతి బిజెపి ప్రెసిడెంట్ డి.వి.డి. ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఈక శ్రీను, కార్యదర్శ సభ్యులు బోది శివశ్రీ, బిజెపి మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఈక చిన్న నాగరాజు, బీమిరెడ్డి సత్యనారాయణ, లావేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ పాడేరు డిపో మేనేజర్ వేదుల శ్రీనివాసు పదవి విరమణ

### ఘనంగా డీఎం శ్రీనివాసు దంపతులకు సన్మానం



పాడేరు, ఆగస్టు, 30, ప్రభాతవార్త

ఆర్టీసీ పాడేరు డిపో మేనేజర్ వేదుల శ్రీనివాసు పదవి విరమణ సందర్భంగా డిపోలో ఆర్టీసీ ఉద్యోగులు పదవి విరమణ సన్మాన సభను ఘనంగా ఏర్పాటు చేసారు.పదవి విరమణ చేస్తున్న డిపో మేనేజర్ శ్రీను వాసు దంపతులకు డిపో ఉద్యోగులు, డ్రైవర్, కండక్టర్స్, గ్యారేజ్ సిబ్బంది,ఆర్టీసీ వివిధ కార్మిక సంఘాలు, ఇతర శాఖల అధికారులు,ఉద్యోగులు,సమాచార శాఖ అధికారులు,ఉద్యోగులు తదితరులు పూల దండలు వేసి,శాలువాలు కప్పి,పూల బోకేలు జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గత 36 యేళ్లగా వివిధ హోదాల్లో అంకితభావంతో సంస్థ అభివృద్ధికి లక్ష్యంగా క్రమశిక్షణతో అందరి మన్ననలు పొందుతూ ఉత్తమ మేనేజర్ గా అవార్డులు పొందిన డీఎం శ్రీనివాసు సేవలను పలువురు కొనియాడారు.డీఎం పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ఆర్టీసీ రీజియన్ నుంచి శ్రీకాకుళం ఆర్టీసీ డీఎం రెడ్డి,డిపో అధికారులు శ్రీనివాస్,ప్రసాద్, ఎస్ ఎం యు రమణ,పీవీ ఎన్ రావు,నారాయణ,ప్రసాద్,బాబు,డీపో మేనేజర్ ని సన్మానిస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు సిబ్బంది. డివిజనల్ గోవిందరాజులు, డివిజన్ పి ఆర్ ఓ పి రాము, సీనియర్ జూనియర్ సహాయకులు పల్కా శ్రీనివాసరావు, కె. సంధ్యారాణి ఆర్టీసీ కార్మికులు ఉద్యోగులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

## సభ్యత్వ నమోదే, పార్టీ బలోపేతానికి పునాది...!



కొయ్యూరు, ఆగస్టు, 30, ప్రభాతవార్త

సభ్యత్వ నమోదే పార్టీ బలోపేతానికి పునాది వంటిదని, కావున ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని బీజేపీ పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడ కృష్ణారావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలో బీజేపీ మండల కన్వీనర్ స్వర్ణ సమావేశం నిర్వహించారు. Obviously 33 పంచాయితీల్లోని,56 పోలింగ్ బూత్ లలో సభ్యత్వాలు చురుగ్గా నమోదు చేయించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల బిజెపి నేతలు మేడిపాలెం చుక్కారావు, మురుకుర్తి అప్పలరాజు, అలోజి రాజు, మచ్చల మంగళల్లి, గాలి దేవుడు, బొంకు రామ, నెల్లి సత్తిబాబు పాల్గొన్నారు.

## ఆడాకులలో ఆగని ఇసుక అక్రమ తరలింపు?



కొయ్యూరు, ఆగస్టు, 30, ప్రభాతవార్త

రెవిన్యూ, పోలీసు అధికారుల కళ్ళుగప్పి మండలంలోని ఆడాకులలో ఇసుక అక్రమ తరలింపు కొనసాగుతూనే ఉంది. ఆడాకుల కాలువలో ఇసుక మెండుగా ఉండటంతో కొంతమంది ట్రాక్టర్ యజమానులు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. వేల్లో వ్యాపారం చేస్తున్నట్లు విమర్శలు వినబడుతున్నాయి. అక్రమార్జన వ్యామోహంలో కాలువలో ఇసుకను అతిగా తవ్వడం వలన గుంటలు ఏర్పడి, ఆ గుంటల్లో నీరు చేరి మున్ముందు ప్రమాదాలు సంభవించవచ్చునని కొంతమంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ఇసుక అక్రమ తరలింపును అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## దోమల వృద్ధి నివారణపై జాగ్రత్తలు వహించండి : కేఎన్ఆర్ , స్టాలిన్



గాజువాక, ఆగస్టు, 30, ప్రభాతవార్త

గాజువాక పాతకర్నవానిపాలెం రామాలయం దగ్గర గల సామాజిక భవనం వద్ద జివియంసి మలేరియా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగా గాజువాక బిజెపి కన్వీనర్, విశాఖ విమానాశ్రయం సలహాదారు కమిటీ సభ్యులు కరణంరెడ్డి నరసింగరావు, వార్డు కార్పొరేటర్ ఏజె.స్టాలిన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ డెంగ్యూ,చికెన్ గున్యా , మలేరియా వంటి విషజ్వరాలు ప్రభల కుండా వుండాలంటే పరిసర ప్రాంతాలు శుభ్రంగా వుంచాలని అన్నారు. కాలీ కొబ్బరి బొండాలు,పాత టైర్లు,పూల కుండీల్లో నీరు నిలువ ఉండడం వల్ల లార్వా వృద్ధి చెంది దోమలు పుడతాయని అన్నారు. వాటి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. వారానికి ఒక రోజు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని అన్నారు. అనంతరం అన్ని వీదుల్లో వున్న కాలువల్లో దోమల నివారణకు మందు పిచికారీ చేయించారు. కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీ కృష్ణవేణి,గ్రామ పెద్దలు సిరసపల్లి అప్పారావు,అర్పీలు,జివియంసి సిబ్బంది , స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు వైసిపి నాయకులకు లేదు

### - టిడిపి నేత ఆచంట శ్రీనివాస్ రావు



వి.ఆర్.పురం, ఆగస్టు, 30, ప్రభాతవార్త

పోలవరం ప్రాజక్ట్ నిర్వాసితుల విషయంలో,కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు వైసిపికి నాయకులకు లేదని, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ రావు స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రం రేఖపల్లిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, ఆపార్టీ మండల ప్రధాన కార్యాదర్శి బురక కన్నారావు అధ్యక్షతన పార్టీ కార్యాకర్తల సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ రావు మాట్లాడారు. 2019 నుండి 2024 వరకు వైసిపి ప్రభుత్వం మే అధికారంలో ఉన్న విషయాన్ని ఆ పార్టీ నాయకులు మరచిపోతున్నారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చి మూడు నెలలు మాత్రమే కావస్తుందని, 5.దేళ్లపాటు పాలించిన మీ ప్రభుత్వం పోలవరం నిర్వాసితులకు చేయని న్యాయం, అదికారంలోకి వచ్చిన 3.నెలల్లోనే కూటమి ప్రభుత్వం ఎలా చేయగలుగుతుందని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు మీద ఉన్న శ్రద్ధ, నిర్వాసితుల మీద లేదని వైసిపి నాయకులు మాట్లాడుతుండటం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో జడ్ పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జడ్ పిటిసి ముత్యాల రామారావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, ఆ పార్టీ మండల నాయకులు పాయం రామారావు, ముత్యాల చంద్రశేఖర్, రేవు సింహాచలం, బొర్ర సూరి, బొర్రా ఆదినారాయణ, బింగి విష్ణుమూర్తి, మోదుగు వెంకన్న బాబు, ముత్యాల శంకర్రావు, పాల్గొన్నారు.

## రామవరం హైస్కూల్‌కు స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్‌లో మూడవ స్థానం



ఆనందపురం, ఆగస్టు, 30, ప్రభాతవార్త

మండలంలోని రామవరం హై స్కూల్ లో చదువుతున్న పలువురు విద్యార్థులు క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో ప్రభుత్వం అందించిన స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స లెన్స్ అవార్డులలో పాఠశాలకు జిల్లాలో మూడవ స్థానం దక్కింది. ఇక్కడ విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించడంతోపాటు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు. కబడ్డీ, షార్ట్ పుట్, త్రోబాల్, బేస్ బా ల్ వంటి అంశాలలో విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఓవరాల్ గా 100 పాయింట్లు సాధించారు. దీంతో జిల్లాలో ఐదు పాఠశాలలను ఇందుకోసం ఎంపిక చేయగా అందులో రామవరం హైస్కూలు మూడవ స్థానంలో నిలిచింది. ఈ మేరకు ఆ విద్యార్థులను సర్పంచ్ ఎర్ర రాజు, పాఠశాల కమిటీ చైర్మన్ ఎస్ రామచంద్ర, హెచ్ఎం నాగమణి, పిఈటి నారాయణమూర్తి, గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీలకు వెళ్లే విద్యార్థులను ప్రోత్సహించి ఆదుకుంటామని చెప్పారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జనసేన నాయకులు పుర్రె సురేష్ యాదవ్



గాజువాక, ఆగస్టు, 30, ప్రభాతవార్త

ఫ్రైడే– డ్రై డే కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ మలేరియా విభాగం ఆధ్వర్యంలో జీవీఎంసీ 59 వ వార్డు ములగాడ హౌసింగ్ కాలనీ, ఎన్జీవో కాలనీ లో అవగాహన ర్యాలీ సదస్సు నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి 59 వ వార్డు జనసేన పార్టీ నాయకులు పుర్రె సురేష్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై వర్షాకాలం లో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు పిల్లలకి, చుట్టుపక్కల ప్రజలకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్వైజర్ రవికుమార్, వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్,ప్రతిభ స్కూల్ ప్రిన్సిపల్ తోనంగి వెంకటరమణి, జన సైనికులు జగ్గం శీను, ఆకుల శీను, గుండు మోహన్, స్థానిక ఆర్పీలు మంజులత,రాజకమల, తెరిస్సా, నాగదేవి, రమణి,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, మలేరియా సిబ్బంది, శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెట్టి ఏర్పాటు చేయాలని కమిషనర్ కు వినతి..



నక్కపల్లి, ఆగస్టు, 30, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో 8 మత్స్యకార గ్రామా లకు చెందిన కుటుంబాలు 3144 లైసెన్స్ 524 ఉన్నాయని అటువంటి మత్స్యకారి కుటుంబాలకు న్యాయం చేయాలని అందుకు అవసరమైన ఒక మినీ జెట్టి మత్స్యకారుల కోసం ఏర్పాటు చేయమని ఏపీ రాష్ట్ర మత్స్యకార కమిషనర్ డోల శంకర్ కు మత్స్యకార గ్రామాల నాయకులు విన్నవించుకున్నారు. ఎనిమిది గ్రామాల మత్స్యకారులు శుక్రవారం కలిశారు. ఆ సమయంలో సముద్రంలో వేట చేసుకొని జీవనోపాధి కోసం మత్స్యకార నాయకులు వారి సమస్యలపై వినతిపత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో పిక్కి రాంబాబు గరికి సింహాద్రి, కొవిరి వెంకటేష్, పిక్కి సత్తియ్య, పిక్కి గంగారాజు ,పిక్కి దేవుడు, వాసుపల్లి నూకరాజు, వాసుపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో వనమహోత్సవం



రాజవొమ్మంగి ఆగస్టు, 30, ప్రభాతవార్త

రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజవొమ్మంగి అటవీశాఖాధికారి మడకం అబ్బాయిదొర ఆధ్వర్యంలో వనమహోత్స వ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ వెంకటలక్ష్మి, సర్పంచ్ రమణి, ప్రజాప్రతినిధులు , అధికారులు మొక్కలను నాటారు. అనంతరం అందరూ వనమహోత్సవం పై ప్రతిజ్ఞను చేశారు. ఇంటా బయటా వనాలను పెంచుతానని, చెట్లు నరకమని, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ప్రమాణాన్ని చేశారు. వ్యాసరచన పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటిన విద్యార్థులకు ప్రశంసపత్రాలను ప్రజాప్రతినిధులు, అధికారులు అందించారు. ఈకార్యక్రమంలో రేంజర్ అబ్బాయిదొర, డిప్యూటీ తహసీల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ. పి.ఓ సురేష్ కుమార్, సి.ఐ. సన్యాసినాయుడు, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ గొల్లపూడి రమణి, ఎంపిటిసి కనిగిరి గంగ దుర్గ, గొల్లపూడి పెద్దిరాజు, విద్యాకమిటీ చైర్మన్ మరిచర్ల శ్రీను, హెచ్.యం డి.వి.గోపాలకృష్ణ, కూటమి నాయకులు బోదిరెడ్డి త్రిమూర్తులు, గణజాల తాతారావు, బారంగి అనుదీప్, వాసంశెట్టి గంగాధర్, అటవీ సిబ్బంది మధు, రాము, విద్యార్థులు , విద్యాకమిటీ సభ్యులు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు. రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ లో సి.ఐ సన్యాసినాయుడు. మొక్కలను నాటారు. మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామంలో పాఠశాల వద్ద సెక్షన్ ఆఫీసర్ సుబ్బయ్యమ్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ తొంటా అదిరాజు, మహిళలు మొక్కలను నాటారు.

## మోరిగడలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు



దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 30, ప్రభాతవార్త

మండలం గసభ పంచాయతీ మోరిగడ గ్రామం లో జాతీయ నేత్రదాన పక్ష ఉస్తవాలు సందర్భంగా విద్యార్థులకు నేత్రదానంపై అవగాహన మరియు గ్రామం లో విద్యార్థులచే రాలి నిర్వహించ బడినది ఈ కార్య క్రమంలో కిల్లోగూడ వైద్య అదికారి డాక్టర్ కే.కుమార్ రత్నా ఆప్తమ్మిక్ అదికారి పి.వి.కే అప్పరావ్, హేచ్.వి జానకమ్మ, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 8వ జోన్‌లో పలు ప్రాంతాలను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



విశాఖపట్నం, ఆగస్టు, 30, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ పి. సంపత్ కుమార్ 8వ జోన్ 89, 92 వార్డుల పరిధిలోని చంద్ర నగర్, కొత్తపాలెం ,గోపాలపట్నం తదితర ప్రాంతాలలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పి.జి.వి.ఆర్ నాయుడు (గణబాబు) తో కలిసి పర్యటించారు.ఈ పర్యటనలో కమిషనర్ కు స్థానిక సమస్యలను శాసనసభ్యులు వివరించారు. ముందుగా 89 వ వార్డు చంద్ర నగర్ లో న్యూ అండర్ పాస్ బ్రిడ్జి ప్రాంతాన్ని కమిషనర్ పరిశీలించారు. అండర్ పాస్ బ్రిడ్జి వద్ద వర్షపు నీరు నిల్వ లేకుండా ఆ నీటిని వెంటనే పంపింగు జరిపే విధాన ప్రక్రియ బాగుందని ఇదే మాదిరిగా మర్రిపాలెం 104 ఏరియా, రామ్మూర్తి పంతులుపేట అండర్ పాస్ ల వద్ద కూడా ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు, వాహన రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అండర్ పాస్ బ్రిడ్జిలు నిత్యం పరిశుభ్రంగా ఉంటాయని శాసనసభ్యులు కమిషనర్ ను కోరగా, ఆయా ప్రదేశాలను పరిశీలించాలని ఇంజినీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు.కొత్తపాలెం ప్రధాన రహదారి ప్రాంతం లో డ్రైనేజీ వ్యవస్థ లేనందున వర్షపు నీరు , మురుగు నీరు చేరి రోడ్డు పై గుంతలు ఏర్పడడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగడమే కాకుండా, ద్విచక్ర వాహనదారులు, ప్రజలు ప్రమాదాల గురవుతున్నారని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని శాసనసభ్యులు కమిషనర్ కు తెలిపారు. స్పందించిన కమిషనర్ ప్రస్తుతం తాత్కాలికంగా నీరు పోయే మార్గాన్ని ఏర్పాటు చేయాలని, అవసరమైనచో రైల్వే అధికారులతో చర్చలు జరిపి ఆ ప్రాంతంలో మురుగు నీరు, వర్షపునీరు పోయేందుకు కల్వర్టు లేదా శాశ్వతంగా కాలువలను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రధాన ఇంజినీర్ వినయ్ కుమార్ ను కమీషనరు ఆదేశించారు.అనంతరం గోపాలపట్నం ప్రాంతంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా హరితాంధ్ర కోసం అడుగేద్దాం అనే నినాదంతో స్కూల్ ఆవరణలో శాసనసభ్యులు కమీషనర్ సంయుక్తంగా మొక్కను నాటి అందరికీ స్ఫూర్తినిచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు, విశాఖ నగరంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు, అందంగా తీర్చిదిద్దేందుకు, నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. స్కూల్ ప్రాంగణంలోనున్న క్రీడా మైదానాన్ని పరిశీలించి వాకింగ్ ట్రాక్, లైటింగ్, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని శాసనసభ్యుల విజ్ఞప్తి మేరకు వాటిని పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రధాన ఇంజినీర్ కు కమిషనర్ ఆదేశించారు.ఈ పర్యటనలో కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, బొమ్మిడి రమణ, మొల్లి ముత్యాలు, జీవీఎంసీ జోనల్ కమిషనర్ హేమావతి, పట్టణ ప్రణాళిక అధికారి సురేష్ కుమార్, ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ రామమోహనరావు, తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటిన అటవీశాఖాధికారులు



దేవీపట్నం, ఆగస్టు, 30, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం రాష్ట్ర ప్రభుత్వం మానవ మహోత్సవ కార్యక్రమం లో భాగంగా ఈరోజు దేవీపట్నం మండలం ఇందుకూరుపేట జడ్పీహెచ్ హై స్కూల్ నందు అటవీ శాఖ అధికారులు ఫారెస్ట్ రేంజర్ దుర్గ కుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో స్థానిక ఎం పి పి కుంజం మురళి zptc శిరసం సత్యవేణి పెద్దబ్బు కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ మర్రి చెట్ల బుజ్జి బాబు మాగారపు బాబురావు జనసేన మండల అధ్యక్షులు చారపు వెంకట రాయుడు దివిటి ఆంజనేయులు స్కూలు యాజమాన్యం తదితర నాయకులు పాల్గొన్నారు.

## దోమలు వ్యాప్తి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



ఆనందపురం, ఆగస్టు, 30, ప్రభాతవార్త

వర్షాకాలంలో దోమల వ్యాప్తి లేకుండా అందరూ కృషి చేయాలని ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గంగునాయుడు కోరారు. మండలంలోని కుసులువాడ పంచాయితి ఇచ్చాపురం గ్రామంలో ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జరుగుతున్న డ్రై డే కార్యక్రమాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే దోమల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు. ఇంటిలో నీటి నిల్వలు ఎక్కువ రోజులు వుంచితే వాటిలో దోమలు గుడ్లు పెడతాయని తద్వారా దోమలు వృద్ధి చెందుతాయని తెలిపారు. లార్వా దశ లోనే దోమల వ్యాప్తిని అరికట్టాలని, దాని కోసం వారానికి ఒకసారి పూర్తిగా నీటి నిల్వలు తీసివేసి కొత్త నీటిని నింపాలని సూచించారు. తాగి పడవేసిన కొబ్బరి బోండాలు, టీ కప్పులలో వర్షం నీరు చేరి దోమల వ్యాప్తి చెందుతాయని చెప్పారు. సామాజిక ఆరోగ్య అధికారి పి సాంబమూర్తి మాట్లాడుతూ నిల్వ ఆహార పదార్థాలను తీసుకోరాదని చెప్పారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అరోగ్య పర్యవేక్షకులు కృష్ణ మోహన్ , ఎం ఎల్ హెచ్ పీ స్వర్ణలత, ఏ ఎన్ ఎం మెట్ట దేవి, ఆశ కార్యకర్త దేముడమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు పాడి గేదె మృతి



రాజవొమ్మంగి ఆగస్టు, 30, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామంలో పోలీస్ స్టేషన్ వెనుక పొలాల్లో మేతకు వెళ్లిన పాడి గేదె శుక్రవారం మధ్యాహ్నం విద్యుత్ షాక్ కు గురై చనిపోయింది. జడ్డంగి గ్రామానికి చెందిన చిక్కాల చిన్న అనే రైతుకు చెందిన ఈ గేదె కు దూడ కూడా ఉంది. విద్యుత్ షాక్ వల్లే గేదె చనిపోయినట్లు సబ్ ఇంజనీర్ సురేష్ కుమార్ ను ఫోన్ లో వివరణ కోరగా తెలిపారు.

## అంతర పంటలపై రైతులకు తెలుపండి : ఏపిఓ సురేష్ కుమార్



రాజవొమ్మంగి ఆగస్టు, 30, ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో ఈఏడాది 272 మంది గిరిజన రైతులు చేపట్టిన 335.50 ఎకరాల్లో జీడిమామిడి, కొబ్బరి, మామిడి, పామాయిల్ పంటల మధ్యలో అంతర పంటలు సాగు చేయడంపై ఉపయోగాలను రైతులకు అవగాహన కల్పించాలని రాజవొమ్మంగి ఉపాధిహామీ ఏ. పి.ఓ సురేష్ కుమార్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం రాజవొమ్మంగి కార్యాలయ మీటింగ్ హాలులో సమావేశం జరిగింది. సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ ఉద్యానవన పంటల సాగుపై వచ్చే నెల నుండి మొక్కలు పెంపకానికి నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో జె.ఈ. శ్రీనివాస్ రెడ్డి, టి.ఏ లు సుబ్బారెడ్డి, పెంటన్నదొర, లక్ష్మమ్మ, లోవకుమారి, తులసి తేజస్విని, రాజబాబు, దుర్గ శ్రీను , ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు..

## కె.జి.బి.విలో వన మహోత్సవం : ఎంఇఒ కె.నరేష్



నక్కపల్లి, ఆగస్టు, 30, ప్రభాతవార్త

స్థానిక కె.జి.బి.వి పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు, అధికారులు ఘనంగా నిర్వహించారు.స్థానిక గ్రామ సర్పంచ్ నేతల జయరత్న కుమారి, ఎంపీపీ. ఏనుగుపల్లి రత్నం, వైస్ సర్పంచ్ వీసం రాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొప్పిశెట్టి వెంకటేష్ ల చేతులమీదుగా నీడనిచ్చే కానుగ, వేప, బాదం తదితర మొక్కలను పాఠశాల ఆవరణలో నాటారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ చెట్లను నాటకం వలన బహుళ ప్రయోజనాలు, ఉంటాయని, పర్యావరణ హితాన్ని అందరూ కాంక్షించాలని అన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలవలన వాతావరణం రోజు ,రోజుకూ కలుషితం,అవుతుందని, చెట్లు కార్బన్ డై ఆక్సైడ్ ను గ్రహించి ఆక్సిజన్ ను ఉత్పత్తి చేయడంవలన హానికరమైన వాయువులను నియంత్రించవచ్చని , మనం చెట్లు నాటడానికి ఇది ఒక ప్రధానకారణమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్, డి.ఎల్ పురం మాజీ సర్పంచ్ గింజాల లక్ష్మణరావు, టి.డి.పి. టౌన్ ప్రెసిడెంట్ లోవరాజు, కె.జి.బి.వి. స్పెషల్ ఆఫీసర్ సలీమా తదితరులు హాజరయ్యారు

## జెట్టి నిర్మాణం కోసం కలెక్టర్‌కు వినతి



నక్కపల్లి, ఆగస్టు, 30, ప్రభాతవార్త

మండలం లోని రాజయ్య పేట శివారు బోయపాడు గ్రామం తరపున జెట్టి నిర్మాణం చేపట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ కు ఆ ప్రాంతపు మత్స్యకార నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. వీలైనంత తొందరగా జెట్టి నిర్మాణం చేపట్టి మా మత్స్య కారులు వలసలకు అడ్డుకట్ట వేస్తారని రాజయ్య పేట శివారు బోయపాడు గ్రామ ప్రజల మైన మేము శతాబ్దం పై బడి మా తాతలు తండ్రులు కాలం నాటి నుండి బోయపాడు గ్రామంలో నివాసం ఉంటున్నాము మా అందరికి సముద్రమే జీవనాధారం సముద్రంలో వేటకు వెళ్ళి వస్తేనే గానీ పూట గడవని పరిస్థితి అని కలెక్టర్కు విన్నవించుకున్నారు. జెట్టి నిర్మాణం కొరకు అనుమతులు మంజూరు చేశారు. నిర్మాణాలు చేపట్టలేదని మాజీ చైర్మన్ మాతా గురునాథ రావు వాసుపల్లి నూకరాజు కలెక్టర్ కి తెలియ చేశారు.

## వైద్య సిబ్బంది అప్రమత్తత అవసరం...! : ఎంపీపీ రమేష్‌బాబు



కొయ్యూరు, ఆగస్టు, 30, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులు విష జ్వరాలు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీపీ బడుగు రమేష్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో మాట్లాడుతూ... ప్రస్తుతం వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపథ్యంలో విష జ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. వైద్య సిబ్బంది పంచాయతీ అధికారులు ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లో పారిశుద్ధ్య పరిరక్షణ చర్యలు చేపట్టి రోగాలు వ్యాప్తి చెందకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. కాచిన నీరు తాగాలని, వేడి పదార్థాలను భుజించాలని తెలియజేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

**ఆశ్రమాలపై ప్రత్యేక దృష్టి సారించండి:**

ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై ఏటిడబ్ల్యూఓ, ఎంఈఓ లు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీపీ సూచించారు. సమస్య వచ్చినప్పుడు స్పందించడం కంటే ముందుగానే ఆశ్రమాలను పర్యవేక్షిస్తూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ పై సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. ఎప్పటికప్పుడు మండల విద్యాశాఖ అధికారి, సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఆశ్రమ పాఠశాలను సందర్శించి తనిఖీ చేస్తూ విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా సిబ్బందిని అప్రమత్తం చేయాలని కోరారు.

## ప్రతి ఒక్కరూ చెట్లు నాటడం అలవాటుగా మార్చుకోవాలి - ఎఫ్.ఆర్. ఓ



వి.ఆర్.పురం, ఆగస్టు, 30, ప్రభాతవార్త

ప్రతీ ఒక్కరు ఏడాదికి ఒకసారైనా చెట్లు నాటి వాటిని సంరక్షించడం అలవాటుగా మార్చుకోవాలని, అడవుల పరిరక్షణలో పౌరులు భాగస్వాములు కావాలని, వి.ఆర్.పురం ఇన్ చార్జి అటవిశాఖ అధికారిని మోహిని విజయలక్ష్మి పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల కేంద్రం రేఖపల్లి లోని అటవిశాఖ కార్యాలయం, ఎ.ఎస్.డి.ఎస్ కార్యాలయాల్లో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి కారం లక్ష్మి, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని ల చేతుల మీదుగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో డి.ఆర్.ఓ లు కారం అబ్బులు, పై.ధర్మారావు, ఎన్ కృష్ణమూర్తి, ఎఫ్.ఎస్.ఓ లు ఎస్ బుచ్చిరాజు, నాగమణి, ఎఫ్.బి.ఓ లు సరియం రమేష్, సంగం రమేష్, సిబ్బంది పి దుర్గాభవాని, ఎం సావిత్రి, ఎస్ ఆదిలక్ష్మి, పి భాస్కర్, ఆర్ హరీష్, సిపిఎం నాయకులు పంకు సత్తిబాబు, పొడియం.శ్రీరామమూర్తి, నాళ్ళారపు ప్రకాష్ రావు, కమ్మచిచ్చు సత్యనారాయణ, చల్లా హజ్రత్ తదితరులు పాల్గొన్నారు

## అరకులోయలో భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవారం పూజలు



అరకులోయ, ఆగస్టు, 30, ప్రభాతవార్త

అరకులోయ మండలంలో శుక్రవారం శ్రావణమాసం చివరి శుక్రవారం పూజలు భక్తి శ్రద్ధలతో అత్యంత ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా అరకులోయలో వెలసిన శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని శ్రీ పద్మావతి అమ్మవారి సన్నిధిలో శ్రావణమాసం చివరి శుక్రవారం పూజలను భక్తులు వైభవోపేతంగా జరిపించారు. ముఖ్యంగా మహిళలు వేకువ జాము నుండే దేవాలయాలకు వెళ్లి చివరి వారం పూజలను ఘనంగా జరిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు బాల గణేష్ , భాను గణేష్ మంత్రార్చనల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. కాగా స్థానిక వర్తక సంఘం అధ్యక్షులు కాపుగంటి కృష్ణారావు, కాపు గంటి హరిబాబు తల్లి కాపుగంటి రాజేశ్వరి పుట్టినరోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు .

## మండలంలో 6413 మంది పింఛను సొమ్ములు అందించేందుకు ఏర్పాట్లు

రాజవొమ్మంగి ఆగస్టు, 30, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో గల 19 పంచాయతీల్లో 6413 మంది పింఛను దారులకు ఒకే రోజు పింఛను సొమ్ములను శనివారం అందించటానికి ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. ఏడుగురు మండల స్థాయి అధికారులు పర్యవేక్షణలో సచివాలయ ఉద్యోగులు పింఛను సొమ్ములు రూ.2, 62,16,500లు అందించడం జరుగుతుందని అన్నారు.

## చందక వద్ద 340 కిలోల గంజాయి పట్టివేత

### ఆరుగురి అరెస్ట్ - రెండు ఆటోలు, ఒక బైక్ స్వాధీనం



ఆనందపురం, ఆగస్టు, 30, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని చందక గ్రామం వద్ద శుక్రవారం అక్రమంగా తరలిస్తున్న గంజాయిని టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసులు పట్టు కున్నారు. వివరాలు ఇలా వున్నాయి. ఆనందపురం బోని రూట్లో చందక గ్రామం మీదుగా ఆటోలో గంజాయి రవాణా అవుతున్నట్టు టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు టాస్క్ ఫోర్స్ సీఐ అప్పల నాయుడు, ఎస్ఐ భారత్ లు ఆనందపురం పోలీసులు సహకారంతో శుక్రవారం ఉదయం ఆ రూట్లో నిఘా పెట్టారు. ఆ రూట్లో వెళ్తున్న వాహనాలను విస్తృతంగా తనిఖీ చేస్తుండగా రెండు ఆటోలలో గంజాయి తరలిస్తున్నట్లు బయట పడింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఆటోలతో పాటు నలుగురు వ్యక్తులను పట్టు కొన్నారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు వారికి ఎస్కార్ట్ గా మోటార్ బైక్ పై వెళ్తున్న ఇద్దరిని పట్టు కొన్నారు. ఆటోలు బైక్ తో పాటు ఆరుగురిని ఆనందపురం పోలీస్ స్టేషన్ కు తరలించారు. తహసీల్దారు శ్యాం ప్రసాద్ సమక్షంలో పట్టుబడిన 170 పాకెట్లను తూకం వేసి 340 కిలోల గా నిర్ధారించారు. సరుకు విలువ సుమారుగా రూ.30 లక్షలు వుండ వచ్చని అంచనా వేశారు. ఆనందపురం ఇన్ ఛార్జ్ సీఐ శ్రీధర్, ఎస్ఐ గంట్యాడ సంతోష్ దాడి లో పాల్గొన్నారు.



## భావి తరాల బాగుకు మొక్కలు నాటండి

**అడవుల పెంపకంలో అందరి భాగస్వామ్యం - జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్:**



పాడేరు, ఆగస్టు, 30, ప్రభాతవార్త

మన భావితరాలు బాగుండాలంటే మొక్కలు నాటాలని, అడవుల పెంపకంలో మనమందరం భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం వనమహోత్సవం సందర్భంగా కుమ్మరిపుట్టులోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల ఆవరణలో స్థానిక శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రావు తో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ ను ఉద్దేశించి కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 33శాతం అడవులు ఉండాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు 50 శాతం అడవులు లక్ష్యంగా నిర్ణయించిందని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూవిరివిగా మొక్కలు నాటాలని కలెక్టర్ వివరించారు. పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ, అడవులు అంతరించి పోవడంతో వన్య ప్రాణులు కోల్పోతున్నామని, జూలలో మినహా వన్య ప్రాణులు కనపడటం లేదని అన్నారు. ప్రతి ఒక్కరూ జన్మదిన, ఇతర వేడుకల సందర్భంగా మొక్కలు నాటాలని ఎమ్మెల్యే సూచించారు.జే సి డా.ఎం.జే అభిషేక్ మాట్లాడుతూ హరితాంధ్రప్రదేశ్ మిషన్‌లో భాగంగా మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ భాధ్యత చేపట్టాలని సూచించారు. అడవులలో చెట్ల వల్ల ల్యాండ్ స్లైడింగ్లు ఉండవని తెలిపారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ మాట్లాడుతూ, చెట్లు నరకడం వాళ్ళ జీవ వైవిధ్యం దెబ్బ తింటుందని, మట్టి కరిగి బండ రాళ్ళు పడే అవకాశం ఉంటుందని వివరిస్తూ వయనాడు ఘటనకు అదే కారణమని విశ్లేసించారు. కార్యక్రమంలో ముందుగా వన మహోత్సవ ప్రతిజ్ఞ చేయటంతో పాటు గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. జిల్లా వ్యాప్తంగా ఈ ఒక్క రోజు 35 వేల పైగా మొక్కలు నాటినట్లు డి.ఎఫ్.ఓ వినోద్ బాబు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ బి. పద్మావతి, డి.ఎఫ్.ఓ వినోద్ బాబు, డిఇఓ పి. బ్రహ్మాజీరావు, డిడి ఐ. కొండలరావు, పాడేరు రేంజ్ అధికారి శ్రీనివాసరావు,స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రశాంత్, జిల్లా అధికారులు చింతలవీధి సర్పంచ్ వి. సీతమ్మ, పాడేరు సర్పంచ్ కె. ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త



విశాఖపట్నంలో ప్రభుత్వం ఘనంగా నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమం ప్రకృతి పరిరక్షణపై సద్విధంగా స్పందించిందని ఈ కార్యక్రమం ద్వారా మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణ పట్ల ఉన్న బాధ్యతను మనందరికీ గుర్తు చేసినట్లు ఆయన తెలి పారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మా ట్లాడుతూపర్యావరణం అందించేందుకు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వనమహోత్సవం మనం ప్రకృతిని కాపాడే బాధ్యతను గుర్తు చేస్తుందని ఈ తరహా కార్యక్రమాలలో ప్రజలు సైతం చురుకుగా పాల్గొనాలని ఆయన సూచించారు.

## చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించిన మంత్రి నారా లోకేష్



**పాల్గొన్న విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా**

విశాఖపట్నం ఆగస్టు 30, ప్రభాతవార్త

రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్‌తో కలిసి విశాఖ ఎంపీ శ్రీభరత్ చంద్రపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈసందర్భన సందర్భంగా ఎంపీ విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి చదువులు అభిరుచుల గురించి తెలుసు కున్నారు. విద్యార్థులకు చదవులో ఆసక్తిగా ఉండమని తరగతిలో చురుగ్గా పాల్గొనమని విద్యార్థులకు సూచించారు. ఇంగ్లీషు ను సెకండర్ లాంగ్వేజ్‌గా సాధన చేయడంలో విద్యార్థులు తగిన ప్రాధాన్యత ఇవ్వాలనిఎంపీ శ్రీభరత్ సలహా ఇచ్చారు. విద్యార్థుల అభివృద్ధికి ఇది ఎంతగానో సహాయపడుతుదని ఆయన తెలిపారు. స్కూల్‌లోని మౌలిక సదుపాయాలు గురించి అడిగి తెలుసుకుని త్వరలో వాటిని పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన సూచించారు. విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించడంతో పాటు స్కూల్ అభివృద్ధికి కొత్త ప్రణాళికలు సిద్ధం చేయడానికి దోహదపడిందని ఎంపీ శ్రీభరత్ తెలిపారు.

## 35వ క్యాపింగ్ సెర్మని కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త



సెంట్ జాసఫ్ స్కూల్ ఆఫ నర్సింగ్ ఆధ్వర్యంలో 35వ క్యాపింగ్ సెర్మనీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈసందర్భంగా నర్సింగ్ వృత్తి ద్వారా ఎంతో మందికి ప్రత్యక్షంగా సేవ చేసే భాగ్యం కలుగుతుందని వంశీఅన్నారు. మంచి మనసుతో ఉన్నత హృదయం కలవారు. నర్సింగ్ వృత్తి ఎన్నుకుంటారని అన్నారు. ఈసందర్భంగా నర్సింగ్ విద్యార్థులకు అందరికీ శుభా కాంక్షలు తెలిపారు. వాసు డాక్టర్ సునీత దుర్గారావు డా. మురళీ, డాక్టర్ సునీత రెడ్డి, లక్ష్మి పాల్గొన్నారు.

## అమెజాన్ పే ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డు విడుదల

విశాఖపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త

అమెజాన్ పే ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డు దేశవ్యాప్తంగా 5మిలియన్లకు పైగా కస్టమర్లను ఆర్జించి చేరుకున్నట్లు అమెజాన్ పే మొట్టమొదటి కోబ్రాండెడ్ క్రెడిట్ కార్డు అయ్యిందని కంపెనీ ఈరోజు గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్టివల్లో ప్రకటించింది. తన డిజిటల్ ఫస్ట్ అప్రోచ్ అమెజాన్ పే ఐసిఐసిఐ క్రెడిట్ కార్డు పరిశ్రమలో కెల్లా అత్యధిక ఎన్రోల్ స్కోర్లను కలిగినటువంటి ఒకటి అయినది దీని ఆకర్షణీయమైన రివార్డుల ప్రోగ్రామ్ నిరాటంకమైన కస్టమర్ అనుభవం కారణంగా ఫ్లైట్ హోటల్ బుకింగ్‌లు వంటి అధిక విలువ ట్రాన్సాక్షన్లు యుటిలిటీ బిల్లులు గ్రోసరీలు వంటి అవసరాలు కూడా ఆఫర్ చేస్తోంది.

## ఆధునాతన సిరీస్ 4హోమ్ లిఫ్ట్‌లను విడుదల చేసిన నిబావ్

విశాఖపట్నం ఆగస్టు 30, ప్రభాతవార్త

నాణ్యమైన ఇన్ హౌస్ మొబిలిటీ సొల్యూషన్ లను అందించాలనే నిబద్ధతకు కట్టుబడిన భారతదేశంలో అతిపెద్ద హోమ్ ఎలివేటర్ బ్రాండ్ నిబావ్ లిఫ్ట్ తమ విప్లవాత్మక నిబావ్ సిరీస్ 4హోమ్ లిఫ్ట్‌లను విడుదల చేసింది. ఈసందర్భంగా నిబావ్ లిఫ్ట్స్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ విమల్ బాబు మాట్లాడుతూ ఈ కొత్త ఆవిష్కరణ భారతీయ గృహాలకు సాటిలేని ఆధునికత సౌలభ్యము తో సంపూర్ణమైన వైభవాన్ని గృహయజమానులకు విలాసవంతమైన అనుభవాన్ని అందిస్తుందని అన్నారు.

## దోమల నివారణకు నీటిలో విడిచి పెడుతున్న చేపలు..



నక్కపల్లి, ఆగస్టు, 30, ప్రభాతవార్త

గొడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సంచారం లో నీటినిల్వయున్న ప్రాంతాలలో దోమ, గుడ్ల, లార్వా నివారణ యుగా 'గంబూషియా' అనే చేపలను వేయటం నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో శుక్రవారం విడిచిపెట్టారు. ఈ చేపలను ఈ జాతీయ కీటక జనిత నివారణ కార్యక్రమం ద్వారా ప్రభుత్వాలు పంపిణీ పంపిణీ చేశాయి. పీహెచ్సీ పరిధిలో ఉన్న గొడిచెర్ల, డి ఎల్ పురం: మూలపర్ర, వేంపాడు, దేవవరం, ఒమ్మవరం, రాజయ్యపేట, సీహెచ్ఎల్ పురం, చెరువు లతోపాటు నూతులలో విడిచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమణ, సర్పంచ్ భర్త లల్లు రమణ పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకలకు పోలీసుల అనుమతి తప్పని సరి

**జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్:**

పాడేరు, ఆగస్టు, 30, ప్రభాతవార్త




ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వినాయక చవితి వేడుకలు ఆనందోత్సాహాల మరియు ప్రశాంతంగా జరగడానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడానికి కట్టుబడి ఉందని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పేర్కొన్నారు. అందువలన ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు అందరు కలిసి అధికారులకు సహకరించి, వినాయక చవితి వేడుకలను సురక్షితంగా, ప్రజా శాంతికి భంగం కలగకుండా ప్రశాంతంగా జరుపుకోవడానికి సింగిల్ విండో సిస్టమ్‌ను ఉపయోగించాలని ప్రజలను ఎస్పీ కోరారు. వినాయక మండపాలు ఏర్పాటు చేయాలని, సంబంధిత కార్యక్రమాలు నిర్వహించాలని ఆసక్తి ఉన్న నిర్వాహకులు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ అధికారిక వెబ్సైట్ ను సందర్శించి లేదా వాట్సాప్ ద్వారా 7995095800 నెంబర్ కు పంపించి అవసరమైన అనుమతులు పొందాలన్నారు. అనుమతి పొందిన తర్వాతే విగ్రహాలు ఏర్పాటు చేయాలని ఎస్పీ స్పష్టం చేశారు.సమాచారం ఈ విధంగా చేసుకోవాలన్నారు.

**ముందుగా వెబ్సైట్ సందర్శించాలి.**

దరఖాస్తుదారుడి మొబైల్ నంబర్ ఇవ్వండి. (నిర్ధారణ కోసం ఈ మొబైల్ నంబర్కు ఓటీపీ పంపబడుతుంది). మీ మొబైల్ నంబర్కు పంపించిన ఓటీపీని నమోదు చేసి ఓటీపీనిర్ధారణ " బటన్‌పై క్లిక్ చేయండి. దరఖాస్తుదారుడి మరియు మిగిలిన వివరములు పూర్తి చేయాలి,కమిటీ సభ్యుల వివరములు నింపాలి,విగ్రహమును అనుప వివరములు, పూర్తిగా నింపిన తర్వాత ఆ వివరాలను సమర్పించాలని తెలిపారు. సింగిల్ విండో లో అధికారులు మీ వినాయక విగ్రహ ప్రతిష్టాపన ప్రదేశానికి, మీ రోడ్డు విజయవంతంగా ధృవీకరించబడిన తర్వాత ఎన్ఓసి క్యూఆర్ కోడ్ మరియు సూచనలను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.క్యూఆర్ కోడ్ మరియు ఎన్ఓసి ని లామినేట్ చేసి మీ గణేష్ మండపం లో ప్రదర్శించాలని ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశించారు.

## షిప్పింగ్ హార్బర్‌కు శంకుస్థాపన చేసిన ప్రధాని మోడీ

అనకాపల్లి, ఆగస్టు, 30, ప్రభాతవార్త



మహారాష్ట్రలోని పల్గర్ జిల్లా నుండి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రూ. 1200 కోట్ల విలువ గలిగిన వివిధ ప్రాజెక్టులను వర్చువల్ విధానం లో శుక్రవారం ప్రారంభించారు. అందులో భాగంగా అనకాపల్లి జిల్లా పూడిమడక లో రూ.387 కోట్లతో నిర్మించ తలపెట్టిన ఫిషింగ్ హార్బర్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనకాపల్లి జిల్లాలో పూడిమడక ఫిషింగ్ హార్బర్ కు దేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ విధానంలో ప్రారంభించడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఒక మంచి ప్రాజెక్టు మన జిల్లాకు మంజూరు అయిందని, రాబోయే 1 1/2 సంవత్సరంలో నిర్మాణంలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. దీనివల్ల చాలామందికి జీవనోపాధి కలుగుతుందని, కోల్డ్ స్టోరేజ్ లు కూడా వస్తాయని తెలిపారు. ఈ జిల్లా ప్రాజెక్టు ద్వారా వృద్ధిరేటును ఎంతో సంతోషదాయకం అన్నారు. ఈ వర్చువల్ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి మత్స్య శాఖ కమిషనర్ టి. డోల శంకర్, వివిధ మత్స్యకార సంఘాల సభ్యులు, ప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ సురేష్ కుమార్ బదిలీ

**ప్రభుత్వానికి రిపోర్ట్ చేయాలంటూ ఆదేశాలు**

**- ఉత్తర్వులు జారీ చేసిన ప్రత్యేక కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్**



విశాఖపట్నం, ఆగస్టు, 30, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా10 మంది టౌన్ ప్లానింగ్ అధికారులకు బదిలీ అయ్యాయి. ఈ మేరకు ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ ఉత్తర్వులు జారీ చేశారు.జీవీఎంసీలో అదనపు డైరెక్టర్ టౌన్ ప్లానింగ్, చీఫ్ సిటీ ప్లానర్ (సీసీపీ)గా పని చేస్తున్న బి. సురేష్ కుమార్ ను బదిలీ చేశారు.. ఈయనకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు.ప్రభుత్వానికి రిపోర్ట్ చేయాలని సింఘాల్ ఆదేశించారు.ఆయన స్థానంలో ఇంకా ఎవర్నీ నియమించ లేదు.సీఆర్డీఏలో జేడీటీపీగా పని చేస్తున్న కె.ధనుంజయ రెడ్డిని జీవీఎంసీలోని చీఫ్ ప్లానర్గా బదిలీ చేశారు. ఆ స్థానంలో వీఎంసీలో పని చేస్తున్న కె. మహలక్ష్మి దొరను పంపించారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్లో పని చేస్తున్న వి. మీనా కుమారిని జీవీఎంసీకి పంపించారు.రాజమహేంద్రవరంలో సీపీగా పని చేస్తున్న జీవీఎస్ఎన్ మూర్తిని అక్కడి సీసీపీ (డిప్యూటేషన్పై)గా వేశారు. మంగళగిరి ఏపీఐఐసీలో పని చేస్తున్న వి. కృష్ణ కిషోర్ను నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ సిటీ ప్లానర్గా నియమించారు. అక్కడ పని చేస్తున్న పి. దేవి కుమారిని తిరుపతి అర్బన్ డెవలెప్మెంట్ అథారిటీలో డిప్యూటేషన్పై చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్గా బదిలీ చేశారు.సీఆర్డీఏలో పని చేస్తున్న డి. రాంబాబును గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ సీపీగా వేశారు. అక్కడ పని చేస్తున్న పి.ప్రదీప్ కుమార్ను కర్నూలు మున్సిపాలిటీ సీపీగా బదిలీ చేశారు. ఏపీ టిడ్కోలో అదనపు డైరెక్టర్ గా పని చేస్తున్న కె. నాగసుందరిని ప్రభుత్వానికి సరెండర్ చేశారు.

## హరిత ఆంధ్ర ప్రదేశ్‌ను నిర్మిద్దాం..

**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం... జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర**

గొలుగొండ ఆగస్టు, 30, ప్రభాతవార్త



రాష్ట్రాన్ని హరిత ఆంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ రాజ్యాన సూరి చంద్ర అన్నారు. అటవీ శాఖ కృష్ణాదేవిపేట రేంజర్ సుంకర వెంకట్రావు ఆధ్వర్యంలో ఏఎల్‌పురం హైస్కూల్లో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హరిత ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలనన్నారు. రేంజ్ అధికారి వెంకట్రావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ప్రజా జీవన విధానంలో చెట్టి యొక్క ప్రాముఖ్యత, నిత్యవసర అవసరంగా మారిందని దీంతో అడవులు విస్తీర్ణం తగ్గుతూ వస్తుంది అన్నారు. అనంతరం హైస్కూల్ విద్యార్థిని వర్షిని మొక్కలు నాటడం వల్ల ప్రయోజనంపై చక్కని వ్యాసాన్ని వినిపించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగభూషణం, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు బొడ్డు జమీలు, జనసేన సీనియర్ నాయకులు రేగుబళ్ళ సాంబశివ, ప్రసాద్, డి ఆర్ వో బి సత్యనారాయణ, గొలుగొండ సెక్షన్ అధికారి లక్ష్మణ్, తుపాను అటవీశాఖ సహాయక సిబ్బంది, హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పూజా కార్యక్రమంలో శివ దత్తు బృందం..



నక్కపల్లి, ఆగస్టు, 30, ప్రభాతవార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహిళలను గౌరవించే కార్యక్రమంలో భాగంగా పిఠాపురంలోని అమ్మవారి ఆలయంలో నిర్వహించే పూజా కార్యక్రమాలకు పాయకరావుపేట నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున జనసైనికులు పాల్గొని సేవలో నిమగ్నమయ్యారు. రాష్ట్ర జనసేన పార్టీ కార్యదర్శి బోడపాటి శివ దత్తు ఆధ్వర్యంలో వారి బృందం సేవా కార్యక్రమాల్లో పాల్గొని పవన్ కళ్యాణ్ అందించిన కానుకలను పంపిణీ చేశారు.

## ఆర్టీసీ డిపోలో రక్తదాన శిబిరం 16 యూనిట్లు సేకరణ..

పాడేరు, ఆగస్టు, 30, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో గల ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ ఉద్యోగ విరామణ సందర్భంగా ఆయన అభిమానులు ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో అర్హులైన 16 మంది రక్తదానం చేశారు. ఆయన సేవాభావంతో ఉద్యోగ విరమణ సమయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడాన్ని పలువురు హర్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. డిపో మేనేజర్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఈ కార్యక్రమం చేయడానికి సంయుక్త కలెక్టర్ కొనియాడారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా శిబిరాన్ని సందర్శించి పరిశీలించారు. స్థానిక రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాన్ని అభినందించారు. అతి తక్కువ సమయంలో 16 యూనిట్లు రక్తాన్ని సేకరించడం ఆర్టీసీ ఉద్యోగులు సహకరించడం ఆనందదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ రాజీవ్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు జయలక్ష్మి,సూర్యారావు, జిల్లా కోఆర్డినేటర్ లోహితస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీపై అభిమానం చూపిస్తేనే ఉద్యోగం నుండి తొలగిస్తారా!!



**గత వైసిపి ప్రభుత్వం పాలనలో జీవన ఉపాది కోల్పోయిన కార్మికుడు!!**

మోతూగూడెం, ఆగస్టు, 30, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా వై రామవరం మండలం డొంకరాయి జలవిద్యుత్ కేంద్రంలో 20 సంవత్సరాల పాటు కాంట్రాక్టు కార్మికుడుగా పని చేసిన మాఊరు.సత్యనారాయణ ను 2022 మార్చి నెలలో తొలగించారు. వివరాల్లోకెళితే ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (ఏ.పి.జెన్ కో) - సీలేరు కాంప్లెక్స్ పరిధిలో గల , డొంకరాయి పవర్ కెనాల్ సబ్ డివిజన్ నందు ఒప్పంద కార్మికుడుగా పనిచేసే మావూరి వీరవెంకట సత్యనారాయణ అను తెలుగుదేశం సానుభూతిపరుడిని అప్పటి వైస్సార్సీపీ నాయకులు కక్ష కట్టి అధికారులను బెదిరించి విదులకు దూరం చేసారు. ఈ విషయమై ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి చీఫ్ ఇంజనీర్ - మోతుగూడెం వారికీ, మేనేజింగ్ డైరెక్టర్ విద్యుత్ సౌధ వారికి తెలియజేసారు, ఎమ్మెల్యే సూచనా మేరకు స్థానిక ఎంపీటీసీ కరకా వెంకటరమణ మంగళగిరి ప్రజావాణి కార్యక్రమం లో మంత్రి టి జి భరత్ ను కలిసి ఇతనికి జరిగిన అన్యాయం మొత్తం వివరించి సదరు అర్జీని అందజేసినట్లు ఎంపిటిసి విలేఖరులకు తెలిపారు సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు తగు చర్యల నిమ్మిత్తం జెన్ కో అధికారాలకు సదరు అర్జీని పంపిస్తున్నట్లు తెలిపారన్నారు. సత్యనారాయణకు న్యాయం జరిగేవరకు పోరాటం ఆగదు అని బహిరంగంగా కండువాలు వేసుకుని ఎన్నికల ప్రచారం నిర్వహించే వైస్సార్సీపీ కార్యకర్తలు కాంట్రాక్టు ఉద్యోగులుగా ఇక్కడ కొనసాగుతుంటే, కేవలం అభిమాని అనే నెపంతోనే కక్షకట్టి ఒక బలహీన వర్గాలకి చెందిన వ్యక్తిని మాత్రం అధికారులు ఇబ్బందిపెడుతున్నారని ఇప్పటికైనా బాధితుడికి తగు న్యాయం జరగాలని ఎంపీటీసీ కోరారు.

## ఇక మహోద్యమం.. వన మహోత్సవం...!

**అందరూ మొక్కలు నాటాలి -ఎంపీపీ బడుగురమేష్**

కొయ్యూరు, ఆగస్టు, 30, ప్రభాతవార్త



వనమహోత్సవాన్ని ఒక మహోద్యమంలా నడిపించాలని, అంతరిస్తున్న ప్రకృతి, పచ్చని వాతావరణంలను ప్రతి ఒక్కరూ భాగస్వామ్యలై, అందరూ మొక్కలునాటడం ద్వారా కాపాడుకోవాలని కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు పిలుపు నిచ్చారు. వనమహోత్సవం కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రమైన రాజేంద్రపాలెం ఎంపీడీఓ, వెలుగు, ఎన్ఆర్ఈజీఎస్, కార్యాలయం లో శుక్రవారం ఎంపీపీ రమేష్ బాబు, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, రాజేంద్రపాలెం సర్పంచ్ పిట సింహాచలం, కొయ్యూరు సర్పంచ్ మాకాడ బాలరాజు,ఎన్ఆర్ జి ఎస్ ఏపి ఓ శ్రీనివాస్, ఎంపీడీఓ మేరిరోజ్ ల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... అంతరించి పోతున్న అడవులతో పాటు స్వచ్ఛమైన గాలి కరువవుతున్న పరిస్థితి లో ప్రతి ఇంటింటా, వ్యవసాయ భూములు, ఆరుబయట తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో వాటర్ షెడ్ శంకర్, విఆర్ పి లు, తదితర, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## 3న అరకువేలి జాబ్ మేళా: గోడపత్రిక ఆవిష్కరణ



పాడేరు, ఆగస్టు, 30, ప్రభాతవార్త

అరకువేలి జాబ్ మేళా గోడపత్రికను ఆవిష్కరించిన సంయుక్త జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ , పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్ జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ ,చింతూరు ఐటీడీఏ పిఓ అపూర్వ భారత్ గోడపత్రికను ఆవిష్కరిస్తూ మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ,జిల్లా ఉపాధి కార్యాలయం మరియు సీ డా ప్ సంయుక్త ఆధ్వర్యం లో ఐ టి ఐ కాలేజీ ,అరకు వేలి నందు సెప్టెంబర్ 3వ తేదీన (మంగళవారం) ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు 5. కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి. ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా "అపోలో ఫార్మసీ, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్,ముతూట్ ఫైనాన్స్, మోడరన్ వీర్ సెక్యూరిటి సర్వీసెస్, మదర్ & ఫాదర్ మరియు ఇతర ప్రముఖ కంపనీలు పాల్గొంటున్నాయి. కావున జిల్లాలోని 18 సం,, నుండి 30సం,, మధ్య గల ఇంటర్మీడియట్,డిప్లొమా ,డిగ్రీ , బి.టెక్ మరియు ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూ కు పాన్ కార్డు ,ఆధార్ కార్డు మరియు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10,000/- నుండి 20,000 వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని జి. ప్రశాంత్ కుమార్ , జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, APSSDC తెలిపారు. మరిన్ని వివరములకు www.skilluniverse.apssdc.in లేదా 9177517373 సంప్రదించాలని అయన సూచించారు.

## చింతూరు సిఐను మర్యాద పూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు

చింతూరు, ఆగస్టు, 30, ప్రభాతవార్త



చింతూరు సిఐ గా బాధ్యతలు చేపట్టిన తెల్లం దుర్గాప్రసాదును టీ డీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సోడే మధుసూదనారావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. సీఐ ని కలిసిన వారిలో తెలుగుదేశం నాయకులు పాయం రామారావు, సురేష్ , సోయం రవితేజ తదితరులు కలిసి అభినందనలు తెలిపారు.

## మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి



పాడేరు, ఆగస్టు, 30, ప్రభాతవార్త

పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాల యువత మేలుకో మత్తు పదార్థాలను విడనాడుకో మీ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకో ..అని ప్రభుత్వా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనమి చిట్టి అబ్బాయి పిలుపునిచ్చార ు.జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో ప్రధమ ద్వితీయ తృతీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు : మత్తు పదార్థాలను వినియోగిస్తే వాటి వల్ల కలిగే దుష్పరిణామాలు : గంజాయి నివారణపై ఒకరోజు ఓరెంటేషన్ ప్రోగ్రామ్ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిట్టి అబ్బాయి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వి. రమేష్ బాబు డాక్టర్ డి గణేష్ జి. దామోదర్, జి .భాస్కర్ నిర్మల ,సుమిత్ర ,జానకిరామ్ కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## హోంగార్డ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాఖ క్రైమ్, ఆగస్టు, 30, ప్రభాతవార్త



అకాల మరణం చెందిన హోంగార్డ్ కుటుంబానికి విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత ఆర్థిక సహాయం అందజేసారు..నగర పోలీసు శాఖలో హోమ్ గార్డుగా గత 19 సంవత్సరాలుగా విధులు నిర్వర్తించిన మహమ్మద్ హసమ్ (హెచ్.జీ-326) న్యూరో సంబంధిత అనారోగ్యం తో చికిత్స పొందుతూ ఈ నెల 15 న మరణించారు. సదరు మృతి చెందిన హోంగార్డ్ కుటుంబానికి హోంగార్డ్ వెల్ఫేర్ ఫండ్ నుండి రూ.10 వేలు, ఫ్లాగ్ ఫండ్ నుండి రూ. 10 వేలను కలిపి మొత్తం రూ.20 వెల్ మంజూరు చేశారు...మరణించిన హోమ్ గార్డు భార్య జరీనా కౌశర్ కి సదరు మొత్తం చెక్ ను శుక్రవారం నగర పోలీసు కమిషనర్ కార్యాలయం లో సిపి చేతుల మీదుగా అందజేశారు.

## ఉద్యోగాలు, సెంట్రల్ స్కీం పథకాల పేరుతో మోసానికి పాల్పడిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు

**పోలీసులను ఆశ్రయించిన బాధితులు**



విశాఖ క్రైమ్, ఆగస్టు, 30, ప్రభాతవార్త

ఉద్యోగాలు, సెంట్రల్ స్కీం పథకాలు ఇప్పిస్తానని మోసానికి పాల్పడిన వ్యక్తిపై బాధితులు శుక్రవారం కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం బాధితులు మీడియాకు వివరాలను తెలియజేశారు. మాచర్ల శ్రీనివాస్ అనే వ్యక్తి హ్యూమన్ యూనిక్యూ గోల్స్ అనే స్టార్ట్ అప్ కంపెనీ స్టార్ట్ చేస్తున్నామని మహిళలను నిరుద్యోగులను నమ్మించాడు. ఇది సెంట్రల్ స్కీం పథకం అని చెప్పి ఒక్కొక్కరి నుండి రూ.300 చొప్పున దాదాపు 350 మంది శ్రీనివాస్ వసూలు చేశాడు. ఇంట్లోనే ఉండి పని చేసుకోవచ్చని మహిళలకు శ్రీనివాస్ చెప్పాడు. తర్వాత అపాయింట్మెంట్ లెటర్స్ వచ్చేసాయని మహిళలకు, నిరుద్యోగులకు చెప్పి మరల ఒక్కొకరి దగ్గర నుండి రూ.1000 చొప్పున తీసుకొని వాటిని అందించాడు. ఈ తరుణంలో గత నెల 30 వరకు పని చేయించుకొని జీతాలు అడిగితే రేపు ఇస్తాను, రెండు రోజుల్లో ఇస్తాను అని నమ్మించి శ్రీనివాస్ పరారయ్యాడు. అంతే కాకుండా స్థానికుల చేత ఫైనాన్స్ ఇప్పించమని చెప్పి ఆ డబ్బులను కూడా కొట్టేసాడని బాధితులు వాపోయారు. ఇక మీదట మరల మోసానికి పాల్పడకుండా చర్యలు తీసుకొని, నష్టపోయిన వారికి శ్రీనివాస్ నుండి డబ్బులు ఇప్పించాలని బాధితులు పోలీసులను కోరారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులలో బి శ్రీనివాసరావు, ఎల్లాజీరావు, కనక రత్నం భాగ్యరేఖ, ధనలక్ష్మి, పద్మావతి, బుజ్జి, భవాని, తదితరులు ఉన్నారు.

## రోడ్డు పూర్తి కాలేదు. నిధులు ఏమైనట్లు : రాధాకృష్ణ

పాడేరు, ఆగస్టు, 30, ప్రభాతవార్త



పాడేరు మండలం మినుములూరు పంచాయతీ. మినుములూరు నుండి సంగోడి వరకు ఎంజిఎన్ఆర్ఈజిఎస్ శాఖ నిధులతో 1 1/2 కిలోమీటర్ రోడ్డుకు నిధులు మంజూరు అయ్యాయని కానీ రోడ్డు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడ ఉన్న చందంగ సంగోడి రోడ్డు ఉందని గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ అన్నారు. గ్రామస్తులతో కలిసి రాధాకృష్ణ మాట్లాడుతూ సంగోడి గ్రామంలో 1 1/2 కిలోమీటర్లు బీటీ రోడ్డు ఎంజిఎన్ఆర్ఈజిఎస్ కోటీ 20 లక్షలు రూపాయలు నిధులు మంజూరు అయినా రోడ్డు పూర్తి కాలేదనీ కానీ నిధులు ఏమైనట్లు తెలియటం లేదని గ్రామస్తులు,రాధాకృష్ణ వాపోతున్నారు. 2022 సంవత్సరం నాటినుండి నేటి వరకు సంవత్సరానికి ఒక కాంట్రాక్టర్ మారుతూ ఓ కాంట్రాక్ట్ వచ్చి మట్టి పనులు చేస్తే, ఇంకో కాంట్రాక్ట్ వచ్చి పైన క్రషర్ బూడిద వేస్తారు. పనులు అయిపోయిందంటూ బిల్లులు మార్చుకుంటూ చేతులు దులుపుకుంటున్నారు తప్ప మా రోడ్డు మాత్రం ఏ మాత్రం మార్పు జరగలేదని గ్రామస్తులు వాపోతున్నారు గతంలో ఏప్రిల్ నెల సోషల్ ఆడిట్ సమావేశంలో 40 లక్షల రూపాయలు నిధులు బీటీ రోడ్డు కోసం ఖర్చు పెట్టాం...బీటీ రోడ్డు పూర్తయిందా లేదా అని గ్రామసభలో అధికారులు చెప్తే తప్ప మాకు తెలియదన్నారు.తమ సంఘం నాయకులతో గ్రామస్తులు మాట్లాడడం జరిగింది. కనుక రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించి బీటీ రోడ్డు నిర్మాణం ఎందుకు ఆలస్యమైంది..దీని కారణాలపై సరైన విచారణ జరిపించి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.సంగోడి గ్రామంలో 70 కుటుంబాలకు రోడ్ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాసాల దేవేంద్రుడు, నీలయ దొర నూకరాజు, మాసాడ భీమారావు, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

## సాలిడ్ వేస్ట్ మాన్యువల్ షెడ్లను నిర్వహించాలి : డి ఎల్ డి ఓ మంజులవాణి.



కసింకోట ఆగస్టు, 30, ప్రభాతవార్త

సాలిడ్ వేస్ట్ మాన్యువల్ షెడ్ల నిర్వహణ బాధ్యత పంచాయతీ కార్యదర్శులు తీసుకోవాలని డీఎల్డీవో మంజులవాని తెలిపారు. శుక్రవారం కసింకోట మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ పథకం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులు గ్రామసభలు నిర్వహించి పనులు వివరాలు గ్రామాల్లో చదివి వినిపించి ఆమోదం పొందాలని సూచించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎంపీడీవో రవికుమార్ ఏపీఓ శివ పాల్గొన్నారు.

## గ్రామాల్లో వనమహోత్సవం.



కసింకోట ఆగస్టు, 30, ప్రభాతవార్త

ప్రభాత వార్త: వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం మండలంలోని ఉగ్గిన పాలెం, జమాదులపాలెం గ్రామాలలో మండల ప్రత్యేక అధికారి ఎం రోజా రాణి ఎంపీడీవో రవికుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా ఉగ్గునపాలెంలో 200 మొక్కలు, జమాదుల పాలెం గ్రామంలో 200 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏ పీ ఓ శివ, సాంకేతిక సహాయకులు కుమారి, సత్యనారాయణ, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు

## గంజాయి అక్రమ రవాణాలో పోలీస్ జాగిలాల వినియోగం



అనకాపల్లి, ఆగస్టు, 30, ప్రభాతవార్త

జిల్లాలో గంజాయి ఇతర మాదక ద్రవ్యాలు పార్సిల్ సర్వీస్ లు ద్వారా అక్రమ రవాణా ను అరికట్టేందుకు పోలీస్ జాగిలాలు ద్వారా విస్తృతంగా పటిష్ట తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఎం దీపిక తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా ను అరికట్టేందుకు తన ఆదేశాల మేరకు పోలీస్ జాగిలాలు ద్వారా అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం, పరవాడ తదితర ప్రదేశాలలో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ప్రైవేట్ పార్సిల్ సర్వీస్ లు వద్ద గంజాయి, ఇతర మత్తు పదార్థాలను వాసనను గ్రహించి పసికట్టే పోలీస్ జాగిలాలు ద్వారా పటిష్ట తనిఖీలు నిర్వహించారని ఆమె తెలిపారు . అంతేకాకుండా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ నందు మరియు చెక్ పోస్ట్ ల వద్ద ఇతర రవాణా మార్గాల గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు వాహన తనిఖీలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. యువత అక్రమ సంపాదనకు ఆశపడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, గంజాయిని సేవించేవారు మానసికంగా శారీరకంగా దుష్పరిణామాలకు గురవుతున్నారని, దాని కారణంగా సమాజంలో వారికి, వారి కుటుంబ సభ్యులకు తలవంపులు తెస్తుందని, మత్తులో నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందని అన్నారు. గంజాయి కేసుల్లో పట్టుబడితే వారికి 10 నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని అన్నారు. వారి కుటుంబాలు విచ్ఛిన్న మవుతాయని, యువత ముఖ్యంగా విద్యార్థులు ఇటువంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా కష్టపడి చదువుకోవడం, క్రీడలలో కెరీర్ నిర్మించుకుని ఉద్యోగం సంపాదించి కుటుంబానికి ఆసరా కావాలని తెలిపారు. కాగా అనకాపల్లి టౌన్ ఎస్సై అలీ షరీఫ్, చోడవరం ఎస్సై శేఖరం, నర్సీపట్నం టౌన్ ఎస్సై సుధాకర్, పరవాడ పోలీసులు పోలీస్ జాగిలాలు టీం లతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

## మిందిలో డ్రోన్ల సాయంతో ఆయిల్ స్ప్రే

**పరిసరాల పరిశుభ్రత తో ఆరోగ్యం - గుడివాడ లతీష్**



గాజువాక, ఆగస్టు, 30, ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం అని జీవీఎంసీ 68వ వార్డ్ వైకాపా అధ్యక్షులు గుడివాడ లతీష్ అన్నారు. శుక్రవారం జీవీఎంసీ 68వ వార్డ్ అక్కిరెడ్డిపాలెం,మిందిలో వర్షాల కారణంగా నిలువైన నీటికుంటల్లో దోమలు పెరగకుండా డ్రోన్ల సాయంతో ఆయిల్ స్ప్రే చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుడివాడ లతీష్ మాట్లాడుతూ మురుగు నీటి ద్వారా పెరిగే దోమల వలన వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారించడానికి ఈ ఎల్ ఆయిల్ స్ప్రే చేయడమైంది. ప్రజలు కూడా నిలువ నీరు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ శుభ్రత పాటించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు ఐటీడీఏ పీఓ- సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన భరత్



చింతూరు, ఆగస్టు, 30, ప్రభాతవార్త

కొత్త ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత సాధారణ బదిలీల్లో భాగంగా, చింతూరు ఐటిడిఎ పిఓగా పనిచేస్తున్న కావూరు చైతన్యను బదిలీ చేసి ఆయన స్థానంలో ఐఏఎస్ అధికారి అపూర్వ భరత్ ను ప్రభుత్వం నియమించింది. దాంతో ఆయన శుక్రవారం ఎటపాక సబ్ కలెక్టర్ గా,చింతూరు ఐటీడీఏ పి ఓ గా బాధ్యతలు చేపట్టారు.

## పింఛన్ల పంపిణీని సమర్ధవంతంగా నిర్వహించాలి: స్పీకర్ అయ్యన్న పాత్రుడు.

నర్సీపట్నం ఆగస్టు 30:ప్రభాతవార్త.



కూటమి నాయకులంతా కలిసి ఒక్కరోజులో పూర్తి స్థాయిలో పింఛన్ల పంపిణీని సమర్ధవంతంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు.ఒక్క రోజు ముందుగానే ఆగస్టు 31వ తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో సమన్వయం చేసుకొని మండల నాయకులు, గ్రామనాయకులు పాల్గని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పర్యావరణం బాగుంటేనే ఆరోగ్యం : ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, ఆగస్టు 30 ప్రభాతవార్త :**

మనమందరం మొక్కల్ని నాటి పర్యావరణానికి ఊపిరి పోసి కాలుష్యాన్ని తరిమికొట్టి ఆరోగ్యంగా జీవిద్దామని ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పిలుపునిచ్చారు. మండలంలోని లక్కవరపుకోట గ్రామంలో గల ఏపి మోడల్ స్కూల్ ప్రాంగణంలో ఆమె శుక్రవారం ఉదయం మనం -వనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. రావి, వేప, నాగమల్లి తదితర మొక్కలు నాటి మొక్కల పెంపకం అవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి మాట్లాడుతూ ఏపీలో పచ్చదనం పెంపొందించేందుకు మహా కూటమి ప్రభుత్వం మనం వనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. పర్యావరణ పరిరక్షణ ్రతి ఒక్కరి బాధ్యతన్నారు. నేడు పలానడు జిల్లా నరసరావుపేట మండలం కాకాని గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారన్నారు. వృక్ష సంపదతో ఆహ్లాదకర వాతావరణం ఉంటుందన్నారు. హాయినిచ్చే నీడతో పాటు, అందరమైన పూలు, ఫలసాయంతో మానవ జాతి మనుగడకు వృక్షాలు ఎంతో మేలు చేస్తాయన్నారు. కాలుష్యానికి విరుగుడుతో పాటు ఆరోగ్యానికి తోడు వృక్షాలేనన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్, ఎంఈఓ కూర్మారావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రకాష్ ఇతర అధికారులు మండల పార్టీ అధ్యక్షుడు చొక్కాకుల మల్లునాయుడు, మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, సర్పంచ్ కేర్రు పార్వతి, మాజీ ఎంపిటిసి మళ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వనం-మనం కార్యక్రమంలో ఎమ్మెల్యే బేబినాయన

**బొబ్బిలి, ఆగస్టు30, ప్రభాతవార్త :**



రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన హరిత ఆంధ్రప్రదేశ్‌గాలో బాగంగా నిర్వహించిన వనం మనం కార్యక్రంలో ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకెరంగారావు (బేబినానయన) రాణీ మల్లమ్మదేవి పార్కు వద్ద మొక్కలునాటారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీనర్ రామలక్ష్మి, చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, అటవీశాఖ అధికార్లు పాల్గొన్నారు. మండల కేంద్రంలో మండల ప్రత్యేకాధికారి బొబ్బిలి నోడల్ అధికారి కె.మధుషూదనరావు, ఎంపిడిఓ రవికుమార్ ఎం.బూర్జివలసలో, కమ్మవలస గ్రామలో మొక్కలు నాటారు. ఎంపిడిఓ కార్యలయం ఆవరణలో మొక్కలు నాటారు. వీరితోపాటు ఈఓపిఆర్‌డి అల్లు బాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే మొక్కలు నాటాలి : ఎంఇఓ



**కురుపాం, ఆగస్టు 30 ప్రభాతవార్త :**

విద్యార్థి దశ నంచే మొక్కలు నాటే పర్యవరణ పరిరక్షించు కోవాలని కురుపాం మండల విద్యాశాఖ అధికారి నిమ్మక సత్య నారాయణ అన్నారు. శుక్రవారం వన మహోత్సవం సంద ర్భంగా కురపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యా శాఖాధికారి నిమ్మక సత్యనారాయణ ప్రదానోపాధ్యాయుడు తోట శంకరరావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లా డుతూ ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దానాని సంరో ఇంచుకోవాలని ఆయన కోరారు. అప్పుడే పర్యా వరణాన్ని కాపాడుకోగలమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల ఆకుల జగదీశ్వరరావు తదితరులు ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత పించను విధానాన్ని అమలు చేయాలి

**గజపతినగరం, ఆగస్టు 30 ప్రభాతవార్త :**



యుపిఎస్‌ను రద్దు చేసి పాత పించను విధానాన్ని అమలు చేయాలని యుటిఎఫ్ నాయకులు, ప్రతినిధులు డిమాండ్ చేస్తూ స్తానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి చింతా భాస్కర రావు, జిల్లా ఆడిట్ కమిటి కన్వీనర్ అల్లు శంకరరావు, సభ్యుడు జివి నారాయణ, గజపతినగరం మండల కమిటి ప్రధాన కార్యదర్శి లెంక జగదీష్, బొండపల్లి, దత్తిరాజేరు, మెంటాడ మండలాలకు చెందిన యుటిఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి



**మెరకముడిదాం, ఆగస్టు 30 ప్రభాతవార్త :**

ఆర్థికంగా వెనుకబడిన మహిళలను చేయూత అందిస్తూ పారిశ్రామిక వేత్తలుగా చేయాలన్నది తమ సంస్థ ఉద్దేశ్యమని ఐసిడబ్ల్యుడిఎస్ మేనేజర్ అల్లు పోలి నాయుడు అన్నారు. మంగళవారం గర్భాం ఎస్‌ఎస్ ఫంక్షన్ హాల్‌లో సమగ్ర శిశు మహిళ అభివృద్ధి సేవా సంస్థ ఆధ్వర్యంలో సుమారు పది డ్వాక్రా సంఘాల గ్రూపులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని ఉద్దేశ్యంతో తమ సంస్థ ద్వారా నగదు రూపంలో కాకుండా వస్తు రూపంలో మహిళలకు అందజేసి వాళ్లను మహిళా పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని డ్వాక్రా సంఘ మహిళా పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడం జరుగుతుందన్నారు. అందరూ సద్వినియోగంచ ఏసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంల సంస్థ డిపిఎం అల్లునాయుడు, డివి.ఎం శ్రీనివాసరావు, ఎంఇ పిన్నింటి వెంకటేషు, మండల డలర్ చెల్లూరు ధనుంజ, మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు తాడ్డి సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి

**చీపురుపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు రాష్ట్రమంతటా కూడా క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్రగా చేయడానికి ఒక ఉద్యమంలా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని చీపురుపలి నియోజకవర్గ కూటమి నేతలు రౌతు కామునాయుడు, విసినిగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అందులో భాగంగా శుక్రవారం చీపురుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు ఆదేశాల మేరకు చీపురుపలి పట్టణంలో స్థానిక గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఎమ్మార్వో ఎన్డీఎ ప్రభుత్వం కూటమి నాయకులు పాఠశాలల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం చీపురుపల్లి మూడు రోడ్ల కూడలిలో మానవహారాన్ని నిర్వమించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రజలందరితో వన మహోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని నినదిస్తూ ర్యాలీన నిర్వహించడం పట్ల ప్రజలందరూ ప్రభుత్వాన్ని అభినందించారు.

## మొక్కలతో మానవ జాతి మనుగడ : ప్రత్యేకాధికారి



**నెల్లిమర్ల, ఆగస్టు 30 ప్రభాతవార్త :**

మొక్కలతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని మండల ప్రత్యేక అధికారి, జిల్లా గృహనిర్మాణ సంస్థ ప్రొజక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. వన మహోత్సవంలో భాగంగా స్థానిక సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డుకు ఇరువైపుల శుక్రవారం మొక్కలు నాటేకార్యక్రమం చేపట్టారు. అంతకు ముందు నెల్లిమర్లలో విద్యార్దులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనవాసరావు మాట్లాడుతూ మొక్కలు నాటేందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని అన్నారు. మానవజాతికి ప్రాణవాయువు ఆక్సిజన్‌ను మొక్కలు అందిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ భాధ్యతను కూడా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, ఎంపీడీఓ జి.గిరిబాల, గృహ నిర్మాణ శాఖ ఎఇ పవన్‌కుమార్, రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీలు, సచివాలయ సిబ్బంది విద్యార్దులు పాల్గొన్నారు.

## కొండవెలగాడను సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్‌ఓ

**నెల్లిమర్ల, ఆగస్టు 30 ప్రభాతవార్త :**



మండలంలోని కొండవెలగాడలో జరుగతున్న డ్రై డే ఫ్రైడే కార్యక్రమం అమలు జరుగుతున్న తీరును డిప్యూటీ డిఎంహెచ్‌ఓ కె.రాణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వీధుల్లో పర్యటించి ప్రజలకు డ్రై డే ఫ్రైడే నినాదం ఆవశ్యకత గురించి వివరించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జరుగుతున్న పారిశుద్య కార్యక్రమాల గురించి పంచాయితీ కార్యదర్శి వై.రమణను అడిగి ఆరా తీశారు. ప్రజలు లెప్రసీ, ఎయిడ్స్, హెచ్‌ఐవి వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రమణ, పిహెచ్‌సి హెచ్ నర్సు రూతమ్మ, ఎఎన్ఎం అల్లుమల్లు మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : జిల్లా కలెక్టర్

**పార్వతీపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త :**



ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పాతబస్టాండ్ దగ్గర గల ఆర్.సిఎం సెయింట్ ఫీటర్స్ స్కూల్ నుంచి కలెక్టర్ కార్లాయయం వరకు సాగిన ఎయిడ్స్ హెచ్‌ఐవిపై అవగాహన ప్రత్యేక 5కె రణ్ మారథాన్ ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌ఐవి అనేది లైంగిక కార్యకపాలు ద్వారా మాత్రమే ఇతరులకు సంక్రమిస్తుందని తెలిపారు. కలిసి భోజనం చేడం పల్లగాని, కలిసి తిరగడం వల్ల గాని, కరచలనం వల్ల గాని వ్యాధి సంక్రమించదని వివరించారు. హెచ్‌ఐవి వైరస్ సోకడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి బలహీనం అవుతుందని, హెచ్‌ఐవి వైరస్ సిడి నాలుగు కణాలను నాశనం చేస్తుందన్నారు. ఈ వైరస్ సోకిన తరువాత ఎలాంటి లక్షణాలు కనబడతాయన్నారు. ఈ వైరస్ సోకిన తరువాత ఎలాంటి లక్షణాలు కనబడతాయి. వ్యాధి ఎలా వ్యాప్తి చెందుతుంది, రాకుండా ఏ జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు అవగాన కల్పించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి ఎం.వినోధ్‌కుమార్, ఆర్.బి.ఎస్.కె.జిల్లా సమన్వయ అధికారి డాక్టర పి.ఎల్.రఘుకుమార్, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పచ్చదనాన్ని పెంచుదాం : మంత్రి కొండపల్లి పిలుపు



**విజయనగరం, ఆగస్టు 30 ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లాలో అటవీ విస్తీర్ణం అతి తక్కువగా ఆరు శాతం మాత్రమే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించి లక్ష్యం ప్రకారం యాభై శాతం పచ్చదనం తీసుకోవాలంటే జిల్లాలో ప్రతి రోజూ మొక్కలు నాటే కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగాలఇసన ఉందని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాలను కేవలం ప్రభుత్వ స్థలాలకే పరిమితం చేయకుండా ఇళ్ల కాలనీలు, ఖాళీ స్థలాలు ఇళ్ల వద్ద మొక్కలు నాటడ ద్వారా సామాజిక అటవీ విస్తీర్ణం పెంచుకోవాల్సి ఉందన్నారు. వచ్చే ఐదు సంవత్సరాల్లో ప్రతి యేటా జిల్లాలో కనీసం రెండు నుంచి మూడు శాతం పచ్చదనాన్ని పెంచేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానని చేరుకునేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో మొక్కలు నాటే సమయంలో ప్రజలకు నిత్య జీవితంలో ఉపయోగపడే మొక్కలనే నాటాలని సూచించారు. తక్కువ నీటిని స్వీకరించి తక్కువ నిర్వహణ వ్యయంతో పెరిగే మొక్కలనే నాటాలని మంత్రి సూచించారు. జిల్లాస్థాయి వనమహోత్సవం అటవీశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డెంకాడ మండలం బేతనాపల్లి వద్ద న్న నగరవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం మాధవి, జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్, ఎం.ఎల్‌సి సురేష్‌బాబు, తదితరులు వేప, నేరేడు, మామిడి, మద్ది, కానుగ తదతర రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాఉడతూ మన పూర్వీకులు మనకు అందించిన పర్యావరణం అనే ఆస్తిని భావిత రాలకు కూడా మనం అందించాలంటే దీనిని పరిరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మన హిందూ జీవనవిధానంలోనే మొక్కలు పెంపకం అనేది ఒక భాగంగా ఉందని పేర్కొన్నారు. చెట్లను తొలగించేటప్పుడు అంతే సంఖ్యలో నాటగలితే కొంతైనా పర్యవరణానికి మేలు చేయగలమన్నారు. ఎమ్మెల్యే లోకం మాధవి మాట్లాడుతూ నెల్లిమర్ల నియోజకవర్గాన్ని హరిత ప్రాంతంగా రూపొందించుకోవాల్సి ఉందదన్నారు. ఈ ప్రాంతంలో పచ్చదనం సంతృప్తికరంగానే ఉన్నప్పటికీ మరింతగా పెంచుకోవాల్సి ఉందన్నారు. అనంతరం సభికులందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్, అటవీశాఖ అధికారి ఎస్.వెంకటేష్, బిజెపి ఇన్‌చార్జి బూర్లె శ్రీధర్, జనసేన నాయకురాలు పాలవలస యశస్విని పాల్గొన్నారు.

## యువ సాహితీ వేత్త గౌరినాయుడుకి సన్మానం

**లక్కవరపుకోట, ఆగస్టు 30 ప్రభాతవార్త :**



భారతీయ విద్యా కేంద్రం , విజ్ఞాన భారతి సంయుక్త ఆధ్వర్యంలో విశాఖపట్నంలో నిర్వహిం చిన వేడుకల్లో కిత్తన్నపేట గ్రామానికి చెందిన యువ సాహితీ వేత్త, రచయిత, రాచకొండ నరసింహశర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కిలారి గౌరినాయుడుకు సత్కారం జరగింది. గిడుగు రామ్మూర్తి 101వ జయంతి సంద ర్భాన్ని పురస్కరించుకుని నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలుగు భాషా వికాసం కోసం గిడుగు వెంకట రమణమూర్తి సేవలను గురించి ఆయన ప్రసంగం చేశారు. సాహిత, సంగీత, సాంస్కృతిక పరిశోధన, కా రంగాలో గౌరినాయుడు చేస్తున్న కృషికి గుర్తింపు లభించింది. ఈ కార్యక్రమంలో విజ్ఞాన భారతి ప్రతి నిధులు రవికుమార్, సత్యనారాయణ, కిరణ్‌కుమార్, తదితరులు గౌరినాయుడుని ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా సాహితీ మిత్రులు, కళాకారులు గౌరినాయుడుకు అభినందనలు తెలిపారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలి

### - మండల ప్రత్యేకాధికారి రమేష్



**గజపతినగరం, ఆగస్టు 30 ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి పి.రమేష్ అన్నారు. శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం నుంచి విద్యార్దులతో స్తానిక జాతీయ రహదారి కూడలి వరకు వన మహోత్సవ ర్యాలీ చేపట్టారు. రహదారి వద్ద మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతకు మొక్కల పెంపకం ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, ఎంఇఓలు ఎస్.విమలమ్మ, సాయి చక్రధర్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుదర్శన్, ఐసిడిఎస్ పిఓ నాగమణి సర్పంచ్ బెల్లాన త్రినాధరావు, అధికారులు, విద్యార్దులు పాల్గొన్నారు.


## ఘనంగా అమ్మవారి సారె పండుగ మహోత్సవం

**శృంగవరపుకోట, ఆగస్టు 30 ప్రభాతవార్త :**



మండలంలోని బొడ్డవర గ్రామంలో శ్రీ బంగారమ్మతల్లి, సామాలమ్మ తల్లి అమ్మవారి సారె సమర్పణ పండుగ మహోత్సవ కార్యక్రమాన్ని శుక్ర వారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఐవీసీ కాలనీలో ఉన్న సామాలమ్మ తల్లి అలాగే బ్డొడవర జంక్షన్ సమీపంలో ఉన్న బంగారమ్మతల్లి వద్దకు గ్రామ ప్రజలు బారీ ఎత్తున ఊరేగింపుగా వెళ్ళి అమ్మవార్లను పసుపు కుంకుమలతో పాటు పట్టు వస్త్రాలు అలాగే 31 రకా పిండి వంటలు సమర్పించారు. అలాగే అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున మందుగుండు సామాగ్రి కాల్చారు. ఈ కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం సామాలమ్మ త్లి ఆలయం వద్ద గ్రామ సర్పంచ్ దేవాపురపు మీనా భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మొత్తం మీద బంగారమ్మ తల్లి సామాలమ్మ తల్లికు పసుపు, కుంకుమ సారె సమర్పణ మహోత్సవ కార్యక్రమాన్ని ఆద్భుతంగా నిర్వహించారు. కార్యక్రమంలో బొడ్డవర మాజీ ఉప సర్పంచ్ వల్లబరావు, గ్రామ పెద్దలు దేవాపురపు సన్యాసి దేముడు, మామిడి సూర్యనారాయణ సన్యాసినాయుడు, యువకులు పాల్గొన్నారు.

## తంగరాజ్ ఆసుపత్రికి అత్యాధునిక లాప్రోస్కోప్ వితరణ



**సాలూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త :**

సాలూరు పట్టణ జైపూర్ రోడ్డు పక్కన ఉన్న తంగరాజ్ ఆసుపత్రికి ఎల్ఐసి గోల్డెన్ జూబ్లి పౌండేషన్ ద్వారా సుమారు 37 లక్షలతో మెడిక్ ఎక్విప్‌మెంటును డోనేట్ చేయగా శుక్రవారం ఉదయం ఎల్ఐసి విశాఖ సీనియర్ డివిజన్ మేనేజర్ శారద ప్రసాద్ దాస్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటెస్ట్ టెక్నాజీ మెడిక్ ఎక్విప్మెంట్ ఒలింపియన్ లాప్రోస్కోప్ ఇంకా కంటి పరీక్షలకు సంబందించిన బిస్కాన్ మిషన్ ఎల్ఐసి సంస్థ ద్వారా డోనెట్ చేసి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం సూపరింటెండెంట్ సుర్జిత్ పాల్ మాట్లాడుతూ ప్రజలకు ఎంతో ఉపయోగపడే ఆధునిక మెడికల్ ఎక్విప్‌మెంటు ఎల్ఐసి సంస్థ ద్వారా అందించినందుకు విశాఖ సీనియర్ డివిజన్ మేనేజర్‌కు వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. డాక్టర్ పుష్పాకాంతిపాల్, వి.ఎల్.చౌదరి, ఎల్ఐఇ మేనేజర్ రవికిరణ్, శ్రీనివాసరావు, బాస్కరరావు, మనోజ్, కుమార్‌రాజన్, తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన వీరేష్ దేవ్

**కురుపాం, ఆగస్టు 30 ప్రభాతవార్త :**



విశాఖపటర్యటనలో ఉన్న రాష్ఠట విద్యా, ఐటి మానవరుల శాఖ మంత్రి నారా లోకేష్ని మర్యాద పూర్వకంగా టీడీపీ రాష్ఠట కార్యదర్శి వీరేష్ చంద్రదేవ్ కలిశారు. శుక్రవారం విశాఖలో పర్యటిస్తున్న మంత్రి లోకేష్‌ను కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి విషయై చర్చించారు. అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌ని కూడా కలిసి పలు పార్టీ అభివృద్ధి కోసం చర్చించినట్లు తెలిసింది.

విజయనగరం పార్వతీపురం మన్యం

వార్త 25 Glorious years

## ప్రాణ వాయువునిచ్చే మొక్కలను సంరక్షించుకోవాలి

### - ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు

**విజయనగరం, ఆగస్టు 30 ప్రభాతవార్త ప్రతినిధి :**



ప్రాణవాయువునిచ్చే మొక్కలను సంరక్షించు కోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే పూసపాటి అదితిగజపతి రాజు అన్నారు. స్థానిక నెహ్రూ పార్కులో వనమహోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మొక్కలను నాటారు. నగరపాలక సంస్థ కమిషనర్ పి.నల్లసయ్య, సహయ కమి షనర్ సి.హెచ్. తిరుమలరావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, తెఉగుదేశంపార్టీ నాయకులు తదితరు, మొక్కలను నాటి అందరికీ స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో అవసరమని అన్నారు. ఆక్సిజన్ అందిస్తున్న మొక్కలు మనిషి జీవనానికి ముఖ్య కారణమన్నది ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. జీవన అవసరాల కోసం మొక్కలను వివిధ రకాలలో వినియోగించు కుంటున్న పరిస్థితుల్లో మళ్ళీ రెండు మొక్కలను నాటి వృక్ష సంపదను పెంపొందించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ జన్మదినోత్సవాలు, ఇతర శుభ దినాలలో మొక్కలను నాటి పిల్లల్లో చిన్నతనం నుంచే మొక్కల అవశ్యకతను తెలియజేయాలన్నారు. కమిషనర్ నల్లసయ్య మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో విరివిగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించేదుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామన్నారు. ఏడాది పాటు మొక్కలను సంరక్షించేందుకు 2.40 కోట రూపాయలు వెచ్చించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, ఈఈ శ్రీనివాసరావు, టిడిపి నాయకులు ఐవిపిరాజు, కనకల మురళీమోహన్, ముద్దాడ మధు, అవనాపు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ హితం కోసం ప్రతి కార్యక్రమం



**విజయనగరం, ఆగస్టు 30 ప్రభాతవార్త ప్రతినిధి :**

సమాజ హితం కోసం చేసే ప్రతి కార్యక్రమాన్ని తన వంతు సహ సహ కారాలు ఉంటాయని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. శుక్రవారం గురజాడ కళాభారతి ఆవరణలో ప్రబోద సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ సన్మాష్టమి వేడుకల్లో గురాన అయ్యలు పాల్గొన్నారు. శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహాన్ని దర్శించి, పూజలు చేశారు. నిర్వాహకులు వీరికి స్వామి వారి ఈర్ధ ప్రసాదాలు, చిత్రపటం, త్రైత సిద్దాంత భగవద్గీత అందజేశారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ శ్రీకృష్ణతత్వం మానవాళికి విజయమంత్రమన్నారు. ద్వారపర యుగం నుంచి నేటి కలికాలం వరకు పూజలందుకుంటున్న శ్రీకృష్ణుడి బోధనలు అంరికీ అనుసరణీమన్నారు. సమాజ శ్రేయస్సు కోసం చేసి ప్రతి పనికి తమవంతు సహయ సహకారాలు ఉంటాయన్నారు.

## పచ్చదనమే పర్యావరణానికి రక్షణ : ఆర్డీఓ శాంతి

**గరివిడి, ఆగస్టు 30 ప్రభాతవార్త :**



పచ్చదనమే పర్యావరణానికి రక్షణ అని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణానికి అంకురార్పణ చేయాలని చీపురుపల్లి ఆర్డీవో బొడ్డేపల్లి శాంతి కోరారు. వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి రెవెన్యూ డివిజన్ అధికారి శాంతి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం విజయవంతంగా చేసేందుకు ప్రతి ఒక్కరూ బాగస్వాములవ్వాలని ఆమె కోరారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో గరివిడి, గుర్ల, తహశీల్దార్‌లు చింత బంగార్రాజు, ఆదిలక్ష్మి, స్థానిక రెవెనూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. కాగా మండలంలోగల అనిన ప్రభుత్వ పాఠశాలలోను ఉపాధ్యాయులు మొక్కలు నాటి పచ్చదనానికి శ్రీకారం చుట్టారు. స్థానిక ప్రజాప్రతినిధులు టిడిపి నాయకులు వన మహోత్సవ కార్యక్రమంలో చురకుగా పాల్గొని మొక్కలు నాటే కారక్రమాన్ని జయప్రదం చేశారు.

## గిరిజన యూనివర్సిటీ రోడ్డును పరిశీలించిన ఆర్డీఓ

**దత్తిరాజేరు, ఆగస్టు 30 ప్రభాతవార్త :**



కేంద్ర గిరిజన యూనివర్సిటీ రోడ్డు నిర్మాణం కోసం ఆర్డీవో టి. సుధారాణి రెండు మండలాల తహశీల్దార్‌లు పి.విజయబాస్కర్, సులోచనరాణి, ఆర్.అండ్.బి అధికారులతో శుక్రవారం రోడ్డును పరిశీలించారు. గతంలో వేరే స్థలం ద్వాఅర రోడ్డు మార్గం చూపమని అది రైతులకు నష్ట పరిహారం చాలక కోర్టు పెండింగ్‌లో ఉందని తహశీల్దార్ ఆమెకు వివరించారు. మళ్ళీ వేరోచోట రోడ్డును పరిశీలించి వాటి ప్రతిపాదనలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్‌లు ఆర్.ఐ సర్వేర్లు, విఆర్ఓలు పాల్గొన్నారు.



## పాఠశాలకు వాటర్ ప్లాంట్ వితరణ

**మక్కువ ఆగస్టు 30 ప్రభాతవార్త :**

వెకంట బైరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యార్థులు సురక్షితమైన మంచినీటి అందించేందుకు సదుద్దేశ్యంతో 25 వేలు రూపాయలు విలువగ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెస్టార్ పౌండేషన్ వితరణగా ఇచ్చారు. ఎమ్మాస్సార్ పౌండేషన్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను అందజేయడంతో విద్యార్థులు పాఠవాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**రామభద్రపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త :**



మండలంలోని హెడ్‌క్వార్టర్‌లో వన మహోత్సవం సందర్భంగా రామభద్రపురం గ్రామంలో సచివాలయం ముందు టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చింతల రామ కృష్ణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న గ్రామ పెద్దలను సర్పంచ్‌ని అందరిని సమీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత సాదించడం అందరి బాధ్యతని రామకృష్ణ అన్నారు. ఇందుకు మేజర్ పంచాయతీ సర్పంచ్ ఈశ్వరరావు, టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, పంచాయతీ ఈవో అధికారులు పాల్గొన్నారు.

## 1550 గ్రాముల గంజాయి పట్టివేత.. ఇద్దరు అరెస్టు



**బొబ్బిలి, ఆగష్టు 30, ప్రభాత వార్త :**

బొబ్బిలి పోలీస్ స్టేషన్ పరిధిలో,ఇద్దరు నేరస్థుల వద్ద నుంచి 1550 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లు బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు మీడియా సమావేశంలో తెలియజేశారు. బొబ్బిలి పోలీస్ స్టేషన్లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈనెల 16వ తారీఖున 16 కేజీల 595 గ్రాములు గంజాయిని కొట్టుకోవడం జరిగిందని, అయితే గంజాయి సప్లై చేస్తున్న నేరస్తులను పట్టుకొనే క్రమంలో బొబ్బిలి టౌన్ ఇన్‌స్పెక్టర్ కె.సతీష్ కుమార్, ఎస్సై జి.లోవరాజు తమ సిబ్బందితో గాలింపు చేస్తుండగా, బొబ్బిలి టిబిఆర్ థియేటర్ ఎదురుగా ఉన్న స్మశానం ప్రాంతంలో, ఇద్దరు వ్యక్తులు అనుమానంగా తిరుగుతున్నారని తెలిసి, అక్కడికి వెళ్లగా, పోలీసులను చూసి తప్పించుకునే ప్రయత్నం చేయగా, వారిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. వారి వద్ద నుంచి 1550 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని స్టేషన్కు తీసుకు వచ్చామని తెలిపారు. బొబ్బిలి దావాలవీధికి చెందిన చింతాడ సారధి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలన్నీ జరుగుతున్నాయని తెలియజేశారు. చింతాడ సారధి అనే వ్యక్తి ఈ గంజాయి వ్యవహారంలో ప్రధాన నేరస్తుడని తెలిపారు. శుక్రవారం పట్టుబడి అరెస్టు అయిన వారి వివరాలు వరుసగా,జెట్టి సీతారాం (పనసలపాడు గ్రామం, కొట్టంగి మండలం, కోరాపూర్ జిల్లా, ఒరిస్సా) జట్టి లక్ష్మణరావు (పనసలపాడు గ్రామం,కొట్టంగి మండలం,కోరాపూర్ జిల్లా, ఒరిస్సా)వీరిద్దరు కూడా సొంత అన్నదమ్ములు.చింతాడ సారధి వద్ద డబ్బులు కోసం వచ్చి పోలీసులకు చిక్కారని తెలిపారు.వీరు ఇరువురు పైన కేసులు నమోదు చేసి, రిమాండ్కు తరలిస్తున్నట్లు డి.ఎస్.పి తెలియజేశారు. గంజాయిపై ఉక్కు పాదం మోపడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని డిఎస్పీ తెలిపారు. ఈ ప్రెస్‌మీట్‌లో టౌన్ సీఐ కె.సతీష్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జ్వరాలపై నిర్లక్ష్యం వద్దు : డిఎం అండ్ హెచ్ఓ

## - చిన్నారి ఝాన్సీ కుటుంబాన్ని పరామర్శించిన వైద్యశాఖాధికారి





**కంచిలి, ఆగస్టు 30 ప్రభాతవార్త :** జిల్లాలో జ్వరాల తీవ్రత అధికంగా ఉందని జ్వర బాధితులు జ్వరాల పట్ల నిర్లక్ష్యం లేకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య శాఖ అధికారిణి బొడ్డేపల్లి మీనాక్షి అన్నారు. శుక్రవారం కంచిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇటీవల కంచిలి మండలంలో జ్వరాలు తీవ్రత అధికంగా ఉన్నట్లు వార్త పత్రికల్లో ప్రచురితమవ్వడంతో ఆమె ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆమె పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ గడచిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం రోగ నిర్ధారణ పరీక్షలకు ప్రజలకు ఎక్కువగా గిరిజన గ్రామాల్లో తీవ్రత అధికంగా ఉందని మైదాన ప్రాంతాల్లో మాత్రం జ్వరాలు కంట్రోల్‌లో ఉన్నాయని చెప్పారు. చాలా సర్వేలను జిల్లా వ్యాప్తంగా చేపడుతున్నట్లు తెలిపారు. నర్సులు, అంగన్వాడీ, ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలే సమయం కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్య ధోరణి వ్యవహరించకూడదని అన్నారు. అనంతరం కంచిలిలో జ్వరంతో మృతి చెందిన చిన్నారి ఝాన్సీ కుటుంబాన్ని పరామర్శించి చిన్నారి మృతికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి సత్యనారాయణ, డాక్టర్ హరిబాబు, నాగేంద్ర, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామం కొట్టిపల్లిలో నాలుగో వారం పొలంబడి



**కొత్తూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త :** మండలంలోని మారుమూల గిరిజన గ్రామం గొట్టిపల్లిలో మండల వ్యవసాయాధికారి స్వర్ణలత, డివిజన్ మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ, రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధి నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో శుక్రవారం నాలుగోవారం పొలంబడి కార్యక్రమం జరిగింది. ఈ పొలంబడి కార్యక్ర మంలో భాగంగా ప్రధాన పంట వరి పొలంలో గత వారంలో ఆకుముడత పురుగు గుర్తింపజేయడం జరిగిం దన్నారు. ఈ ఆకుముడత పురుగు నివారణ కోసం నీమాస్త్రం పిచికారి చేయడం జరిగిందన్నారు. అలాగే మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఒక ఎకరానికి పక్షి స్థావరాలు 10 నుంచి 15, జిగురు పూసిన పసుపు పల్లాలు 10 నుంచి 15, లింగాకర్షక బుట్టలు 4 నుంచి 6 వరకు పెట్టుకోవాలని వివరించారు. పక్షి స్థావరాలు వలన పక్షులు స్థావరాలపైన కూర్చుని పొలంలో ఉన్న శత్రపురుగుల లార్వాలు తింటా యన్నారు. పసుపు పల్లాలు వలన పసుపు రంగు ఆకర్షించే రసం పీల్చే పురుగులను పచ్చ దోమలను నివారించవచ్చున్నారు. వీటితో సహా పొలంలో ఏమైనా కాండం తొలిచే తల్లి పురుగును నివారించడానికి లింగాకర్షక బుట్టలు ఉపయోగపడతాయని రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి స్వర్ణలత, పొలంబడి ఇన్‌చార్జ్, గ్రామ వ్యవసాయ సహాయకులు శశిధర్, సుధాకర్, నవీన్, మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, వెలుగు అసోసియేషన్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధి నాగేశ్వరరావు మరియు రైతులు చిరంజీవి, మాజీ సర్పంచ్ మోహనరావు మరియు ఇతర ఎన్‌జీఓ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి సన్నిధిలో ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు



**నరసన్నపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త :** స్థానిక మారుతినగర్‌లో భగవాన్ శ్రీసత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో సత్యసాయి సేవా సమితి వారు శుక్రవారం ఉదయం 10 గంటలకు శ్రీసూక్త విధాన సహిత శ్రీసాయి దీప లక్ష్మీ వైభవం అనే పూజా కార్యక్రమం నిర్వహించారు. టిఎస్ఎన్‌మూర్తి పలాస వారిచే 108 మంది మహిళలచే ఈ కార్యక్రమాన్ని సామూహికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సేవకుల కోఆర్డినేటర్ అమ్మాయమ్మ, నరసన్నపేట జోనల్ కన్వీనర్ వివిఎస్ఎన్.మూర్తి, సమితి కన్వీనర్ ఎంఎల్‌నాయుడు, జామి రామకృష్ణ, ఆర్.నిర్మల, ఎల్.రత్నకుమారి పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం



**సంతబొమ్మాళి, ఆగస్టు 30 ప్రభాతవార్త :** మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడు దామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. వనం మనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు పాఠశా లల్లో శుక్రవారం మొక్కలు నాటారు. సంతబొమ్మాళి పంచాయతీ లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తంగి రమణమూర్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మొక్కలు నాటారు. ముందుగా గ్రామంలో ర్యాలీ తీసి గ్రామ కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. అలాగే బోరు భద్ర, సీతానగరం, సెలగపేట పాఠశాలల ఆవరణలో ఉపాధ్యాయులు వన మహోత్స వం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బొడ్డేపల్లి పాపారావు, పి.రామకృష్ణ, రెడ్డి సూరిబాబులతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సహకారంతోనే పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం

## ఆముదాలవలస అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక : ఎమ్మెల్యే కూన



**ఆముదాలవలస, ఆగస్టు 30 ప్రభాతవార్త :** నిరుద్యోగ సమస్య నిర్మూలన పరిశ్రమల ఏర్పాటు తోనే జరుగుతుందని, ప్రజలు సహకరిస్తే పరిశ్రమలు ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ రహదారులు కమ్యూనికేషన్ వ్యవస్థ ముఖ్యంగా విద్యుత్ వంటి అంశాలను అభివృద్ధి చేసే దిశగా పని చేస్తున్నామని అన్నారు. ఆముదాలవలస నియోజకవర్గం అభివృద్ధికి గతంలో 236 కోట్ల నిధులను మంజూరు చేస్తే వైసీపీ ప్రభుత్వం ఆ పనులను విస్మరించి నిధులు దుర్వినియోగం చేశారని విమర్శించారు. 2014లో 96 గ్రామ పంచాయతీలకు తాగునీటి కోసం నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టామని అనంతరం వచ్చిన వైసీపీ వాటికి రంగులు దిద్ది జలజీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం చేశారన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఇచ్చిన హామీల్లో ఏప్రిల్ నుంచి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించిన ఘనత కూటమి ప్రభుత్వంలోని చంద్రబాబునాయుడుకి దక్కుతుందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 20 రోజులకే 56 లక్షల మందికి ఏడు వేల రూపాయలు ఏరియస్‌తో కలుపుకుని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం సహజ వనరుల దోపిడీ చేసిందని ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం నిరంతరం పని చేస్తుందని వివరించారు. నియోజకవర్గంలో 96 గ్రామాల్లో రక్షిత నీటి పథకం ద్వారా ప్రతి ఒక్కరికి త్రాగు నీరు అందించుటకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని చంద్రశేఖర్, సనపల ఢిల్లేశ్వరరావు, తమ్మినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావేదిక ద్వారా సామాజిక తనిఖీ వివరాలు వెల్లడి



**మెళియాపుట్టి, ఆగస్టు 30 ప్రభాతవార్త :** మెళియాపుట్టి మండలంలో గత 20 రోజులుగా ఉపాధిహామీ పథకం, సామాజిక భద్రత పింఛన్లు ప్రభుత్వ భవన నిర్మాణాలను సామాజిక తనిఖీ బృందం వారు తనిఖీ చేశారు. దాని యొక్క నివేదికను శుక్రవారం స్థానిక ఉపాధిహామీ కార్యాలయం ఆవరణలో ప్రజావేదిక ద్వారా వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు చిట్టిరాజు హాజరయ్యారు. 2023-24 సంవత్సరానికి గాను 26.44 కోట్ల రూపాయలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. అందులో ఉపాధిహామీ పథకం ద్వారా 18 కోట్ల 86లక్షల రూపాయలు ప్రజలకు వేతనాల ద్వారా అందినట్లు తెలియజేశారు. ఇల్లయ్యపురం గ్రామపంచాయతీలో బాల కార్మికులు ద్వారా పనులు చేస్తున్నట్లు సర్పంచ్ నివేదిక ద్వారా తెలియపరిచారు. అదే విధంగా గ్రామాల్లో లేనటువంటి వారికి కూడా మస్టర్లు వేసినట్లు సర్పంచ్ వేదిక దృష్టికి తీసుకు వచ్చారు. వీటిపై దర్యాప్తు చేయించి తగు చర్య తీసుకుంటామని పీడీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి ఉదయ్‌కుమార్, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో పాటు నీటి యాజమాన్య సంస్థ హెచ్ఆర్ మేనేజర్ శ్రావణ్, ఏపీడీ మురళీకృష్ణ, విజిలెన్స్ అధికారులు, ఎస్ఆర్‌పి రామారావు, డిఆర్‌పిలు, తహశీల్దార్ నందిగాం హనుమంతరావు, ఎంపీడీఓ పి.చంద్రకుమారి, ఎపిఓ రవికుమార్, ఈసీ ఆదినారాయణరెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం



**కొత్తూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త :** కొత్తూరు మండలం మెట్టూరు బిట్ 2 ప్రాథమిక పాఠశాల ఆవరణలో శుక్రవారం ప్రముఖ సామాజికవేత్త, బిల్డర్ బామిడి రాజు చేతుల మీదుగా వనం-మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం జరిగింద. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం వలన విద్యార్థులకు ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించినట్లు అవుతుందన్నారు. తద్వారా మంచి విద్యను అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి బి.వి.ఆర్.ప్రసాదరావు, మెట్టూరు బిట్ 3 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ పొడ్డిన శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాగోలులో ఘనంగా వ్యవసాయ యాంత్రీకరణ మేళా



**ఆముదాలవలస, ఆగస్టు 30 ప్రభాతవార్త :** రాగోలులో వ్యవసాయ పరిశోధనా కేంద్రం (ఎఆర్ఎస్) శుక్రవారం వ్యవసాయ యాంత్రీకరణ మేళాను ఘనంగా నిర్వహించింది. ముఖ్య అతిథులుగా శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాల వైస్ ఛాన్సలర్ శారద జయలక్ష్మి మరియు కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ జి.వి.సుబ్బారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని మేళాకు ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగా కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ జి.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ కోరమండల్ సంస్థ నిర్వహిస్తున్న డ్రోన్ సేవలను వివరించారు. డ్రోన్ దీదీలు కార్యక్రమం ద్వారా మహిళా రైతులకు అందజేసిన డ్రోన్లతో వారు వ్యవసాయపనులు మరింత సులభతరం చేసుకుంటున్నారని తెలిపారు. అలాగే మేళాలో ప్రదర్శించిన ఆధునిక పరికరాలను రైతులు వినియోగించుకుని తమ వ్యవసాయ పద్ధతులను మెరుగుపర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ మేళాకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ వ్యవసాయ సంస్థల నుంచి విశ్వవిద్యాలయ సిబ్బంది హాజరయ్యారు. వారు తమ పరిశోధన సంస్థలు మరియు వ్యవసాయ సంఘాల మధ్య అనుసంధానం ద్వారా సాంకేతిక పరిజ్ఞానం మరియు యాంత్రీకరణ పరంగా కొత్తఅవకాశాలను సృష్టించడం ఈ కార్యక్రమం ద్వారా మరింత స్పష్టమవుతుంది. ఈ మేళా విజయవంతం చేసినందుకు ఎఆర్ఎస్ రాగోలు బృందం వారికి మరియు ఎగ్జిబిటర్లుకు ధన్యవాదాలు తెలియజేశారు. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులు మరియు ఆధునిక సాంకేతిక మధ్య ఉన్న దూరాన్ని తగ్గించడంలో ఎఆర్ఎస్ రాగోలు నిర్వహించిన ఈ వ్యవసాయ యాంత్రీకరణ మేళా ఒక కీలకమైన అడుగుగా నిలిచింది.

# ఉద్యమంలా వన మహోత్సవం సాగాలి : ఎమ్మెల్యే బెందాళం



**ఇచ్ఛాపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త :** డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు వన మహోత్స వం కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగాలని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. వన మహోత్స వం కార్యక్రమంలో భాగంగా గాంధీ పార్కు తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం 16వ వార్డు ఫకీరుపేటలో 15లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. 4వ వార్డు డబ్బూరి వీధిలో 10లక్షల రూపాయలతో సీసీ కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రశాంత్ నగర్‌లో సీసీ కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కొత్తగా కొనుగోలు చేసిన వాటర్ ట్యాంకర్లను ప్రారంభించారు. అనంతరం అన్న క్యాంటీన్ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కమిషనర్ ఎన్.రమేష్, పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, కౌన్సిలర్లు ఆశి లీలారాణి, కాళ్ల దిలీప్‌యాదవ్, పత్రి తవిటయ్య, మున్సిపల్ వైస్‌ఛైర్‌పర్సన్లు లాబాల స్వర్ణమణి, ఉలాల భారతిదివ్య, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి, కాళ్ల జయదేవ్ యాదవ్, కొండ శంకర్‌రెడ్డి, గేదెల తాతయ్య, చిడిపోతు పితాంబర్, నందికి జాని, కర్రి నాగరాజు, కృష్ణయ్య, రంగాల శ్రీను, సుభాష్‌రౌళో, దక్కత విశ్వనాధరెడ్డి, బుగత జగన్, పైల నారాయణ, నీలాపు వెంకటరెడ్డి, సింహాద్రి ప్రసాద్ ఆచారి, నీలాపు ఢిల్లీ, ధనుష్‌రంగా, దక్కత ఢిల్లీరావు, గేదెల శేఖర్, నందికి వెంకటరెడ్డి, మంగి లక్ష్మి, ప్రకాష్‌నాయకో, దుక్క రామారావు, పాతిర్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# రావిపాడు పాఠశాలలో వనం-మనం కార్యక్రమం



**జలుమూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రావిపాడు ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో జెడ్పీహెచ్ఎస్ లింగాలవలసలో కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం వనం-మనం కార్యక్రమం జరిగిది. ఈ వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా హెచ్‌ఎం సూర్యనారాయణ, ఉంగటి అప్పలసూర్యనారాయణ, ఏ.యశోద పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అప్పలనారాయణ మాట్లాడుతూ మానవజాతి మనుగడకు వృక్షాలు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పురుషోత్తమరావు, జల్లు రమణమూర్తి, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కళాశాలల్లో వన మహోస్వ కార్యక్రమం ఘనంగా జరిగింది.

# ఏకీకృత పెన్షన్ స్కీం రద్దు చేసి పెన్షన్ పునరుద్ధరించాలి



**కోటబొమ్మాళి, ఆగస్టు 30 ప్రభాతవార్త :** యుటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఏకీకృత పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్దరణ చేయాలని శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ నాయకులు నిరసన తెలియజేసి కోటబొమ్మాళి ఉప తహశీల్దార్ ఆర్.మధుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సీపీఎస్ కన్వీనర్ గొండు నారాయణరావు, జిల్లా కార్యదర్శి వాసుదేవరావు, సింహాచలం, ఆనందరావు, మన్మధరావు, సంజీవరావు, కమలాభాయి, గోవిందరావు, చంద్రమోహన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా విజృంభిస్తున్న వ్యాధులు

## - నివారణ చర్యలు శూన్యం : మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**పాతపట్నం, ఆగస్టు 30 ప్రభాతవార్త** ప్రభుత్వ వైఫల్యం వల్ల గ్రామాల్లో పారిశుధ్యం లోపించి వివిధ రకాల వ్యాధులకు ప్రజలు గురవుతు న్నారని, విషజ్వరాల పాలవుతున్నారని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. రాష్ట్రంలో ప్రజా రంగానికి సీఎం చంద్రబాబు గాలికి వదిలేశారని ఆమె అన్నారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు బిల్లులు చెల్లించకుండా ఆరోగ్యశ్రీని నీరుగార్చే ప్రయత్నం చేస్తూ ప్రజల వైద్యం కోసం తిరిగి ఆస్తులు అమ్ముకునే పరిస్థితి నెలకొందని అన్నారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్యం నిర్వహణ లేక నీటిని క్లోరినేషన్ చేయడంలో విఫలమైనందున ఎన్నడూ లేని విధంగా జ్వ బాధితులతో ఉళ్లన్నీ వణికిపోతున్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పారిశుధ్యం అధ్వాన్నంగా మారడంతో అంటు రోగాలు, విషజ్వరాలతో అనారోగ్య పీడితులతో ఆసుపత్రులు కిక్కిరిసిపోతున్నాయని అన్నారు. మలేరియా, డెంగ్యూ, డయేరియా విషజ్వరాలు, ఇతర సీజనల్ వ్యాధులను నియంత్రించి బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కూటమి ప్రభుత్వం దారుణంగా విఫలమైందని ఆమె అన్నారు. జగనన్న హయాంలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ వైద్యరంగంలో తీసుకు వచ్చిన విప్లవాత్మక సంస్కరణలతో యావత్తు భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆరోగ్యపథంలో ప్రథమస్థానంలో నిలబెట్టిన ఘనత జగనన్నకే సాధ్యమైందన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ గ్రామ వార్డు సచివాలయ వాలంటీర్ల ద్వారా ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించి ఎప్పటికప్పుడు ప్రజల ఆరోగ్య స్థితిగతులను ప్రభుత్వం సేకరించి ప్రతి ఒక్కరికి సకాలంలో అవసరమైన వైద్య సేవలు అందించారన్నారు. అదే విధంగా దేశంలో కనీవినీ ఎరుగని విధంగా హెల్త్ డిపార్ట్‌మెంట్ వైద్యులతో పాటు సిబ్బందిని సుమారు 55వేల మందిని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నియమించినట్లు గుర్తు చేశారు.

# వాహన ఫైనాన్సింగ్‌పై యూబీఐతో టీకేయం భాగస్వామ్యం

**అరసవల్లి, ఆగస్టు 30, ప్రభాత వార్త :** టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) నేడు వినియోగదారులకు సమగ్రమైన వాహన ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించటం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్యం చేసుకుంది. కస్టమర్‌ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడం , టొయోటా వాహనాలను గతంలో కంటే మరింత మెరుగ్గా అందుబాటులోకి తీసుకురావడానికి ఆకర్షణీయమైన పరిష్కారాలను అందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం అని టొయోటా కిర్లోస్కర్ మోటర్ సంస్థ యొక్క సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ తెలిపారు. దీనిలో భాగంగా వ్యక్తిగత వినియోగం కోసం కొనుగోలు చేసిన ఏదైనా టొయోటా వాహనాల ఆన్-రోడ్ ధరపై 90 శాతం వరకు ఫైనాన్సింగ్‌ను అందించనున్నామన్నారు. అలాగే యూనియన్ వెహికల్ స్కీమ్ కింద సంవత్సరానికి 8.80 శాతం నుండి ప్రారంభమయ్యే ప్రస్తుత వడ్డీ రేట్లతో 84 నెలల వరకు సౌకర్యవంతమైన ఈఎంఐ సదుపాయాలను వినియోగించుకోవచ్చు అన్నారు. వీటితో పాటుగా యూనియన్ పరివాహన్ పథకం కింద వాణిజ్య వాహనాల కోసం 60 నెలల వరకు ఫైనాన్సింగ్ అవకాశాలు అందిస్తామన్నారు.

# ఉడగబెట్టిన గుడ్డును ప్రతి ఒక్కరు తినాలి

**హిరమండలం, ఆగస్టు 30, ప్రభాత వార్త :** ప్రభుత్వ ఉన్నత పాఠశాల, హిరమండలంలో ఈరోజు మధ్యాహ్నం భోజనంతో ఇచ్చిన ఉడగబెట్టిన గుడ్డును ప్రతి ఒక్కరు తినాలని, గుడ్డు తినడం ద్వారా పోషక విలువలు శరీరానికి అంది ఆరోగ్యంగా ఉంటారని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తులగాపు కేశవరావు తెలియజేశారు. ఎవరైతే బాయిల్డ్ గుడ్డు తినడానికి ఆసక్తి చూపడం లేదో వాళ్ళకి మిరియాల పొడి, ఉప్పు కలిపిన మిశ్రమం ఎగ్‌ను రెండు ముక్కలుగా చేసి మధ్యలో వేయటం ద్వారా దానికి రుచి వచ్చి పిల్లలందరూ చక్కగా ఎగ్‌ను ఆరగించారు. ఇలా చేయడం వలన ఎక్కువ మంది విద్యార్థులు ఎగ్ తినటంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యా కమిటీ మెంబర్లు ప్రధానోపాధ్యాయులు కేశవరావును అభినందించారు.

శ్రీకాకుళం వార్త



# వన సంరక్షణ సామాజిక బాధ్యత : ఎమ్మెల్యే కూన



**ఆముదాలవలస, ఆగస్టు 30 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరిసామాజిక బాధ్యతగా వనాలను సంరక్షించాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలలో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన నియోజకవర్గ స్థాయి వనం మనం వన మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా చెట్లును పెంచడం అత్యంత ఆవశ్యమన్నారు. మానవ తప్పిదాలతో పర్యావరణ సమతుల్య తకు తద్వారా మానవాళి మనుగడకు ప్రమాదం వాటిల్లుతున్న వైనాన్ని గుర్తెరగాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో మొక్కలు నాటడం, సంరక్షించడం కార్యక్రమం దైనందితం చేయాలన్నారు. భావితరాల మనుగడకు వన సంరక్షణ ఒక్కటే పరిష్కారం అని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వన సంరక్షణకై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం జనసేన నియోజకవర్గ బాధ్యులు పేడాడ రామ్మోహన్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ తమ్మినేని గీత, తెదేపా నాయకులు టి.విద్యాసాగర్, తమ్మినేని చంద్రశేఖర్, కూన భానూజీరావు, ఎం.రమేష్, కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్, ఏఈలు కె.అప్పలనాయుడు, బి.సృజన, తహశీల్దార్ ఎస్.రాంబాబు, ఎంపీడీఓ వాసుదేవరావు, ఎం.రవీంద్రబాబు తదితర అధికారులు, అనధికారులు, నాయకులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మెట్టూరులో దంత కళాశాల పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**కొత్తూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త :** మండంలోని అతిపెద్ద రెండో కూడలి మెట్టూరులో మండల మాజీ సహకార సంస్థ (పీఏసీఎస్) అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం శ్రీసాయి దంత కళాశాల మరియు పరిశోధనా సంస్థ, ప్రజారోగ్య దంత వైద్యుడు డాక్టర్ ఒలివా మార్గానెట్, డా.సుష్మ ప్రియ, డాక్టర్ లోకేష్, డాక్టర్ తరుణ్‌సాయి, డాక్టర్ సింధుచౌదరి, డాక్టర్ శిరీష, డాక్టర్ వాసవి పర్యవేక్షణలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి హాజరైన సుమారు 150 మంది రోగులకు ఉచిత దంత వైద్యాన్ని అందించారు. అలాగే ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వీటితో పాటు దంత రోగులకు పేస్ట్, బ్రష్ పంపిణీ చేశారు. అలాగే చికిత్స అవసరమయ్యే రోగులకు రిఫరల్ కార్డ్స్ అందజేశారు. కార్డులు అందజేసి ఆ కార్డు మీద 20శాతం రాయితీ ఇవ్వబడుతుందని తెలియజేశారు. ఆసుపత్రికి వచ్చి చికిత్స చేయించుకోవాలనుకుంటే దంత రోగులకు ఫ్రీ బస్సు సౌకర్యం కూడా అందజేస్తామని తెలిపారు. ఈ దంత వైద్య శిబిరం నిర్వహించిన డాక్టర్ చింతాడ అరవింద్ మరియు దంత వైద్య నిపుణులు 80 ఓపీలు చూడడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ల బృందానికి చింతాడ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# రాజాం-చీపురుపల్లి రోడ్డులో ప్రమాదం



**రాజాం, ఆగస్టు 30 ప్రభాతవార్త :** రాజాం చీపురుపల్లి రోడ్డులో రోడ్లు అస్తవ్యస్తంగా ఉండడంతో అటుగా వెళ్తున్న వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. శుక్రవారం గ్రానైట్ లోడుతో వెళ్తున్న వాహనం అదుపు తప్పి ప్రమాదం చోటు చేసుకోవడంతో వాహనంలో ఉన్న వ్యక్తులకు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు.

## తప్పుడు పింఛన్లపై విచారణకు

# 27 మంది లబ్ధిదారులు గైర్హాజరు




**కోటబొమ్మాళి, ఆగస్టు 30 ప్రభాతవార్త :** మండలంలో గల దంత గ్రామంలో ఇటీవల చోటు చేసుకున్న అంగవైకల్యం కలిగిన బోగస్ పింఛన్లు దర్యాప్తు మూడు రోజులుగా నిర్వహిస్తున్నప్పటికీ ఇంకా 27 మంది లబ్ధిదారులు గైర్హాజరయ్యారు. ఇటీవల జరిగిన ఉపాధిహామీ ప్రజా వేదికలో దంత గ్రామంలో 72 మంది వికలాంగ పింఛన్లు పొందుతున్నట్లు వెల్లడి కావడంతో అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు రోజులుగా దంత గ్రామ సచివాలయంలో డిఆర్‌డిఎ కిరణ్‌కుమార్‌తో పాటు జిల్లా వైద్య బృందం దర్యాప్తు నిర్వహిస్తున్నారు. ఐదు లెప్రసీ ధృవపత్రాలపై ఫించన్లు పొందుతున్న వారితో పాటు మరో 27 మంది దర్యాప్తు బృందం హాజరు కాలేదు. చివరికి శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో దర్యాప్తు నిర్వహించారు. దీనిలో కూడా కేవలం ఐదుగురు లెప్రసీ రోగులు మాత్రమే హాజరయ్యారు. మిగిలిన 27 మంది గైర్హాజరయ్యారు. సంబంధిత నివేదికలను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని ఎడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పిహెచ్‌సి మెడికల్ అధికారి డాక్టర్ వర/ణ్, డిపిఎంఓ సురేష్, స్థానిక ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్ ఉన్నారు.

# మండలంలో వనం-మనం వన మహోత్సవం



**సారవకోట, ఆగస్టు 30 ప్రభాతవార్త :** సారవకోట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వనం-మనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు పాల్గొని మొక్కలను నాటారు. ఎంపీపీ మాట్లాడుతూ మొక్కలతో బోలెడు ప్రయోజనాలు ఉన్నాయి. మనసు పులకించే పచ్చదనం సంతోషాన్ని కలిగించే ఆహ్లాదకర వాతావరణం, హాయినిచ్చే నీడ, అందమైన పూలు, ఫలసాయం, కాలుష్యాన్ని విరుగుడు, ఆరోగ్యానికి తోడు అందుకే అంటారు వృక్షో రక్షిత రక్షితః అని వివిధ రకాల పేర్లుతో చెట్లు కొట్టడంతో గాలి విషమవుతుంది. ఊపిరి కష్టమవుతుంది. దీన్ని గుర్తించిన కూటమి ప్రభుత్వం వన మహోత్స వం కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగా ఈ రోజు నుంచి లక్షల్లో మొక్కలు నాటాలని ఈ బృహత్కర కార్యక్రమం చేపట్టాలని అందరూ ఇందులో భాగస్వాములు అవ్వాలని ప్రభుత్వం సంకల్పించింది. ఈయనతో పాటు ఎంపీడీఓ, తహశీల్దార్, విద్యాశాఖాధికారి, ఏపీఓ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


# వనం-మనంలో పాల్గొన్న తులసీ వరప్రసాదరావు



**కొత్తూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రస్తుతం 26 శాతంగా ఉన్న పచ్చదనాన్ని 2029 నాటికి 50 శాతం పెంచేందుకు మిషన్ హరితాంధ్ర ప్రదేశ్‌లో భాగంగా జూలై 29న రాష్ట్ర వ్యాప్తంగా వనం-మనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిందని స్థానిక తెలుగుదేశం నేత, మండల ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు అన్నారు. ఇందులో భాగంగా మండలంలో కార్యక్రమాన్ని మొదులు పెట్టడం జరిగిందని అన్నారు. మొక్కలు నాటడమే కాదు మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపీపీ సవర సావిత్రి, కలిగాం సర్పంచ్ సనపల కోటేశ్వరరావు, కొత్తూరు ఎంపీడీఓ ఎం.పావని, మండల ఉపాధి ఏపీఓ ప్రేమలత, ఫీల్డ్ అసిస్టెంట్లు, టీడీపీ నాయకులు రేగేటి కన్నయ్యస్వామి, కర్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, శమ్మాన ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అసమానమైన వేగంతో రియల్ మీ 13 సిరీస్ 5జీ

**టెక్కలి ఆగస్ట్ 30, ప్రభాత వార్త :** రియల్ మీ భారత యువతలో అత్యంత పేరు గాంచిన స్మార్ట్ఫోన్ బ్రాండ్. అది ఈరోజు ఎక్కువగా ఉపయోగించే రియల్ మీ 13 సిరీస్ 5జిని దాని ఎనలేని వేగంతో పరిశ్రమలో ప్రామాణిక పనితీరుని అందించడానికి మరలా డిఫైన్ చేయబడినది. ఇది రియల్ మీ బడ్స్ టి 01తో ఆధునిక నంబర్ సిరీస్ యొక్క జోడింపుని ఇస్తుంది. రియల్ మీ రియల్ మీ నంబర్ సిరీస్ ట్యాగ్ లైన్ కింద : 'తరువాత-తరం శక్తి'తో నిర్వచించబడినది. ఈ ఉత్పత్తి మధ్య రేంజ్ ధర విభాగంలో శక్తిని మరలా నిర్వచించాలి అనే గమ్యంతో ఉంది. అది పనితీరుకి కొత్త ప్రమాణాలను సెట్ చేస్తుంది. రియల్ మీ 13 సిరీస్ 5జి కొత్త మైలు రాయని మార్క్ చేస్తుంది. అది నంబర్ సిరీస్ చరిత్రలో అత్యంత శక్తివంతమైన జోడింపు.




**KYC స్టేటస్ పరీక్షించేందుకు సులువైన అంచెలు:**

1. మీ మ్యూచువల్ ఫండ్ యొక్క వెబ్‌సైట్‌ని లేదా mutualfundssahihai.comని సందర్శించండి
2. 'KYC స్టేటస్' లింకుకై చూడండి
3. మీ పెర్మనెంట్ అకౌంట్ నెంబర్ (PAN) వేయండి
4. మీ 'KYC స్టేటస్' చూపబడుతుంది

సందర్శించండి: mutualfundssahihai.com

మమ్మల్ని ఫాలో కండి:

'కెవైసి స్టేటస్'
చెక్ చేసేందుకై
స్కాన్ చెయ్యండి

MUTUAL
FUNDS
నిజమే మరి

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు మార్కెట్‌లోని సంక్షోభాలకు లోబడి ఉంటాయి, స్కీముకి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్‌నీ జాగ్రత్తగా చదవండి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.